శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౮.	చెన్నపురి: విళంబి సంవత్సర ఆషాఢ మాసము.	సంచిక 1.

చింతామణి బహుమానములు.

ఈసంవత్సరము చింతామణిబహుమానములనిమిత్తము రెండువచనప్రబంధములు మాత్రమే పంపఁబడినవి. అందొకటి చింతామణిలోఁ బ్రకటించుట కంతయర్హమైనదిగాఁ గనఁబడలేదు. రెండవదియగు "భక్తి" యను వచనప్రబంధము కొంత మేలైనదిగా నున్నందున, బహుమానమునిమిత్తము దానిని గైకొని యీమాసమునుండియు నిందుఁ బ్రచురించుచున్నాము. పుస్తకము ముగియఁగానే సంవత్సరాంతమునం గ్రంథకర్తగారి కేడునూటయేఁబదిపుస్తకములియ్యఁబడును.

విశేష ప్రకటనము.

ఆంధ్రభాషాభిమానులారా! ఈపత్రికయం దాధునికవచన ప్రబ
మాత్రమేకాక పూర్వకవిప్రణీతములయిన మంచికావ్యములనుగూడఁ బ్ర
డుట యెల్లవారు నెఱుఁగుదురుగదా? సుప్రసిద్ధులైన పూర్వసత్కవులచేత ర
యముద్రితములై యున్న మంచికావ్యములను ప్రచురించుటయే మా
పూర్వకవిప్రణీతమన్న హేతువుచేత నేదో యొకపద్యకావ్యమును
బ్రచురించుచుండుట మాయుద్దేశము కాదు. ఈసంవత్సర మభినవదం
కముగల కేతనమహాకవిచే రచియింపఁబడినట్టియు, కవిబ్రహ్మయని
సోమయాజికంకిత మొనర్పఁబడి యాయనచే మెచ్చుకొనఁబడినట్టియు
త్రము నిందుఁ బ్రకటింప నెంచితిమిగాని యిటీవల మాయొద్దనున్న
యొకప్రతి దొరకఁగలదన్నయాశ మామిత్రులొకరు వ్రాసి

పోదురు; నాయనగారు నన్నంత పట్టుదలతో శిక్షించకయు పోదురు. భాగ్యహీనుండ నైన నాకట్టిభాగ్యమెట్లు లభించును? పోనిమ్ము. నేను స్వతంత్రజీవనము చేయువాండ నైన కాంగూడదా? తల్లిదండ్రుల నోదార్చి వారికి కావలసినంత ధనమిచ్చి వారి దుఃఖము నెట్లో చల్లార్చి నిర్విచారముగా సంస్కారములు చేయనారంభించి యుందును. ఒకటిగాదు; రెండుగావు; విఘ్నేశ్వరుని పెండ్లికి వేయివిఘ్నములన్నట్లు కష్టములన్నియువచ్చి నన్నే యాశ్రయింపవలెనా?

రామా— తలపెట్టుకొన్నకార్యము మంచిదను నిశ్చితాభిప్రాయమున్నప్పు డిటు వంటి కష్టము లెన్నియైన నడ్డుపడలేవు. అగ్నిస్పర్శవల్లనే బంగారమునకు వన్నె యెక్కుచున్నది; కష్టములు వచ్చినప్పుడే నిశ్చితబుద్ధిగల ధీరుండు తన ధైర్యవ ఔదార్యమును, దేశాభిమానమును, నీతిరతియు కనంబఱుచుట కవకాశము క చున్నది. కృతనిశ్చయుం డైనవాండు, ఎన్నియడ్డములనైన తొలంగించుకొని ప్రవహి నదీప్రవాహమువలె, కష్టములను తన మార్గమునుండి తొలగించుకొని కార్య సఫలము నొందించును. నిశ్చయబుద్ధిలేనివాండు, ప్రవాహపు వడిని గొట్టుకొనిపో మధ్యమధ్య చిన్నపుడక యడ్డుపడి నప్పుడెల్లను నిలిచిపోవుచుండు గడ్డిపరకవలె, ప్రతిబంధక మెంత స్వల్పమైనను దానికి వశ్యుండగుచుండును. కృతనిశ్చం స్వతంత్రుండై విఘ్నములను జయించును; నిశ్చయములేనివాండు పరతం వానిచే జయింపంబడును. ఇప్పటివలె తండ్రిగారి పోష్యములోనుండకపోయిన నీవేమో చేయంగలననుకొనుచున్నావు. అది వట్టిమాట క[illegible]ులేయవస్థల తప్పవు. కష్టములకు భయపడి వెనుకందీయుచున్నవాండవాటచే నీవు స్వతం లేదు. అట్టిచో మీ నాయనగారి పోషణము నపేక్షించనక మాశక్తి నీకెట్లుకలుగును? నీవేమో కొనుచున్నావు. చే

చంద్రశే—— ఆ యుపన్యాసముమాటే నే నెఱుఁగను. మన విద్యార్థులలో ననే కులకుకూడ తెలియనట్లున్నది. ఉపన్యాసకులెవ్వరు? విషయమెయ్యది? నన్ను పిలువ నైన పిలిచినారు కారు?

రామా—— ఆతఁడు పెట్టిన తొందరలో నీమాట స్మరణకే వచ్చినది కాదు "నిజమైన వేదము" అను విషయమును గూర్చి యొక క్రైస్తవ మతబోధకుఁ డుపన్యసించెను. మీవైపున నెవ్వరికిని తెలియకపోవుట ఆశ్చర్యము గానున్నదే.

చంద్ర—— తెలిసినను మతవిషయములన్నను, అందులో క్రైస్తవుఁ డుపన్యాసకుఁ డన్నను, ఎవ్వరువత్తురు? ఉపన్యాసము పేరును బట్టి చూడఁగా, వినవలసినదే యైనట్లు బడుచున్నది.

రామా—— విన్నానుగానను విచారమక్కఱలేదులే. ఋగ్వేదమునుండి "మా లను రక్షించుఁడు", "మా యావుల నేమృగమును మ్రింగకుండఁ జేయుఁడు" లైన అర్థములిచ్చెడు ఋక్కులను నాలిగింటిని చూపి, ఇట్టి ప్రార్థనలు పూర్వపు లడవులందు నివసించినప్పుడు దేవతలకు చేసికొన్న మొఱ్ఱలని స్పష్టపడుచున్నది హిందూవేదములను భగవద్దత్త పుస్తకము లనుటకు వల్లకాదనియు, ఇట్టివిలేని ఒక్కటియే సత్యవేదమనియు, దానినుండియే కొరాను పుట్టినదనియు, ్యసకుఁడు చెప్పి ముగించెను. తక్కినదంతయు నెట్లున్నను, ఉపన్యాసమందొక గాదము కనఁబడెను. ఒక్కదేశము వారికే బైబిలిచ్చి తక్కినవారి నజ్ఞానమం డుగనుక భగవంతుఁడు పాక్షికుఁ డందురేమో యని సంశయించి, అది ్నములలో నొకటియని చెప్పిన సమాధానము మాత్రము చిత్రముగానున్నది.

టి యుదయమున మనము మాటాడిన సంగతి ర్చి యేమి

may show little or no difference between the fence-corner carcass and butchershop carcass. Both are swarming with colon germs and redolent with putrefaction.

John Harvey Kellogg, M.D., L.L.D.

In order to obtain the best chance of recovering from chronic ill-health; in order to perpetuate the strength and vigour of youth to an advanced age; in order to fit oneself to withstand disease and to make a rapid recovery when attacked; in order to secure a clear head upon an active body; I am of opinion that a man should give up eating all dead bodies and all preparations of them—all entrails, organs, blood, and bones of dead animals, under whatever fancy names they may be presented.

Dr. Josiah Oldfield.

Speaking on the world food crisis to the Parliamentary and Scientific committee in the House of Commons on July 29th 1948 Sir John Boyd said that vegetarian diet if properly balanced and with plenty of legumes and vegetable proteins does very well. It would not only do well for the West but it would go far to save the East and to save both halves of the world from future wars.

In an article in the Journal of the Royal Institute of Chemistry for August 1954 there is the suggestion that man will have to move towards vegetarianism. It says: "If, owing to the use of synthetics, the value of wool and leather fall seriously, then we must either pay more for beef and mutton or these two staple articles of diet will disappear altogether."

——— o o ———

—Sydney M. Whitakar, M.D., M.R.C.S., LRCP in "Men's Natural Food: An Enquiry"

"It must be honestly admitted that, weight by weight vegetable substances, when they are carefully selected, possess the most striking advantages over animal food in nutritive value...I should like to see the vegetarian and fruit living plan brought into general use, and I believe it will be."

—Sir Benjamin W. Richardson, M.D., F.R.S.

"A diet consisting of any stable grain with milk products and green leafy vegetables contains not only the right kind and amount of protein but everything else the body needs for health, strength, and well being."

—Sir Robert McCarrison,

"The functioning of the mind is affected by food. There are certain kinds of food that supply the correct material for the activating of the mental process. Generally speaking, the mind works best on a mild diet without meat and containing fresh vitamins and inorganic constituents rich in calcium-phosphates. It requires an immense amount of nourishment, highly specialized, and containing substances secreted by the endocrine organs of the body, which must therefore be in a generally healthy condition."

—E. R. Rost, OBE., MRCS., LRCP., in "The Nature of Consciousness'

Flesh foods are not the best nourishment for human beings and were not the food of our primitive ancestors. They are secondary or second-hand products, since all food comes originall from the vegetable kingdom. There is nothing necessary or de rable for human nutrition to be found in meats or flesh-foo which is not found in and derived from vegetable products.

"A dead cow or sheep lying in a pasture is recognize carrion. The same sort of carcass dressed and hung up butcher's stall passes as food: Careful microscopic exa

రని పేరట రాజ్యతంత్రము లన్నియుఁ జూడసాగెను. బరోడానుండి వచ్చినసైన్యాధిపతికి, రాణిగారు స్వయముగా రాజ్యముఁజేయుట సమ్మతము లేకపోయెను. ఎందుకనఁగా తాను చేయుసహాయమువలనఁ దన కేమయినలాభము కలుగవలయు ననియు, తన యజమానుఁ డయినబరోడారాజున కేమయినలాభము కలుగవలయు ననియు నతని యభిప్రాయ ముండెను. కాని మైనాబాయిగారి బుద్ధికుశలతవలన నీరెంటిలో నేదియు సిద్ధించినది కాదు. ఇట్లు రాజ్యముసంపాదించుకొనుట శక్యము కాదని తెలియఁగా నేసఖారాంచిమణాజీ రాణిగారివద్ద మంత్రిగా నుండి కార్యములను జూచుటకు సమ్మతించెను. పైనివర్ణించిన సంకటములవలన సంస్థానమునకు నప్పు చాల పెరిగెను. ఈయప్పంతయుఁ దీర్చుటకు మంత్రిగారి సహాయముచే రాణిగా రనేకోపాయములను బన్నిరి. కాని సఖారాం చిమణాజీ త్వరలోనే కాలధర్మము నొందెను. తరువాత నతనికిఁ బ్రియుఁ డగుబాపూరఘునాధరావుగారు దివా నయిరి. ఇతని చాతుర్యమువలనను, పరిశ్రమమువలనను, మైనాబాయిగారి ధైర్యసాహసములవలనను ధారాసంస్థాన మనేక సంకటములనుండి రక్షింపఁబడినది. పరదేశములపయి పలుసారులు దండయాత్రకు వెడలి, ధన మార్జించి మైనాబాయిగా రప్పంతయుఁ దీర్చిరి. తరువాత నీసంస్థానమనేక సంకటములలోఁ జిక్కి తుదకుఁబరకీయులగు హూణప్రభువుల సహాయముచే సురక్షితంబయ్యెను. కాని యీకథాభాగముతో మనకుఁ బ్రయోజనము లేదు. మైనాబాయిగారు రాజ్య మత్యంతధైర్యముతోను, న్యాయముతోను నడిపెను గాన నిప్పటికి నామెను ఆదేశస్థు లనేకముగాఁ బొగడుదురు. ధారాసంస్థానచరిత్రమునం దీమెను చరిత్రకారుఁడు బహు నుతించినాఁడు. ఇందూరు సంస్థానమున కెట్టుల అహల్యాబాయిగారు భూషణప్రదులో యట్టులనే ధారాసంస్థానమునకు మైనాబాయిగారుభూషణప్రదు లనిచెప్పవచ్చును. ఒకకవి యిట్టుల వ్రాసియున్నాఁడు:—

చ. నతు లగుచు న్మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతిఁ బ్రకటించుచున్ బరజనప్రియకార్యసమర్థతన్ సమం
చితనిజకార్యసంగ్రహము చేయుచు నిష్ఠురవాదులన్ క్షమా
దృతి నిరసించుచున్ బరఁగుధీరులు పూజ్యులుగారె యేరికిన్.

ఈపద్యమునందు వర్ణించిన గుణము లన్నియు మైనాబాయిగారియం దుండినవి గావున నామె యందఱికిఁ బూజ్య యనిచెప్పుటకుసందేహము లేదు.

వీరమతి.

స్త్రియ స్తథా పాఠనీయా యథా తాః కార్యవస్తుని ।
పుంవత్ప్రవృత్తి మాధాయ సాధయేయు రనాకులాః.*

సంసారరూప మయినరథమునకు స్త్రీపురుషులు రెండుచక్రము లని యందఱికిని తెలిసినవిషయమే. ఈరెండు చక్రములు సమానముగా నుండినఁగాని సంసారరథము తిన్నగా నడవదు. రెండుచక్రములలో నెంతెంతభేద ముండునో యంతంతకష్టముగా రథము నడచును. పురుషుఁడు జ్ఞానవంతుఁడును, స్త్రీ యజ్ఞానాంధకారమగ్నయు నైనయెడలఁ గుటుంబములోఁ గొంతమాత్ర మైనను సౌఖ్య ముండ నేరదని మనలోని యనేకోదాహరణములవలన స్పష్ట మగుచున్నది. భార్యాభర్తృరూపమయిన రెండు గిల్లలు విద్యాబుద్ధులయందు సమానముగా నుండినపక్షమున సంసారశకటము బహు సులభముగా నడచు ననియు, నడుమ నెన్నిసంకటములు వచ్చినను ఆగక, చక్రద్వయ సహాయముచే సులభముగాఁ గడలు ననియు, తుద కానందముగా నీప్సితస్థలమునకు రథము చేరుననియుఁ, జూపుటకు వీరమతిచరిత్ర మత్యంతోపయోగకర మయినది. కాన చదువరులు దీనిని విశేష శ్రద్ధతోఁ జదువవలయును.

శాలివాహనశకాబ్ద మందలి రెండవశతాబ్దముననో లేక మూడవశతాబ్దముననో గుజరాతుదేశమున చావడావంశస్థుఁడగు బిరజుఁ డనురాజు, టుకటోడాయను గ్రామమును రాజధానిగా నేర్పరచుకొని ప్రజాపాలనముఁ జేయుచుండెను. ఇతనితండ్రి బ్రతికియున్నను, అతఁ డతివృద్ధుఁ డయినందువలన, బిరజుఁడే ప్రజాపరిపాలనము చేయుచుండెను. వృద్ధరాజునకు బిరజుఁడుగాక వేఱుసంతాన ముండెను. వా రందఱిలోఁ గడగొట్టుకూఁతురిపేరు వీరమతి. ఈమె యందఱికంటెఁ జిన్నదయినందునఁ గడు గారాబముగాఁ బెరుగుచుండెను. చిన్ననాటినుండియు రాజపుత్రులతోఁ గలసి మెలసి యుండుటవలన నామె రాజపుత్రులు నేర్చుకొనువిద్య లన్నియు నేర్చుకొనెను. కావ్య వ్యాకరణాదులయందు నామె కృషిచేసినదో లేదో తెలియదుగాని, చక్కగ వ్రాయుట, చదువుట, లెక్కలు మొదలయినవానిలో నామె ప్రవీణత సంపాదించిన దని చరిత్రమునలనఁ దెలియవచ్చుచున్నది. ఇదియునుగాక అశ్వారోహణము, గజారోహణము, సాముచేయుట, గదత్రిప్పుట, యుద్ధములో వింట నం బుపయోగించుట

* "పురుషులవలె ధైర్యము నవలంబించి, భీతిం జెందక సర్వకార్యములను నిర్వహించునటుల స్త్రీలకు విద్య నేర్పవలయును."

మొదలైన రాజపుత్రుల కత్యంతావశ్యక మైనధనుర్విద్యలును ఆమె నేర్చుకొనెను ఇట్లు యుక్తవయస్సు వచ్చువఱకు వీరమతి, స్త్రీలకు స్వాభావికము లగు సౌందర్యగాంభీర్యవినయాది సుగుణములను విడువకయే 'పుంవత్ప్రగల్భ' యయ్యెను.

వీరమతి దినదినప్రవృద్ధమాన యయి పదునారుసంవత్సరంబులది కాఁగానే, యామె వివాహయోగ్య యైన దని తలఁచి అప్పడుగల యత్యంతశ్లాఘనీయ మయిన స్వయంవర పద్ధతిననుసరించి యామెవివాహము చేయ నిశ్చయించి, ఆమె యన్నగారగు బిరజమహారాజు దేశదేశములకు విప్రుల నంపి, అచ్చటచ్చటి రాజపుత్రుల లక్షణము లరసి వారిపటములను తెండని చెప్పెను. విప్రు లాప్రకారమే దేశదేశములకు వెళ్లి, యనేక రాజపుత్రుల స్వరూపపటములను దెచ్చి వీరమతికిఁ జూపి, యాయా రాజపుత్రుల స్వభావపటములను నోటితో వర్ణనచేసిరి. వారిలో, ధారానగరములో రాజ్యము చేయుచున్న ఉదయాదిత్యమహారాజుగారి కుమారుఁడగు జగదేవుఁ డనురాజపుత్రుని సద్గుణములను వినియు, నతనిసుందరరూపమును జూచియుఁ దా నాతనిఁదప్ప మఱి యొకరిని వరింప నని వీరమతి నిశ్చయించుకొనెను. ఈసంగతి యామె యన్నగారికిఁ దెలుపఁగా నతఁడు 'నా చెల్లె లగు వీరమతిని మీకుమారుఁ డగు జగదేవున కిచ్చెదమ'ని ఉదయాదిత్యునకు శుభలేఖ పంపెను.

ఉదయాదిత్యుఁడు సూర్యవంశపురాజు; విక్రమాదిత్యుని వంశములోని ౮౯వ పురుషుఁడు. ఈయన మాళవదేశములోని ధారానగరమును తన రాజధానిగాఁ జేసికొని యనేకసామంతులకుఁ జక్రవర్తిగా నుండెను. చావడావంశస్థుఁ డగుబిరజరాజతనికి సామంతుఁడుగానే యుండెను. ఉదయాదిత్యుఁడత్యంత శౌర్యవంతుఁ డని ప్రఖ్యాతిని జెందినవాఁడు. ఇతనికి భార్య లిద్దఱుండిరి. ఈరాణీలనామములు తెలియకపోయినను, పెద్దభార్య వాఘేలీవంశములోని దనియును, రెండవభార్య సోళంకవంశములోని దనియును దెలియుచున్నది. వాఘేలీరాణికి రణధవలుఁడనియు, సోళంకీరాణికి జగదేవుఁ డనియుఁ బుత్రులుగలిగిరి.

వాఘేలీ సోళంకీరాణులు సవతు లయినందున నొండొరు లొండొరులపయి నత్యంతమత్సరముతోఁ బ్రవర్తించు చుండిరి. బహుపత్నీత్వదోష మీదేశమునందు ననేకకాలము నుండి, శిష్టాచారముగా నడుచుచున్నందున ననేకకుటుంబముల గృహసౌఖ్యము నాశన మగుచున్న దని సకలజనులకుఁ దెలిసినవిషయమే. ఒక స్త్రీని వివాహమాడి, యామె తన సహధర్మచారిణియనియు, నర్ధాంగియనియు, 'నాతిచరామి'యని వివాహమునందు నామెకు వచన మిచ్చితిననియు మఱచి, రెండవభార్యను వివాహ మాడి, మొదటిభార్యయందలి ప్రేమను విభజించుట గొప్పయన్యాయమని చెప్పవలెనా? ఏకపతి

వ్రతమును, ఏకపత్నీవ్రతమును, ఉత్తమనాగరికతయొక్క ద్యోతకములని పెద్దలు చెప్పెదరు. మనసమాజములో స్త్రీలపయి జరగెడి యన్యాయంబులలో బహుపత్నీకత్వమొక గొప్పయన్యాయము. 'సవతిపోరు స్వర్గమునందయిన నక్కఱలేద'న్న సామెత వలననే యీబహుపత్నీకత్వమువలన సమాజమునందుఁ గలిగెడి కల్లోలములు వ్యక్తము కాఁగలవు. కావున కుటుంబదుఃఖమునకుఁ గారణమైన యీబహుపత్నీకత్వమును మాన్పి, యనాదికాలము నుండి యీదేశమున నడుచుచున్న యేకపతివ్రతమువలెనే యేకపత్నీవ్రతమును దేశాభిమానులు స్థాపించెదరని నమ్ముచున్నాను.

ఉదయాదిత్యమహారాజు వాఘేలిరాణియందు బద్ధానురాగుఁడయి, సోళంకిరాణిని దాసివలెఁ జూచుచుండెను. కొంతకాలమునకు సవతిమత్సరమధికమయి, వాఘేలిరాణి సోళంకిరాణిని ఇల్లు వెడలఁగొట్టించెను. కాని మంత్ర్యాదులు మధ్యస్థులయి, సోళంకిరాణియొక్కయు నామె కుమారునియొక్కయు నుదరనిర్వాహకమునకు రెండుగ్రామముల నిప్పించి, వాసముచేయుటకయి యూరిబైట నొక్క గృహము నిప్పించిరి. సోళంకిరాణి విచారశీల గావున, సంప్రాప్తమయిన దుస్స్థితియందుఁగూడ తనకుమారునకు విద్యాబుద్ధులు చెప్పించుటకు మఱచినది కాదు. ఇతర వ్యయములన్నియుఁ దగ్గించి, మిగిలిన ధనముతోఁ గుమారునకు రాజయోగ్యమైనవిద్య లన్నియుఁ జెప్పించెను. ఇట్లు జగదేవుఁడు కొన్నిదినములలో రణధవలునికంటె నధికశూరుఁడని విఖ్యాతిని జెందెను. ఇందుచే రాజ్యమునందలి లోకు లందఱును, జగదేవునియందే బద్ధానురాగులయియుండిరి. రాజుగూడ జగదేవుని శౌర్యసాహసముల విని సంతోషించుచుండెను. కాని వాఘేలిరాణికిఁ గోపము వచ్చునేమోయని రాజు తనకు జగదేవునియందుఁ గలప్రేమ స్పష్టపఱుచుటకు వెఱచుచుండెను. ఇట్లు కొంతకాలము జరిగినతరువాతఁ బైని వర్ణింపఁబడిన బిరజరాజుగా రంపినశుభలేఖను తీసికొని కొందఱుబ్రాహ్మణు లుదయాదిత్యుని సభకు వచ్చిరి. ఆశుభపత్రికలను జూచి, రాజు ఆనందభరితుఁడాయెను; గాని రణధవలుని వివాహము కానందున వాఘేలిరాణి జగదేవుని వివాహమున కనుజ్ఞ యిచ్చునో లేదోయని సంశయించెను. కాని జగదేవుని యదృష్టమువలన రాజుగారు వాఘేలిని త్వరలోనే సమాధానపఱుపఁ గలిగిరి.

ఇట్లు పెద్దభార్యయనుజ్ఞ పుచ్చుకొని ఉదయాదిత్యుఁడు టుకుటోడా గ్రామమునకుఁ దరలివెళ్ళి, కుమారుఁడగు జగదేవునకు వివాహముఁజేసి కోడలగు వీరమతిని వెంబడిఁ దీసికొని, ధారానగరమునకు వచ్చెను. జగదేవుని వివాహమయినప్పటినుండియు, సోళంకిరాణియు, జగదేవుఁడును, పూర్వగృహమునం దుండక రాజగృహమునందే యుండిరి. కొన్నిరోజు లత్తవారియింట నుండి, వీరమతి పుట్టినింటికి వెళ్ళెను.

యొక్క లోపలియంచువలన వెనుకటియావిరిమార్గము (S) నుండి ప్రాతయావిరి బహిర్వ్యాయువునకుఁ బోవుటకును. నాయావిరిమార్గములు రెండును తెరువఁబడును. అప్పుడు ప్రాథమికమండలము ముందువైపునుండి గెంటుచున్న క్రొత్తయావిరియొక్క బలముచే వెనుకకు గెంటఁబడుచు వెనుకవైపుననుండు ప్రాతయావిరిని బహిర్వ్యాయువునకుఁ బంపివేయుచుండును. ఇట్లు కొంతసేపటికిఁ బ్రాథమికమండలము తనపూర్వ స్థానమగు కూజాయొక్క వెనుకటి చివరకుఁ జేరుకొనును.

ఈవిధమున మనము ప్రాథమికమండలము కూజాయొక్క వెను నుండునప్పుడు ప్రక్కకప్పును ముందునకును, ప్రాథమికమండలము ముందు నుండునప్పుడు ప్రక్కకప్పును వెనుకకును జరపుచున్నయెడల నా ప్రాథమిక లము కూజాలో నీచివరనుండి యాచివరకును ఆచివరనుండి యీచివరకును ని సంచారము గావించుచు మండలపుకమ్మి తగులుఁకమ్మల మూలమున కొక్కియిరు గుండ్రముగాఁ ద్రిప్పుచుండును. అనఁగా:—ప్రక్కకప్పును ముందుకు లాగిన వెంటనే ప్రాథమికమండలముకూడ ముందునకు వచ్చుచుఁ బ్రక్కకప్పును వెన దోసినప్పుడు దానివెంటనే ప్రాథమికమండలముకూడ వెనుకకుఁబోవుచు కొ యిరుసును గుండ్రముగా త్రిప్పుచుండునని తెలిసికొనవలయును.

ఇఁక మనము ప్రక్కకప్పులను నడిపెడిసాధనమునుగూర్చి తెలిసికొనవలసి యున్నది. ఇంతవరకు ప్రాథమికమండలమునకుఁ గలిగింపఁబడుచున్న బలమువలన కొక్కియిరుసు గుండ్రముగాఁ ద్రిప్పఁబడుచుండువిధమును దెలిసికొని యున్నారము. ఇప్పుడు ప్రాథమికమండలమున కేమియు బలము గలిగింపక బానినుండి వచ్చుచున్న యావిరిని కట్టివేసి కొక్కియిరుసునకు బలమును కలుగఁజేయుటవలనఁ బ్రాథమికమండ మును నడిపించుటకై ప్రయత్నింతము. మనదృష్టి నింకొకతడవ 5వ పటము మీఁదికి బోనిచ్చినయెడల నీవిషయమును జక్కగా గ్రహింపవచ్చును. 6వ పటమునందు ఇఇ గాఁ గనుపరుపఁబడిన కొక్కియిరుసే యీ 5వ పటమునందును ఇగాఁ గనుపరుపఁబడినది. ఈ ఇ కొక్కి యిరుసున కొకబావు నమర్చిగాని లేక యదివర కమర్పఁబడి యున్న పెద్దచక్రము మూలముననైగాని మనుష్యులచేత కొక్కియిరుసును గుండ్రముగాఁ ద్రిప్పించినయెడల యిరుసుమధ్య నున్నకొక్కిమేకును దానితోఁ జతపరుపఁబడి యున్నతగులుకమ్మియుఁ గూడ కొక్కియిరుసుచుట్టును ప్రదక్షిణము చేయు నని మనము సులభముగాఁ దెలిసికొనవచ్చును. అట్లు తగులుఁకమ్మియొక్క యొకచివర యెప్పుడు గుండ్రముగా తిరుగునో యప్పుడే దాని రెండవచివరను జతపరుపఁబడి యున్న ప్రథమమండలపుకమ్మియు, ఆమండలపుకమ్మికి కూర్పఁబడియున్న ప్రాథమిక

మండలమును గూడ వెనుకముందుల కాడవలసి యుండును. కావున నిందువలన గుప్తముగా నాడుచుండెడు కొక్కియిరుసునకు తగులుకమ్మి ప్రథమమండలపుకమ్ములను, రెండుకమ్ములను జతపరచుటవలనఁ బ్రాథమికమండలమును వెనుక ముందుల కాడు నటులఁ జేయవచ్చునని తేలుచున్నది.

ఈవిధముగనే ప్రక్కకప్పునుగూడ నొకకొక్కియు, రెండుకమ్ముల మూలమున కొక్కియిరుసునకు జతపరచిన యెడల నాయిరుసు తిరుగుచుండు నంతవరకును బ్రక్క ...క ముందుల కాడుచుండునని సులభముగా గ్రహింపవచ్చును. ఇప్పుడిందుకై చెడు కొక్కి ప్రాథమికమండలము నిమిత్త మేర్పరుపఁబడిన కొక్కివలె నుండక ...సమానముగా పనిచేయఁ గలిగినట్టియు నీవిషయమున నంతకన్న నెక్కువప్రయో...రి యగునట్టియు (స6 బిం) సరళమార్గప్రదర్శక (Excentric)యును, తగులుకమ్మికి ... సరళమార్గప్రదర్శకకమ్మి(తో 6 బిం)యుఁ, బ్రథమమండలపుకమ్మికి మారుగా ...కప్పుకమ్మి (మి 6 బిం)యు నేర్పరుపఁబడును. సరళమార్గప్రదర్శకకమ్మిని ...డుకమ్మియనియుఁగూడ పిలుతురు. ఈతోపుడుచక్రమును ఇనుముతోఁగాని బీటి...ఁగాని యేకఖండముగఁ జేసి, దానికొకరంధ్రము పొడిచి కొక్కియిరుసునకు జతపరు...రు. ఈతోల చక్రముయొక్క కేంద్రమునందు చేయఁబడక యొకమూలగాఁ జేయఁబడుటచేతనే యిది తోపుడుచక్రముగా నుపయోగపడుచున్నది. ఇంతవరకు ప్రథమాధ్యాయమున నావిరిబానను నావిరియంత్రములనుగూర్చి సర్వమును సంక్షేపముగాఁ దెలుపఁబడినది.

సీ. అలికంబుపై రక్తతిలకంబు తెలిగన్నుఁగవయందుఁ గాటుక కర్ణపాళ
ములఁ బటికంపుఁగుండలములు గళమున సంకుఁ బూసలకంఠసరులు గుబ్బ
చనుదోయి వన్నెకుచ్చులిగంత దాపలికరమునందు విభూతి కక్షపాల
పాణిపద్మంబున మాణిక్యమయపీఠ పదయుగంబునఁ బైఁడిపాదుకలును
నుదరబంధంబు లాతంబు యోగపట్టె। సింగినాదంబు బెత్తంబు చెన్నుమెఱయ
నుట్టిపడ్డట్టు యోగినియొర్తు వచ్చి। లీల నారాజశేఖరు మ్రోల నిలిచి. ౯౪.

ఉ. రమ్ము నృపాల నీదగుపరాక్రమకేళికిఁ జాలమెచ్చి మా
యమ్మ భవాని సంయమికులాగ్రణి కూరిమిబిడ్డ నిచ్చి రా
పొమ్మన వచ్చితిన్ శిఖరిపుత్రికసేవకురాల నాదుగే
హమ్మున నున్నయప్పుడుచు నప్పనచేసెద నంచుఁ బల్కినన్. ౯౫.

క. మనమునఁ బ్రియపడి యయ్యో। గినిపిఱుఁదం బోయి సరసకిసలయరేఖా
జనకరుచిపుంజమంజుల। కనకమయం బైనయొకయగారముఁ గనియెన్ ౯౬.

క. కనిచేరఁ బోయి యోగిని। పనుపున నొకరత్నవేదిపై నుండి ఫలా
వనిజాతజాతగిరిజా। ప్రణుతిపరోదగ్రపతగభాషలు వినుచున్. ౯౭.

క. అచ్చట సేదలు దీఱ వి। యచ్చరవిభున కొసఁగె నపు డాతిథ్యము ల
త్యుచ్చయకౌతుకమున నట। నచ్చెరువుగ వచ్చి నిలిచె నమ్మునిసుతయున్ ౯౮.

క. చక్కనియాబాలామణి। నక్కునఁ గీల్కొలిపి దీసి నవనీశ్వర ప్రే
మక్కున విశంకటుం డై। చక్కటిఁ గొనిపోవఁ జూచి సదయహృదయుఁడై. ౯౯.

గీ. ఓడ కోడకు మనుచు నేఁ గూడఁబోయి। వాని నదలించి యీమౌనివరునికూర్మి
తనయఁ దోడ్కొనివచ్చి మత్సదనసీమ। నునిచితిని బాలఁ గొనిపొమ్ము మునికి నిమ్ము.

క. అని పలికి రాజశేఖర। మనుజేశ్వర నేఁడు నాదుమందిరమునకున్
జనుదెంచితి గావున నే। ననఘుం బగునీశుకంబు నర్పింతుఁ దగన్ ౧౦౦.

శా. తూచాతప్పకయుండ నాగమకథాస్తోమంబులం జెప్పు వా
చాచాతుర్యము గానరా గతభవిష్యద్వర్తమానార్థముల్
సూచించున్ మదిమెచ్చ నీకుబుసుపుచ్చున్ నెచ్చెలింబోలి యీ
రాచిల్కం గయికొమ్ము పార్థివకుమారా యంచు వర్ణించుచున్. ౧౦౨.

క. శీతమయూఖకళాధర। శాతోదరి పంచినట్టిశాంభవి యొసఁగన్
భూతలనాథకుమారుని। చేతికిఁ గరుణారసంబు చిలుకం జిలుకన్. ౧౦౩.

సీ. ఇచ్చినకీరంబు ఋషిపుత్రియును దాను వరయోగినీకాంత తెరువు చూప
బిలము వెల్వడి మానితిలకంబుఁ గనుఁగొని సాష్టాంగవినతుల నాచరింప

నాశీర్వచఃప్రౌఢి నతఁడు సంభావించి యానందబాష్పంబు లావహిల్లఁ
దనయాలలామ నక్కునఁ జేర్చి వాత్సల్యవనధి నోలాడి యామనుజనాథ
యాత్మపురమున కీసేన ననిచి బదరి। కాశ్రమంబున కేతెంచి యచటిమౌని
పతులఁ గనుఁగొని దీవనల్ వడసి వత్తు। గాక యనవుడు సంభృతోత్కంఠుఁడగుచు.

క. జనకునకును జయలేఖల। ననిచి పురంబునకు సైనికావళిఁ బోవన్
బనిచి తపస్వియుఁ దానును। మనుజేంద్రుఁడు బదరికాశ్రమంబున కరిగెన్. ౧౦౫.

మ. అతఁ డచ్చోటికిఁ బోయి కన్గొనియె భూజానేకశాఖాశిఖా
న్వితయజ్వానికరస్థముక్తతరుణీవేణీకలాపాకృతిన్
సతతావర్తితసప్తతంతుహుతభుక్సందోహనీరంధ్రని
ర్గతధూమోద్భటహృద్యగంధములు దిగ్భాగంబులం గ్రమ్మఁగన్. ౧౦౬.

సీ. హోమధేనువ్రాత మొయ్య నట్టలుచాపఁ గొనగోళ్ళదువ్వెడుక్రోలుపులులఁ
జిగురుదర్భలఁ గిల్లిమృగపోతముల కర్థి నందందయిచ్చుపంచాననముల
రాచిల్కబోదలఁ బ్రోచి యెక్కలనీడఁ జల్లఁగాఁబొదివెడుసాళువముల
బర్హిణనిలయంపుఁబన్నగార్భకముల కుగ్గులువెట్టుమయూరములను
దొండముల్ముంచి కలఁగకయుండఁ దీర్థ। వారి దరినుండి క్రోలెడువారణములఁ
జూచి యచ్చెరువంది యస్తోకమౌని। వరతపశ్శక్తి మెచ్చుచు వచ్చునపుడు. ౧౦౭.

గీ. మునులవెంబడి నవ్వార్త విని చెలంగి। భానుమతితల్లి యెదురుగాఁ బాఱుతెంచి
కన్నుఁగొనలను హర్షాంబుకణము లొలికి। జాలుకొనఁ జెప్పెఁ బాలిండ్లఁ బాలుదొలఁక.

ఉ. ఎత్తి కవుంగిలించి యొకయించుకసేపతిగాఢకౌతుకా
యత్తతఁ దన్నుఁ దా మఱచి యంగలతన్ బులకాంకురాళి పె
ల్లొత్తఁగ మాటిమాటికిఁ బయోధరపాళిక నప్పళింపుచున్
దత్తరుణీలలామ నిజనందనమై నిమిరెం గరంబునన్. ౧౦౯.

గీ. అట్లు సమ్మదవిస్మయాయత్త యగుచు। మనుజనాథుని దీవించి మగనిఁ జూచి
యీశుభాకార యీబాల యీసుశీల। మగుడఁ జన్మించి నట్లయ్యె మనకు నేఁడు. ౧౧౦.

వ. అనుచు నప్పరమసాధ్వి పలుకునప్పుడు మునిపత్నులు దమలోన. ౧౧౧.

సీ. కనకావనీధరకార్ముకవరలబ్ధుఁ డనుపెంపుగాంచినయతఁ డితండు
మునితపఃషష్ఠాంశమునకుఁ బాత్రుఁడునాఁగ నవనియంతయు నేలునతఁ డితండు
అఖిలకంటకుఁడైనయలవిశంకటదైత్యు నదటు పోకార్చినయతఁ డితండు
పులినోరికండయై పోయినమనభానుమతిఁ గ్రమ్మఱించినయతఁ డితండు

చూడరమ్మ మనోహరశుభచరిత్రు । భువననయనచకోరికాపూర్ణచంద్రు
సజ్జనావనదాక్షిణ్యజన్మభూమి । యనుచుఁ బొగడుచు దీవింప నాదరమున.

గీ. వచ్చి యచ్చటిమునులకు వందనంబు
లాచరించి నృపాలకుం డాతిథేయ
సత్కృతులు గాంచి యారాత్రి జరపి కాల్య
కృత్యములు దీర్చి మఱునాఁడు ప్రియముదొలఁక. ౧౧౩.

ఉ. మందరగోత్రధీరుఁ డసమానయశోనిధి రాజలోకసం
క్రందనుఁ డమ్మహామునినికాయము వీడ్కొని వచ్చి త్రోవ మ
ధ్యందినవేళయైన నతిదాహముచే రథరథ్యపంక్తి దూ
లం దనసారథిం గని జలంధర శౌర్యకళాధురంధరా. ౧౧౪.

ఉ. వచ్చె ననేకదూరము జవంబునఁ దేజులు చాల డస్సె నీ
విచ్చటికాననాంతరమహీస్థలి యారసి నీరుచూపి లేఁ
బచ్చికమేపు మిక్కనకపంజరకీరము నిద్దు మిక్కిలి
న్నొచ్చిన దీపథశ్రమము నూత్నఫలావళిఁ దీర్పఁగాఁ దగున్. ౧౧౫.

గీ. మరునిబాహుప్రతాపవిస్ఫురణఁ గేరలి । హరుని గెలిచెదనని పోవుకరణి విహర
మాణవిహగగరుజ్జాతమారుతముల । మింటి కెగయుపరాంగంబుఁ గంటె యెదుట.

ఉ. చూచితివే యినప్రభలు సోఁకనిమంజునికుంజపుంజముల్
చూచితివే ఫలావళుల జొంపములైన రసాలసాలముల్
చూచితివే విధూతఫలశుద్ధవితర్దిక లల్లపుష్పనా
రాచవిహారసౌధ మనఁగాఁ దగుకానన మింతయొప్ప నే. ౧౧౬.

క. తరుణపవమానమదకే । సరిపోతము విటపికుంజసామజకుంభాం
తరములు ద్రొవ్వినఁ దొరఁగెడు । గురుమౌక్తికభాతి రాలెఁ ద్రొవ్విరులవిగో. ౧౧౭.

వ. అని వర్ణింపుచు. ౧౧౮.

లయగ్రాహి.

భూరిసహకారఫలసారములు గ్రొచ్చి కడుపారఁ దినియామనికొని మారునిహయంబుల్
సారెఁ బథికవ్యెదరఁ గేరుచు దిశల్గలయఁ బేరెములు వాఱుచు నుదారగతి నాడన్
సారసమరందరసపూరములు గ్రోలి ప్రతివార మలివార మనివారణ నటింపన్
భూరమణశేఖరకుమారుఁ డనురాగమునఁ దేరు డిగి యవ్వనము చేరఁ జని క్రేవన్.

క. వలమానమత్తమధుకర । కలహంసక్రౌంచబకనికాయగరుత్మ
త్కలకలకలరవములఁ గొలకొలమనియెడునొక్కనిండుకొలఁకుంగనియెన్. ౧౨౧.

గీ. కాంచి యవగాహనము చేసి కనకపంజ। రాంతకీరంబుఁ దివిచి నీరార్చి తెచ్చి
ఘాలడస్సితిగా పథశ్రాంతి ననుచు। నృపతి కరమున నెమ్మేను నిమిరి నిమిరి. ౧౨౨

క. రెక్కలతడి వో నార్చుచు। నక్కునఁ గీల్కొలిపి ముద్దులాడుచు మది పెం
పెక్కినవేడుక నందలి। చక్కనిహిమవారి చల్లి చల్లనినీడన్. ౧౨౩.

క. విప్పుగలవిధుశిలాస్థలిఁ। జిప్పిలి మకరందరసము చిలికెడుపువ్వుం
జప్పరముక్రింద వైచిన। కప్పురపుందిన్నెపై సుఖస్థితుఁ డగుచున్. ౧౨౪.

క. భూవయితుఁ డప్పు డశనా। యాదశ జగదేకమాత యభవునియిల్లా
లాదిమయోగిని యొసఁగిన। యాదివ్యమణిం దలంచునంతటిలోనన్. ౧౨౫.

సీ. కలికిబేడిసకూటువలఁ దోలుజిగిగలకన్నుఁగవలఁ గాటుకలు ధరించి
కోదమతుమ్మెదయొప్పు నదలింపఁగలకప్పుగులుకుపెన్నెరికొప్పు లలవరించి
జక్కవకవఁ గేరఁజాలినకుచకోరకముల ముక్తాహారసమితి దాల్చి
క్రొమ్మించుపసఁగ్రమ్మకొనఁ గెలంకులఁజిమ్ము పసనిరత్నపుసొమ్ము పరిఢవించి
యరుణకంజాతకర్ణికాంతరము వెడలి। వచ్చుతుమ్మెదలేమలవడువు దోఁప
మానినీమణియుగ్మ మమ్మణిజనించి।నృపతి వెంగందముందట నిలిచె మఱియు. ౧౨౬.

మ. కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతముల్ పిండివం
టలు పాల్దేనియ జున్నువెన్నయుడియానా లుక్కెరల్ చక్కెరల్
ఫలముల్ పానకముల్ రసాయనము లంబళ్లూరుఁబిం డ్లూరుఁగా
యలు బజ్జుల్ దధిపిండఖండములు నం దావిర్భవించెం దగన్. ౧౨౭.

క. అంతటఁ బసిండియటికల। దొంతులు గావించి యోవధూమకరాంకా
సంతతవితరణరేఖా। చింతామణి యింతతడవు సేయుదె యనుచున్. ౧౨౮.

క. హల్లకగంధులు మృదుకర। పల్లవముల వెలచి పసిఁడిపళ్లెరముల ను
ద్యల్లీలఁ బెట్టిరి మహీ। వల్లభునకుఁ జులుకరాచవారికి నచటన్. ౧౨౯.

ఉ. సంచితబాహుమూలరుచిసంపద పొంపిరివోఁ గెలంకులన్
గుంచె యొకర్తు వైవ నొకకోమలపల్లవపాణి లీల వ
డ్డించె నృపాలమౌళికిఁ గటీతటహాటకమేఖలాసమ
ధ్యంచితకింకిణీరవము నందియమ్రోఁతలు సందడింపఁగన్. ౧౩౦.

గీ. [illegible]మధురాధరముఁ బోలఁ దలఁచు ననుచు। సరసకదళీఫలంబులచర్మ మెత్తు
నోజ వాలారునఖముల నొలిచియొలిచి। రాజకీరంబునకుఁ బెట్టె రాజవదన. ౧౩౧.

గీ. రసిరసాన్నము లీరీతి రత్నపుత్రి। యర్పణముచేయ వేడుక నారగించి
రాజు రాజీయ రాజకీరమును దృప్తిఁ। బొంది వసియింప నంత నద్భుతము తోఁప.

గీ. సతులు భాండాదివస్తుసంతతులు మగుడఁ। దాల్ప లోఁగొని కాళికాదత్తదివ్య
రత్న మేపారె నారాజరత్న మెదుట। విశ్వరూపంబుఁ జూపినవిష్ణుఁ డనఁగ. ౧౩౩.

క. అమ్మణిప్రభావమునకున్। సమ్మదమునఁ బొంది రాజచంద్రుఁడు మాళిం
గ్రమ్మఱఁ దాల్చి విభాకర। సమ్మిళితప్రథమశైలసమత వహించెన్. ౧౩౪.

గీ. అపుడు కీరకులస్వామి ననుచరించి। వితతఫలములచవులు చూచితివె తనియ
సకలభాషావిశేషవిజ్ఞానచతుర। యింతయొప్పిద మయ్యెనె యీదినంబు. ౧౩౫.

శా. కాళీదైవతదత్తరత్నమహిమల్ గంటే వధూరూపరే
ఖాలాలిత్యము చెప్పఁ గ్రొత్త బహుశాకద్రవ్యసంభారధా
రాళస్వచ్ఛసుధారసోన్నతి యనిర్వాచ్యంబు కస్తూరికా
కాలాగర్వనులేపసౌరభము లాఘ్రాణింప నింతొప్పునే. ౧౩౬.

క. మతిఁ దలఁపఁ జోద్య మిది యో। పతగకులోత్తంస యనుచుఁ బలికినఁ బ్రీతిన్
జతురాగమార్థసంగ్రహ। చతురుఁడు శుకలోకపాకశాసనుఁ డనియెన్. ౧౩౭.

శా. ఓరామామకరాంక యోరిపుజయోద్యోగాతినిశ్శంక నీ
యారూఢోన్నతి నీకుఁ గానఁబడ దాహా రాజమాత్రుండవే
మారారాతివరప్రసాదగుణసంపన్నుండ వట్లౌటచే
గారాపున్సుతునట్లు ప్రోవఁ దగవే కాళీమహాదేవికిన్. ౧౩౮.

చ. అనఘచరిత్ర యీమణి యనర్ఘ్యమె కా నొకనాఁడు పార్వతీ
వనరుహపత్రనేత్ర నెరవాదితనంబున జూద మాడి గె
ల్చిన మదిఁ గౌతుకం బొదవ శీతమయూఖకళావతంసుఁ డ
వ్వనితకు నిచ్చె నీకు నతివత్సలతన్ గృపచేసెఁ గాళియున్. ౧౩౯.

క. జననాథచంద్ర యీమణి। యనిమిషలోకైకవంద్య మనఘము మును నీ
వొనరించినసుకృతఫలం। బునఁ గలిగెంగాక కలదె పురుహూతునకున్. ౧౪౦.

క. అనిపలుకుచిలుకపలుకుల। కనురాగరసాబ్ధి నోలలాడుచుఁ గేళీ
వని నిట్లు ప్రొద్దు పుచ్చెన్। జనపతి యయ్యెడ వసంతసమయం బగుటన్. ౧౪౧.

ఉ. చిత్తజమూర్తి భవ్యగుణసింధువు సింధుఁ డనంగ నొప్పె భూ
భృత్తిలకంబు పుత్రిక శరీరకళావిభవాభిభూతవి
ద్యుత్తతి యైనకాంతిమతి యుత్సవనీయవనీవిహారసా
ఖ్యాత్తమతిన్ సఖీజనసహస్రముగొల్వఁగ వచ్చి యచ్చటన్. ౧౪౨.

సీ. ఈవల్లి బెల్లియై యీవల్లి పూఁబోఁడి కీవల్లివిరు లెలయించుఁ దరుణి
లేమావిచిగురాకులే మావిపై యింక లేమా విజృంభింపలేరు నీకుఁ

గురువిందమొలనూలు గురువింద లవె చూడు గురువిందగతి నొప్పఁ గోయవలయు
వట్టివేరునకుఁ గే ల్వట్టవే రుచిరాంగి వట్టివేరుగఁ జేయవలదు నన్ను
నన్ను నెవ్వతె కందుకో నలవిగాదు। గా దురాశలెకాని యక్కాంచనాలి
నాలితనములు మానవే నాతి యేల।యేలవాఁడుదు చూడుమా యేల లీల. ౧౪౩.

చ. కిసలయపాణి లేఁతనును గెంజిరాకు మెఱుంగు మోవికిన్
గిసరు దొలంగిపోవలసి కేళివనాంతరలక్ష్మి బోటియై
మసిఁ జిటిబొట్టు పెట్టె నను మాడ్కిఁ దదాననవాససంపదన్
భసలకిశోరకంబు గనుపట్టెడు నల్లదె పల్లవాధరా. ౧౪౪.

గీ. అబల చూడు శివద్రోహి యనుచుఁ గెరలి।యతనికంకణశేషాహి యావహించి
నాలికలు గోయుపగిది వనాలిచలిత।లాలితైలాలతాగ్రపల్లవము లమరె. ౧౪౫.

చ. కలితకపోలకాంతికళికల్ దళు కొత్త నొకర్తు తీఁగెయు
య్యాల వడి నాడువేళఁ జరణాంబుజనిర్మితలాక్ష సోఁకి త
త్తలమహిజాతపల్లవవితానము మించె మదీయసామ్యమున్
దలఁపకు మంచుఁ దత్పదము తన్నిన నెత్తురు గ్రక్కు నోయనన్. ౧౪౬.

చ. తెఱవయొకర్తు తోడిసఖి తేటకనుంగవ చూపు డాలుఁ గ్రి
క్కిఱిసినఁ గ్రొవ్విరిం దొలుత నించిన వేడుకఁ గోసి తాన క్ర
మ్మఱ నొకసంచరద్భ్రమరమంజరి నల్లనఁ జూచి కోయఁ గే
ల్గఱచిన మిట్టిపడ్డఁ జెలికత్తెలు నవ్విరి చిన్నపోవఁగన్. ౧౪౭.

ఉ. ప్రౌఢయొకర్తు పువ్వుఁబోదఁ జొచ్చి సుధారస ముప్పతిల్ల మా
టాడినఁ దోడనాడుశుక మంచుఁ దటుక్కునఁ జేతఁబట్టి ము
ద్దాడుచు నున్న దల్లదె నిజాధరబింబము నే తదాస్యమున్
జూడుఁడు వానిఁ దేర్పఁ డని చూపుచు నుండు తెఱంగు దోఁపఁగన్. ౧౪౮.

రగడ. పట్టుపట్టుమని పడఁతుక చంగన। నెట్టుదాటె నే యిది పెలుచం గన
నలిపివైవకే నవకలికావలి। యలినీలాలక యది మాకావలి
పొదఁ బిక మున్నది వో మున్నాడకు। నది బెదరించిన నటు నన్నాడకు
పొగడబ్రాఁతియే పోనేలే వడి। నిగురుబోఁడికా నెంతయు లేవడి
చిలుకుఁ దేనియలఁ జీరకు నేలకు। నలవిగా దది దురాశల నేలకు
మలరుదండకై హారము నమ్మకు।కలికియీడు సూ కల్లరి నమ్మకు
అందనివిరులకు నాఁటిడిఁ బాఱకు। విందు రమ్మనిన పీడం బాఱకు
పఱ పగుమొగ్గలఁ బదముల కూనకు। మెఱుపగుదండకె యీలతకూనకు

-యుగ్గలకై యెక్కుడు తీవల। చెలి యున్నది విరిదేమం తీవల
నింతివల్లికై యింతటిమానిసి। యింతచేసెంబో నిత్తటి మానిసి
పువ్వులగోల గొని పొలంతుక చివ్వకు। మెవ్వ రేగిరే యిప్పుడు చివ్వకు
తప్పదు మొదలనె తగ వనువారము। చెప్పిన నిదిగో చెలి పగవారము
బాల చేత నీఫలములు రాలవు। కూలంగం ద్రోచుటకొంటకై రాలవు
తలిరుబోండి నీతలంపునం గన్నెర। వలదు తేనెలకు వంచకు గన్నెర
సాదులేమతో జవ్వని వావిరి। వాదు లేల యీవనిం గఱవా విరి
పొలయవేసితే పువ్వుల వాటులు। నెలంత మెచ్చి తవి నీ కలవాటులు
గేలి చేసె నీగేదంగి క్రొవ్విరి। బాల చీర కాపడంతులు క్రొవ్విరి
యిగురుబంతికై యీనవలా కట। జగడమాడెనే సతి మేలాకట
తేంటి దాంటుజిగి తేరెదు వేనలి। యేటికి ముడి చెదవే యిట వేనలి
విరులు చాలునా వేసర నేటికి। మరలి రారుగా మగువలు నేటికి
నని తమతమలో నతివలు గెరలుచు। నునుబలుకులలచే నున్నతిం గెరలుచు.

క. చెలులార చూడుం డిదిగో। జలకేళికి మనలం గూర్చి సరసులు పనుపన్
చలిగాలికాముకాలరి। కలితాంభోజాతపత్రికలు గొనివచ్చెన్. ౧౫౦.

క. రా రండు రండు సలిలవి। హారమునకుం బోదమని లతాంగులు మిహికా
సారము నెనసెదుమిహికా। సారముం జేరంగం జనిరి సారస్యమునన్. ౧౫౧.

సీ. వనజవాసకుం దండ్రి పనిచినముత్యంపుసగముచాడ్పున నంచచాలు మెఱయ
జలదేవతాపుత్రికలు దాల్ప నిచ్చినగిలుకలక్రియను జెందొవలు దనరం
గాసారపతిభుజాంగదవజ్రదీప్తులసరణి నూర్ముల బేడిసలు నటింప
సమధికసౌరభ్యసంపదం గాపాడునారెకులనంగ భృంగాళి దిరుగం
బత్రఫలపుష్పకిసలయభాగ్యరేఖ। నిండి పొంపిరి వోవుచు నీడ చూచు
పగిదిం దీరతరుశ్రేణి ప్రతిఫలింపం। బొలంతుకలు చూచి తమలోనం బొగడిపొగడి.

క. ఎలదీవలపైం గలయం। గలసినచంద్రాతపంబుపోలిక జిలుంగుల్
వలువలు గట్టిరి పట్టికి। పొలంతులు నెలవంకపసిండిబుట్టుబొమ్మల్. ౧౫౩.

వ. అటులు జలకేళీసన్నాహంబునం గన్నియలు పోయి సరోవరావగాహంబుగావించి.

ఉ. చిల్లులచిల్కులం జిలికి చిల్కులకొల్కులు చల్లులాడ సం
పల్లలితాంగి చూచి కడు పైకొనువేడుక వారిపూరముల్
చల్లెం దదంగనాంగలతలన్ నినుపార ననంగ నప్పు డు
త్ఫుల్లపయోరుహాంతరమధూళం జివుక్కునం జిమ్మెం దెమ్మెరల్. ౧౫౪.

క. లలనాసౌభాగ్యము గని । జలదేవత లళినినాదసన్నుతు లెసఁగన్
దలలూఁచినగతిఁ బంకజ । ములు యాతాయాతపాతముల నటియించెన్. ౧౫౬.

గీ. పదువు రొక్కటియై యొక్కపడఁతిఁ దఱుమ। నిలువుటీఁతలఁబో దానినీలవేణి
తోఁచెహిమకోచి పెక్కుమూర్తులు ధరించి। రాఁ దలంకుచుఁ బాఱెడిగ్రాహు వనఁగ.

క. పడఁతులకన్నులఁ గనుఁగొని । యడియాసలఁ బోవుఁ దల్లులని శఫరంబుల్
నిడుదలా యటువలె నవి కడు।వెడఁదలా జడమతుల కావివేకము గలదే. ౧౫౮.

క. ఎఱింగింపకున్న సతులని । తెలియంగారాదు నాచుఁదీఁగెలు జడలున్
జలరుహములు మొగములు నళి । కలభంబులుఁ జూపుచాలుఁ గత్తరఁ గలియన్.

మత్తకోకిల. ఓల వెట్టుచుఁ దోలిపెట్టుచు నొండొరుల్ గనుబ్రామి పూ
ధూళిఁ గప్పుచుఁ గేలు ద్రిప్పుచు దొడ్డక్రొవ్విరిబంతులన్
వాలి రువ్వుచు లీల నవ్వుచు వారివారికి వారిలోఁ
గేలిఁ దేలుచుఁ జాలఁ ద్రేలుచుఁ గేకసల్ వడిఁగొట్టుచున్. ౧౬౦.

మ. తరుణీ వక్త్రవిశేషసౌరభము లుద్యల్లీలతోఁ గ్రోలి వా
నిరుచింబోలమి రోఁత పుట్టి యట హాంతిం జేసెనాఁ జూచితే
చరదిందిందిర మర్త్యమాంశుపటలీసంతప్తపంకేరుహాం
తరసంజాతమధూళి ముక్కు చురుకన్నన్ వెళ్ళఁగ్రాసెం జెలీ. ౧౬౧.

ఉ. చంచలనేత్ర యీకలికిజాడలు ప్రోడలయందుఁ గాన మొ
క్కించుక గానలేక మొగ మెత్తి కనుంగవ నవ్వదేర రో
మాంచసమంచితాంగ యయి యల్లదె కన్గొనఁ జాల దొక్కరా
యంచ యహో వెసం దనకులాంగన చెంగట రెక్కలార్పఁగన్. ౧౬౨.

గీ. అని వినోదంబు లాడుచు నబ్జముఖులు । గరఁగిపోయినపూఁతలఁ గన్నుఁగొనల
బెరయుకెంపులఁ దత్సరోవరసమగ్ర । రతివిహారవిరామసంగతుల మెఱసి. ౧౬౩.

ఉ. గట్టున కేగుదెంచి తొలుకారుమెఱుంగులఁ బోలునంగనల్
గట్టిరి చంద్రకావు లెసఁగన్ దనువల్లు లిగిర్చెనోయనన్
బెట్టిరి రత్నహారములు పేశలకాంతిగుళుచ్ఛవైఖరిన్
బట్టిరి కేలిపద్మములు పంకజసద్మకు నీడు జోడనన్. ౧౬౪.

క. జలగుర్గసలి హారిమ । ధ్యలు గొని తమయంగబలము నందుంచి రనన్
కలఁకం దొఱంగి యెప్పటి । వలెఁ జక్రసరోజశఫరపంక్తులు వెలసెన్. ౧౬౫.

క. అలకాళి ముఖాబ్జప్రతి। ఫలనావరణాదికాంతిపటలంబులు ద
ల్లలనాసంగతిఁ బాయక కొలఁకులు వెనువెంటవచ్చుకొమరు ఘటించెన్. ౧౬౬.

శా. ప్రస్ఫూర్త్యుల్బణబుద్ధివైభవ సమస్తద్వీపవిన్యస్తరా
జ్యస్ఫూర్తిప్రాపితభాగధేయధనశౌర్యోదగ్రజన్యాగ్రసం
ద్రస్ఫూర్త్యామోదపురస్సరఃకమలదుగ్ధాపత్యదైత్యద్విప
ద్విస్ఫూర్త్యాస్థాపితవైరివీర త్రిజగద్రాజద్యశోమండలా. ౧౨౫.

క. సాగరకన్యాచంక్రమ। ణాగతపాదారవిందయావకశుభదృ
గ్రాగసలక్షణలక్షిత। భాగవతవిధేయ దానపదరాధేయా. ౧౨౬.

సుగంధి. పారదప్రభావిభాసిభవ్యకీర్తివాహినీ
పూర దానధూతదివ్యభూజరత్నకామధు
గ్వార యాఱువేలవంశవార్ధిపూర్ణచంద్రమా
సారబుద్ధిజాలనీతశత్రుభూమిభృద్రమా. ౧౨౭.

గద్య. ఇది శ్రీమదఘోరశివాచార్యగురుకరుణావిశేషలబ్ధసారస్వతమాదయామాత్యపుత్త్రమల్లయనామధేయప్రణీతంబయిన రాజశేఖరచరిత్రంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

క. శ్రీచక్రచారుకుచయుగ । సూచకగాఢోపగూహసూచితపులక
ప్రాచుర్యతత్త్వతత్పర । యాచకసంస్తుత్య మంత్రియప్పామాత్యా. ౧.

వ. అవధరింపుము. ౨.

క. అన్నఁదదీయోక్తులకున్ । మన్నన గాంచిల్క పల్కె మహిపతితో న
క్కన్నియ తెఱఁగంతయు నే । విన్నప మొనరింతు నే వివేకనిధానా. ౩.

చ. అగు నగు నయ్య యచ్చెలియ యట్టిద యెంత నుతింప నంతకున్
దగుఁ దగు మర్త్యలోకవనితాజనతావినుతాంగి యానన
ద్విగుణితచంద్రమండల తదీయనిశాతకటాక్షపాతముల్
తగిలిన మారుఁ డెవ్వరి హళాహళి సేయఁడు వాఁడితూపులన్. ౪.

ఉ. ఆలతకూన యాకలికి యాయెలజవ్వని యామిటారి యా
లోలకురంగశాబకవిలోచన యాకలకంఠకంఠి యా
బాలరసాలమంజరి నృపాలకవంశవతంస రూప పాం-
చాల వయోవిశేషగుణసంపద నీక తగుం దలంపఁగన్. ౫.

గీ. అవధరింపుము పంచబాణావతార । తారతారకహారమందారకీర్తి
కీర్తిపాలకుం డనుమహీభర్త యేలు । నరుణపుర మన నొక్కపురము వెలయు. ౬.

సీ. భువనత్రయభ్రాజిపురరాజితిలకట్టు కైటభారివధూటియాటపట్టు
వేదాదివిద్యలు విశ్రమించినతావు విబుధకోటులపాలివేల్పుటావు
పోటుగంటులు దాటిపోవుశూరులయిక్క మదవద్విరోధుల కెదురచుక్క
నవనవాకృతి నొప్పునవలాలగమిటెంకి వాసనాగరిమ జవ్వాదివంకి
పరిసరోద్యానవాటికాంతరసరస్స । రందరసపూరసంతతమండితంబు
పరిఖ యున్నతసౌభాగ్యభాగ్యమహిమఁ । బాలమున్నీటిచుట్ట మప్పట్టణంబు. ౭.

క. అందు ముకుందుఁ డనంగ ము । కుందనిభుం డొక్కవిప్రకుంజరుఁడు గలం
డిందుకళామృతశీతల । సందీపితహృదయుఁ డతఁడు సౌజన్యనిధీ. ౮.

మ. అఖిలామ్నాయములుం బఠించి బహుశాస్త్రాలోచనల్ చేసి బు
ద్ధిఖనీన్నోన్నతిఁ జిత్తదుర్మదహయోద్రేకంబు వారించి చి

క. [illegible] లపుడు వనమదకుంజరము లనంగ నెఱసి కోలకోలరాఁ ద
న్మంజీరపుంజమంజుల। సంజాతరవంబు చెవులచవులు ఘటింపన్. ౧౬౭.

క. చూతమది యేమిక్రొత్తయొ। కోతా మిట యువతిసమితికోలాహలముల్
తోతెంచె నంచు భూపతి। చూతలతాగృహము వెడలి చూడంజూడన్. ౧౬౮.

సీ. అడుగుఁదామరదోయిఁ దొడివినబంగారురవలపావల ముద్దురవము గులుకఁ
గొనబుగా నెఱికిఁ గట్టినక్రొత్తచెంగావిచేలపయ్యెదకొంగు తూలియాడ
నతనుగద్దియయుద్దియనఁగాంచుపిఱుఁదుచెంగటఁ గాంచికాదామకంబు మెఱయఁ
గలికిజక్కవపిట్టకవ బిట్టు వాలించుగురుకుచంబుల సరుల్ గునిసియాడ
దంతకురువిందకాంతిబిత్తరము చిమ్మ। సరససల్లాపగోష్ఠి నచ్చపలనయన
యల్లనల్లన రాఁ జూచె నవనివిభుఁడు। వేడ్కమున్నీరు పెల్లుబ్బి వెల్లిగొనఁగ. ౧౬౯.

శా. ఆపుంస్కోకిలవాణి యాజలధికన్యారత్నసౌందర్యరే
ఖాపాణింధమమూర్తి యాత్రిజగతీకాంతావతంసంబు కే
లీపద్మాకరవాంఛ దీఱ దనఁగా లీలావతిన్ నిద్దపున్
జూపున్ గెల్వ వసంత మాడె మహీభృచ్చూడావతంసంబుపైన్. ౧౭౦.

ఉ. మచ్చరికించి మారుఁడు కుమారునిబాణవిశేషవిద్యలన్
మెచ్చక బాహుగర్వము మించి సముంచితచాతురీగతిన్
గుచ్చుకపాఱ నేసెఁ బువుగోలఁ గుభృత్తిలకంబు నట్టె చం
చచ్చపలాంగి నొక్కమొగి శంబరవైరి నుతింపఁజెల్లదే. ౧౭౧.

ఉ. అక్కలకంఠి నప్పుడు వయస్యలు గన్గొని యెంతవెఱ్ఱివే
యక్కట నీ వొకానొకధరాధిపనందనుఁగాఁ దలంచి పెం
పెక్కినకూర్మిఁ జూడ కొరుఁ డెవ్వఁడు నేఁ డిట కేలవచ్చు న
మ్మక్క వనీవిహారమునకై చనుదెంచినపంచబాణుఁడే. ౧౭౨.

క. అనిపలికి చెలువ చూపొక। యనువున మరలించి మగిడి రప్పుడు విభుఁడున్
మనమునఁబెనఁగొనుమమతన్। జనియెను శుక మున్న పువ్వుఁజప్పరమునకున్

శా. ఆహా నేఁ డొకక్రొత్త వింటె శుకలోకాధ్యక్ష యే నీలతా
గేహం బింతకుమున్న గా వెడలి వీక్షింపన్ మనోజాశుగ
వ్యూహప్రక్రియఁ జూపుచా లడర విద్యుద్వల్లరీపంక్తితో
బాహాబాహిఁ బెనంగు మేనిజిగిజొంపం బింపు గల్పింపఁగన్, ౧౭౪.

ఉ. పుత్తడిబొమ్మయో చిలుకబోదయొ కెంజిగురాకుగుత్తియో
ముత్తెపుఁగోవయో మదనమోహనబాణమొ నా వనీవిహా
రాత్తమతిన్ సఖీజనసహస్రము గొల్వఁగ వచ్చిపోయె నేఁ
డిత్తఱి నొక్కబిత్తరి యహీనవచోరచనావిశారదా. ౧౭౫.

ఉ. ప్రన్ననిపాదముల్ చిలుకవారినఁగందెడు మేనుదీఁగెయున్
వెన్నెలవాలుచెమ్మెగము నిద్దపుముద్దుమెఱుంగుఁజెక్కులున్
గ్రొన్నెలవంటినెన్నుదురుఁ గోమలబాహుమృణాలయుగ్మమున్
గన్నులఁ గట్టినట్లు పొడగానఁగ నయ్యెడు నాకు నెచ్చెలీ. ౧౭౬.

గీ. అల్లనల్లన సతి నడయాడె నేని । గలికిపలుకుల వాల్గంటి పలికె నేని
యంచలంచల వచ్చు రాయంచకదుపు । కూడ నేతెంచుఁ గీరంపుఁగొదమపదుపు.

శా. కేలం దామరక్రొవ్విరిన్ బిరబిరన్ గేలీగతిం ద్రిప్పుచున్
వాలారుంగొనగోళ్ల ఘర్మకణికావ్రాతంబు పో మీటుచున్
గ్రాలుంగన్నుల ముద్దులేనగ విగుర్పన్ జెప్ప లల్లార్చ క
వ్వాలుంగంటి నను గనుంగొనినభావం బెన్నఁడుం బాయు నే. ౧౭౭.

క. ఆమగువమోముతోడను । నేమిటనో హెచ్చిరిల్లి హిమకరుఁ డొకనాఁ
డేమో పోలునఁట యిఁకం । దామర తాఁ బోలుదు నన దైవము నగదే. ౧౭౮.

గీ. సవిధతరుజాలపుష్పగుచ్ఛములఁ జూచి। యువిదచనుదోయి రోసి పై నుమిసె ననఁగ
ధగధగాయితనిర్మలతారహార । వల్లికాకాంతిపుంజంబు వెల్లు డాసె. ౧౮౦.

క. నునుగాలి సోఁకి నంతనె । తునిఁగెడు నెన్నడుము చేసి తోరపుఁజన్నుల్
వజనభవుఁ డిట్లుసేయునె । కనికర మొకయింతయేనిఁ గలుగదు సుమ్మీ. ౧౮౧

క. పొలసిన యంతటిలో నా । తలఁపుంబూఁదేనె యాసుదతిచెలిచూపున్
వలికరువలి కొనిపోయెను । నెలకొనుతమకమున నెట్లు నిలుతుం జెపుమా. ౧౮౨.

క. శుకకులపంకజసంభవ । సకలపురాణేతిహాససచాతుర్యకళా
ప్రకటనకుతుకాపాదివి । త్రికాలవేదివి భవన్మతికి నెన గలదే. ౧౮౩.

క. వలరాయని దేవియొకో । పలుకుందొయ్యలియొ కాక బలరిపుసతియో
జలకేళి కిపుడు వచ్చిన యలికుంతలతెఱఁగు చెప్పు మని యడుగుటయున్. ౧౮౪.

త్సుఖకేళీపరతంత్రుఁడై గుణగరిష్ఠుండై సదాచారమా
ర్గఖురీణశ్రముఁడై యశేషబుధలోకఖ్యాతిఁ గాంచె న్మహిన్. ౯.

సీ. గ్రాసంబునకుఁ జాలఁగాఁబండు సస్యముల్ మొదవులు పది యైదు పిదుకు నింట
విడిముడి దప్పుగా దడిగిన లేదుపా మ్మనలేఁడు సద్వ్యయ మాచరించుఁ
గలిమిని విఱ్ఱవీఁగఁడు లేమిఁ గుందఁడు కలపాటి దినములు గడపి పుచ్చు
దుర్దానములు గొనుత్రోవను బో నొల్లఁ డాసపాతకుఁడు గాఁ డీసులేఁడు
మఱచి తప్పియు నొరులకు మనసురాని। పరుషభాషణ లెందైనఁ బలికి యెఱుఁగఁ
డఖిలజీవదయాపరుఁడై తనర్చుఁ। బరమసాత్త్వికబుద్ధిఁ దద్బ్రాహ్మణుండు. ౧౦.

మ. సరసాహారము లింటఁ బెట్టి బహుశిష్యశ్రేణికిం దెల్పు శా
స్త్రరహస్యస్థితి చెప్పు నధ్యయనసంధ్యల్ హవ్యకవ్యంబులన్
సురకోటిం బితృకోటి నేమఱక ప్రోచున్ విప్రవర్గంబులో
సరిలే రెచ్చట నమ్మహాత్మకునకున్ సౌజన్యభవ్యోన్నతిన్. ౧

క. హింస దెసఁ బోక నరులప్ర। శంసకు మది దెరలిపడక సజ్జనముకులో
త్తంసుఁ డన నతఁడు చేసెన్। సంసారము రీతిగాఁ బ్రజ ల్గొనియాడన్. ౧

క. పొరుగింటివిప్రముఖ్యుం। డరుణుం డన నొక్కఁ డతనియట్లన విద్యా
పరిణతుఁ డయ్యును జన్మాం।తరవాసనకతన లేమిఁ దద్దయుఁ బొగులున్. ౧౩.

మ. కులనిర్మూలనకారణంబు ప్రతిభాకుట్టాక ముద్వేగకో
పలతాదోహద మాజవంజవసుఖప్రత్యూహ మాత్మవ్యథా
జ్వలనజ్వాలిక కామినీనయనవీక్షాపాతసంరోధి ని
త్యలఘుత్వాశ్రయభూమి లేమి యది యూహా యేమి గావింపదే. ౧౪.

గీ. పలుచగాఁజూచు నెంతయు బంధుసమితి।పిలువఁ బిలువంగఁ బలుకరు బిడ్డ లైన
నచ్చు కెక్కదుమాట గారాపుసతియు। లెక్కసేయదు లేమి తూలించె నేని ౧౫.

గీ. కష్టదారిద్ర్యదోషంబుకతనఁ గాదె। ప్రాభవము దక్కి మును ఋతుపర్ణవిభుని
వంటవాఁ డయి కొల్చెను వైరసేని। వాసి చెఱుపదె యెంతటివారి నైన. ౧౬.

గీ. అట్లు దారిద్ర్యదోషసంప్రాప్తుఁ డయ్యుఁ। జిత్తవీధి నొకింతయుఁ జింత లేక
నియమపరత నిజాచారనిరతుఁ డగుచు।నడవఁ దత్కాంత మది నొక్కనాఁడువిసివి.

క. పెనిమిటి యనక్షరాస్యుఁడు। ననభిజ్ఞుఁడు నైన దైవమా యని మదిలో
వనరుచు లేమిం బడఁదగు।నినుఁ జెందియు నాకు నింత నెవ్వగ యగునే. ౧౮.

క. మండఁ జఠరాగ్నిఁ దనయులు। చండత మంగలము వంటిసంసారము నిం
కొండుగతి లేదు దినదిన। గండం బేరీతి నడపఁగాఁదగు ననఘా. ౧౯.

సీ. చదివినారలు పెక్కుసంధలఁ గించిత్తుఁ దప్పకయుండ వేదత్రయంబు
పఠియించినారలు ప్రతిభాసమున్నిద్రసౌష్ఠవంబున మూలశాస్త్రవితతి
శోధించినారలు శుద్ధమతిస్ఫూర్తి నఖిలపురాణేతిహాససమితి
చూచినారలు బుధస్తోమంబు గొనియాడఁ గావ్యనాటకముఖగ్రంథసీమ
యేమిచెప్పెదు దాన మీరిడక లేవు। సకలవిద్యలు భూసురసమితి కెల్ల
నజున కైనవత్తు రన్నింట నకట మీర। లలముకుందునికన్న నేవెలితి చెపుఁడు.

క. ఆతనినడవడి చూడరు। గా తామరతంప రగుచు గాదెలఁ గొలుచున్
జేత విడిముడియు బహుగో। వ్రాతంబును గల్గి రాజువడువున నుండున్ ౨౧.

క. పూచినతంగేడుగతి వి। ద్యాచతురుం డతనిసోమిదమ్మ పౌరువునన్
వాచాలరత్నకంకణ। సూచితవిభవమున మెఱయఁ జూడంగల నే. ౨౨

అనిన నతం డిట్లనియె. ౨౩.

కలమునఁబడునో బహువి। ద్యలఁబడునో బుద్ధిఁబడునో తరుణీ యేలా
వలవనిదురాశ లెందుం। గలుగదుపో బ్రతుకు పూర్వకర్మము దక్కన్. ౨౪

క. ఎరికె బుద్ధిబలంబులు। కారణములు గావు సువ్వె కలరె ధరిత్రిన్
నేరిచిబ్రతికినవారలు। నేరక చెడ్డట్టివారు నీరజనేత్రా. ౨౫.

ఉ. నూదిపిఱింది దార మయి చొచ్చినచోటులు చొచ్చి యేరికిం
గా దనరాదు పూర్వకృతకర్మఫలం బటుగాన నేల ని
ర్వేదనఁ బొందె దిప్పు డలివేణి తపం బొనరించి యేను ల
క్ష్మీదయితప్రసాదమునఁ జెందెదఁ దావకచించితార్థముల్. ౨౬.

సీ. జగదభినిర్మాణచాతుర్యవిఖ్యాతి మెచ్చి ధాతకు నెవ్వ రిచ్చినారు
స్వర్లోకపాలనసౌభాగ్యగరిమంబు మెచ్చి యింద్రున కెవ్వ రిచ్చినారు
దృగ్విధాగోచరదివ్యతేజస్ఫూర్తి మెచ్చి భానున కెవ్వ రిచ్చినారు
సకలక్ష్మాధృతక్షమసత్వసంపత్తి మెచ్చి శేషున కెవ్వ రిచ్చినారు
విష్ణుకరుణావిశేషంబు విశ్వమునకుఁ। గారణము గాక మఱి యేదికలదు దిక్కు
కాన నరలేనిభ నోకంబుకంఠి। మనలఁ గొల్చిన మనువఁడే మదనగురుఁడు. ౨౭.

మ. తరుణీరత్నము లేమిదొడ్డు మదమాద్యద్దంతియూథంబులే
యరు దత్యున్నతభోగభాగ్యవిభవవ్యాపార మేలెక్క సా
గరసంవేల్లితవిశ్వభూభువనరక్షాశక్తి యేబ్రాఁతి శ్రీ
హరిసేవాపరు లైనపుణ్యులకుఁ గాంతా యేల చింతిల్లఁగన్. ౨౮.

మహాస్రగ్ధర. కొలుతుం దేవాదిదేవుఁ గువలయసుషమాగుచ్ఛసచ్ఛాయకాయుఁ
గలశాంభోరాశికన్యాకచభరవిచరత్క్రమహస్తారవిందుఁ
బలివిధ్వంసిం దపస్విప్రకరసుఖకరప్రౌఢకారుణ్యలోలుఁ
జలశాయిం జక్రపాణిఁ జగదవనపరుఁ జంభసంభేదివంద్యుఁ. ౨౯.

వ. అని వితర్కించి. ౩౦.

క. విమలాచారుం డతిరతి । శమయుతుఁ డయి తపము సలుపఁ జనియెఁ లక్ష్మీ
రమణాధీనమనోగతి । యమరాడనుజన్మ యైన యమునానదికిఁ. ౩౧.

క. అన్నదిపావనగుణసం । పన్నత నుతియింపఁగలఁడె పన్నగపతియుఁ
మిన్నక యన్నదిమునిఁగిన । యన్నరుఁ డమ్మరునితండ్రి యనఁదగుఁ బేరిమన్. ౩౨.

మ. జటిసంఘాతసమీపసంఘటితరజ్యద్వాలుకాలింగసం
స్ఫుటముల్ జన్మపరంపరాఘలతికామూలచ్ఛిదాపాదనో
ద్భటముల్ ముక్తివధూకుచాగ్రపటముల్ భాస్వత్తనూసంభవా
తటముల్ వానికడ న్వసించునరుచెంతం జేర వేచింతలుఁ. ౩౩.

ఉ. దీపితభక్తి నన్నది నుతించుమహాత్ములఁ జూతు రేని మీ
కాపని గాదు దైత్యకులఘస్మరశాతకఠోరచక్రధా
రాపటుపాతవేగమున వ్రయ్యలగుం దల లంచు బుద్ధిగా
నాపితృభర్త చెప్పనఁట యాత్మ భయంకరకింకరాళికిన్. ౩౪.

మ. మగఁ డెవ్వారలఁ బ్రోచువారు సతికిన్ మాన్యుల్ గదా యంచు లో
నగముల్ వారిధిమాడ్కిఁ దాఁచె ననఁగా నైదాఘవేళాతప
ద్విగుణీభూతతనూవిదాహ మడఁపన్ వేవచ్చి తత్కూలముల్
డిగి లీల న్విహరించుఁ దీరవనవాటిన్ దంతిసంతానముల్. ౩౫.

వ. అట్టు సకలగుణతరంగిత యగునత్తరంగిణిం గనుంగొని యవ్విప్రపుంగవుండు పుల
కితాంతరంగుం డగుచు నిట్లనియె. ౩౬.

క. ముల్లోకముఁ బావనసం । పల్లీలల మనుచునట్టి మహిమలు గాంగా
కల్లోలినికిం గలుగుట । తల్లీ కాళింది నీకతంబునఁ గాదే. ౩౭.

శా. సారాచారులశేషభూభువనరక్షాదక్షులజ్ఞాననా
మారాకారులశేషభవ్యసుషమామార్తాండులర్థార్థిమం
దారుల్ తొంటిభవంబునన్ శమసముద్యచ్చిత్తులై వచ్చి నీ
వారిం గ్రుంకినవారివారలఁట కో వార్ధిప్రియంభావుకా. ౩౮.

శా. రేవు ల్దామరచూలిచందమున సంక్రీడించి మధ్యాహ్నవే
ళాపూర్తిం గనకావనీధరధనుర్గాలిత్యము ల్బాపి తా
మాపు ల్మాధవలీలల న్వేలయు నమ్మార్తాండుఁ డోయమ్మ ని
న్నే పుణ్యంబునఁ గాంచెనో యతని పెంపిం. కేమనం బావనీ. ౩౯.

లయగ్రాహి.

జాలుకొనిమించు నెఱడాలుగలజాతిహరినీలముల నేలుకొనఁజాలెడుభవత్క
ల్లోలములు భక్తజనలోలములు పాపవనకీలములు మోక్షపదమూలములు తత్త
ద్బాలిశజనప్రకరఫాలతలపద్మజసమాలిఖితదుష్టలిపితూలపటలీవా
తూలములు పుణ్యగుణశీలములు సంస్తవనకేళిపరతంత్రములు లీల నుతియింపన్. ౪౦.

వ. ఇట్లు బహువిధంబుల నమ్మహానది నభినందించి కృతస్నానుండై సమాకుంచితపంచేం
ద్రియుం డగుచుఁ బంచాగ్నిమధ్యంబున నిలిచి హరినిగుఱించి తపం బాచరించుతఱి
నొక్కనాఁడు. ౪౧.

సీ. పుష్పవతీనామపుటభేదనం బేలునందకాఖ్యానగంధర్వనృపతి
గారాపుఁగూఁతురు కాముని రాచిల్క లత యనుపేరిబాలయు మహేంద్ర
నగరాధినాయకుం డగుచిత్రహాహానాహ్వయమునఁ బరఁగెడుయక్షభర్త
కనుంగుఁదనూభవ కనకమంజరి యనుకన్నియ జలకేళికాకుతూహ
లమున యమునానదీతీరలలితఫలిత । కాననాంతరసీమకుఁ గదలిపోయి
కాంత లిద్దఱు నచ్చటఁ గలసి మెలసి । సంభ్రమంబునఁ బుష్పాపచయ మొనర్చి.

గీ. వార లిరువురు నవ్వుచు వచ్చి చెంతఁ । జిగురుటాకులమఱువునఁ దగిలియున్న
యొక్కమంజరిఁ జూచి యొండొరులఁ గడవఁ । బాఱి యౌవనగర్వసంపదలకతన.

క. ఇవ్విరి నాయది యనఁగా । నవ్వలియది తనదియనఁగ నదిహేతువుగాఁ
గ్రొవ్విరికొఱకై యుద్ధము । జవ్వనులకు మాటమాట జగడం బగుటన్. ౪౪.

క. తొలఁ తొలఁగు తొలఁగు మనుచుం । దల తల తల మనుచు వట్టిదంటతనంబుల్
వలదు వల దనుచుఁబల్కఁగఁ । గలకంఠుల కపుడు మిగులఁ గలహము ముదురన్.

ఉ. కొప్పులు వీడఁగా బిగువుగుబ్బలు పల్లఁ జాఱఁ బయ్యెదల్
గప్పుచు రత్నకంకణఝుళంఝుళనాదము మించ హస్తముల్
ద్రిప్పుచుఁ గొనుదీఁగెలు చలింపఁగ వే చని తోడివారితోఁ
జెప్పుచు నద్దిరా యనుచుఁ జిట్టలు మీటుచు సందడింపుచున్. ౪౬.

క. అయ్యిరువురిలో లతయను । తొయ్యలి కప్పువ్వుగుత్తి దొరకినకతనన్
గయ్యమునకుఁ గాల్ద్రివ్వుచు । గయ్యాళితనంబు మీఱఁగా నిట్లనియెన్. ౪౭.

లాంఛనముకొఱకు మనము విగ్రహాదులఁ బూజించినను, పరమాత్ముని సేవనమును
మొదలు పెట్టితిమేని, కాలక్రమమున నీదేవాలయములే మనయుపాసనామందిరము
లయి, ప్రస్తుతమం దున్నవిగ్రహములు వానివానిభూతములలో సమ్మేళనము కాఁ
గలవు. ఇట్టియుపాసనమును నెలకొల్పుటకే రామమోహనరాయలు, వివేకము గల
కొందఱిని పోగు చేసి, బ్రహ్మసమాజమును స్థాపించెను. క్రొత్తసిద్ధాంతముల కల్పించి,
నూత్నమతమును స్థాపింపవలెనని గాని, మహమ్మదు, క్రైస్తు, బుద్ధుఁడు, రామా
నుజుఁడు, మధ్వుఁడు, చైతన్యుఁడు లోనగువారివలె తనపేరిట రామమోహనరాయ
మత మని యొకటి భరతఖండమున నుండవలెనని గాని, ఆతఁ డెప్పుడు కలలోనైనఁ
దలఁచలేదు. గ్రంథస్థధర్మములకు, ఆచారమునకు, వ్యత్యాస మలంఘ్యముగ నుండుటఁ
జేసి, వానిసమీకరణముఁ జేసి, అద్వితీయబ్రహ్మమును హస్తములచేఁగాక, మనఃపూర్వక
ముగను, బాహ్యపదార్థసమర్పణముచేఁ గాక, యాత్మనివేదనమువలనను, పూజించు
విధానమును బోధించి, ఆర్షమతము నుద్ధరించెను. దీనిలో క్రైస్తవమతధర్మావలంబ
నము లేశము లేదు. అమూల్యము లగుతమమతగ్రంథపఠనముచే మాధుర్యమును, వదల్చు
కొని, స్వేచ్ఛావిహారులై యుండులాగున స్త్రీపురుషుల నాతఁడు పురికొల్పెను. ఇదియే
బ్రహ్మసమాజముయొక్క ముఖ్యోద్దేశము. మనయాత్మలు పావనములుగ నుండులాగునఁ
బ్రవర్తించుటయు, దానికి సాధనోపాయముగ జగదీశ్వరుని నిష్కల్మషహృదయము
తోఁ గొల్చుటయు కర్తవ్యము. దీనిమహత్వమును గ్రహించి జనులందరు సంచరించిరేని,
దేశ మప్పుడే దుర్గతినుండిపాసి, క్రైస్తవ మహమ్మదీయ మతస్థులవలె జాత్యభిమానులయి,
సర్వదా పొరుగువారికీడు నేకోరుచు, మనస్థిమితము లేక బాధపడరు. అప్పుడుభూ
లోకమే స్వర్గతుల్యముగ నుండకమానదు.

ఇఁక నీమతమునకు ప్రధానాంగములైన భక్తి, ధ్యాన, ప్రార్థనలనుగూర్చి సంగ్ర
హముగఁ దెల్పెదను. బహిరంగముగ కీర్తనలను బాడుచు, కన్నులుమూసి, గద్యరూపక
ముగ ప్రార్థించుట చూడఁగా పలువుర కీమతమున క్రైస్తవసంపర్క మున్నట్టు సందే
హము పుట్టక మానదు. కలకత్తాలో చిరకాలము నివసించి, మిషనేరీలతోఁ బ్రసంగములు
చేసి వారిమతగ్రంథ మగుబైబిలును, మాతృభాషయగుహీబ్రూలోఁ జదివి క్రైస్త
వుల కుటుంబప్రార్థనాదులఁ జూచియున్నవాఁ డగుటచేత రామమోహనరాయఁడు
దానియుపయోగమును గ్రహించెను. గుణచింతనముచేతను, నామసంకీర్తనము
వలనను, భగవంతుని మెప్పించి, యాతనిప్రేమను సంపాదించుకొనుటయే భక్తియొక్క
యుపయోగము. ధ్యానమువలన భగవంతు డంతస్స్థితుఁ డగును. ప్రార్థనవలన భగవ
దిచ్ఛకు బద్ధులమై యాతనికృపకు పాత్రుల మగుదుము. బ్రాహ్మ లగువారాచరించు

ధ్యానము వేదాంతప్రతిపాదిత మైనదే. దీనిసామ్యమును క్రైస్తవులెఱుఁగరు. భగవంతుఁడు ప్రతివారిహృదయమున నివసించి యున్నాఁడని క్రైస్తవులంగీకరించుచున్నను, వారి నడుమ రాయబారి యొకఁ డుండుటవలన, నాత్మగతుఁడై యున్నసర్వేశ్వరుని స్వాయముగ గ్రహింపవలె ననుప్రయత్నము వారియం దీసరికిలేదు. ఈధ్యానమువలన నీశ్వరునందు విశ్వాసము హెచ్చి, మనసు మాటిమాటికి కలఁతనొందక, కామాద్యరివర్గపీడితము గాక, భగవత్సాన్నిధ్యసుఖమునే సదా వాంఛించుచుండును. నిష్కల్మషహృదయముతో గుణానుకీర్తనము చేసితి మేని, మనకీశ్వరవిషయక గౌరవము, ప్రేమ, ఆనందము, నమ్రత, పవిత్రత లభ్య మగును. భక్తిప్రధాన మైనచైతన్యవైష్ణవమును చక్కగ శోధించినవాఁ డగుటచే నీధర్మమునుగూడ, నాతఁడును దేవేంద్రనాథ ఠాకురుకేశవచంద్రసేనులును, సాధారణబ్రహ్మసమాజికులును ప్రధానాంగముగ నెంచిరి. సత్యం జ్ఞాన మనంతంబ్రహ్మ।ఆనందరూప మమృతం యద్విభాతి।శాంతం శివ మద్వైతం। శుద్ధ మపాపవిద్ధం॥ అను వేదాంతవాక్యములచేతను, ,,శ్రవణం కీర్తనం విష్ణో స్మరణం పాదసేవనం। అర్చనం వందనం దాస్యం సఖ్యం ఆత్మనివేదనం" లోనగు వైష్ణవసిద్ధాంతమువలనను, హిందూమతధర్మముల పరిత్యజించుట సమాజికుల యభిప్రాయము గాదని స్పష్టమగును. ఇఁక మూడవదియగుప్రార్థన తదంగములగు అనుతాపము నీతి ప్రవర్తనప్రయత్నము క్రైస్తవమత సంబంధములేయని యొప్పుకొన వలెను. కేవల వేదాంత గ్రంథములలో ప్రార్థనావిధానమే లేదు. ధ్యానవిషయము పూర్ణముగ నిర్వచింపఁబడి యున్నను నీతిబోధకమత మందుఁ గానరాదు. ధ్యానసిద్ధికి మనఃపారిశుద్ధ్యమును విధించినను యైహిక సుఖజాలముపై విముఖతను బోధించినట్లే, దీని విషయమునను, నిర్ధారణముతో సరిపెట్టఁబడెను. కేవల వేదాంత సూత్రప్రతిపాదితమైన ధ్యానమువలనను, వైష్ణవ ధర్మమగు సంకీర్తనమువలనను మనదేశమునకు మేలు గలుగదు. వీని రెంటికిని ప్రార్థనను జత గూర్చినప్పుడే, జ్ఞానసంపన్నులైన మనపూర్వులనుండి లభించినయాస్తికమతమునకు మెఱుఁగు వచ్చును. కావున మనుష్యులకుఁ గల యన్యోన్యసంబంధములను, ప్రేమను, సంఘాభివృద్ధినిగోరి, యాత్మోజ్జీవనము గావింపఁ దలఁచిన ప్రార్థనను వదలఁజాలము. రామమోహనరాయలు, ఆతనివెనుకటివారు వీనినిమమ్మాటికి శిరసావహించి ధన్యులైరి. ముందుతరములవా రాచొప్పుననే నడచిన క్షేమకరముగ నుండును.

ఇట్టిసద్ధర్మముల బోధించుబ్రహ్మసమాజమత మేల నీ డెబ్బది యేడులలో నొక్కట దేశమందంతట వ్యాపించి వర్ధిల్ల దయ్యెనని మీలో కొందఱు శంకింపవచ్చును. అది మెల్ల మెల్లఁగఁ బ్రాకుచున్నదిగాని యొక్కట వ్యాపించనిమాట వాస్తవము. ఇది మేళ

తాళములతోను వాహనములతోను నూరేగుమత మైననూ, ప్రసాదములు, పులిహోరలు, కొబ్బెరకాయలు, అరటిపండ్లు యొడినిండ పడుదేవళము గల దైనను, పెండ్లికొడుకుల వలె పల్లకులలో నెక్కి యూరేగుమతగురువులు గల దైనను, చులుకనగ జనరంజకమై, శాఖోపశాఖలతో విస్తరిల్లియుండును. దేశమున ప్రవేశులుపారి యున్న ప్రజామాఢ్యమును వదల్చి వారికి సత్యజ్ఞానము నుదయింపఁ జేయఁబూనెనుగాని, కపటముతో మూఢులమరింతమూఢులఁ జేయుటకు, శ్రోత్రియాచారములను కర్మలను నెలకొల్పఁదలఁచిన, నిదివరకే సర్వజనాహ్లాదకరముగ నుండియుండును. బ్రహ్మసమాజికులు, రామమోహనరాయని సంకల్పముచొప్పున నీదేశీయులను దురాచారవిముక్తులనుగఁ జేయ నిశ్చయించుకొనిరి. భిక్షాటన ముత్తమవ్యాపార మని, కాషాయవస్త్రములఁ దాల్చిన సోమరిపోతులెల్ల పుణ్యపురుషులని, కపటనర్తనము భక్తికి నిదర్శనమని, మనుష్యకోటిని విడనాడి ఘాతుకమృగమువలె నొంటరిగనుండుట మోక్షసంపాదనమునకు సులభమార్గమని నమ్ముప్రజలలో, సంఘోపాసనమును, జాతిమతభేద నివారణమును, నీతిప్రవర్తమును బోధించుబ్రహ్మమతము సర్వత్రవ్యాపించుటకు కొన్ని శతాబ్దములు పట్టును.

మతసంస్కారణముతోడ సంఘసంస్కారణ మావశ్యకమని బోధించుటవలన కూడ బ్రహ్మసమాజము జనరంజకము గాకున్నది. కేవల దైవోపాసనమునే బోధించి, అతిబాల్యవివాహనివారణమును, స్త్రీవిద్యావ్యాప్తిని, విధవావివాహములను, సర్వమతసమత్వమును తలపెట్టకుండిన నెవ్వరికి కోపము రాకపోవును. బాలవితంతువు కాలమునంతను జపముక్రింద వినియోగించి, యావజ్జీవము బ్రహ్మచారిణిగా నుండవచ్చునన్నంగాని, అట్టిస్త్రీ కెవ్వతెకైన మార్గాంతరమును జూపినను, బ్రాహ్మణులయాధిక్యమున కేమాత్రము భంగముదెచ్చినను విచ్చుకత్తులతో బయలు దేరుదురు. ఇట్టివారితో పోరాడి నిర్వహించుకొనుచుండుటవలననే బ్రాహ్మలసంఖ్య స్వల్పముగనున్నది. అంతఃకలహములు, ఈర్ష్యలు, మత్సరములు, నాస్తికభావము, ధనకాంక్ష, లోనగువానికి దాసులై, బహుదేవతారాధనపరు లైనకోటానకోట్లహిందూప్రజలను, సముద్రములోని నీటిబొట్టులవలె నున్న బ్రాహ్మలేమిత్రిప్పఁగలరందురేమో? ప్రపంచము నంతను నించుమించుగ స్వాధీనపరచుకొని, పాలించుచున్నక్రైస్తవులమతము, తొలుత గాలిలీసముద్రతీరనివాసు లగుకొందరు పేదలభగవద్భక్తివలననే వర్ధిల్లినది. మతారంభదినములలోనే జనులు వేలకొలఁది వచ్చి కలియలేదు. సంఖ్యతో ప్రధానములేకుండ కొంచెముమందియైననుసరే, సత్కార్యధురీణత గల్గియుండిరేని, కొండలవంటియాపదలడ్డమైనను వాని నవలీలగ నివారింపఁ గల్గుదురు. మనోద్రఢిమ గల్గియుండుటవలననే గదా థెర్మాపోలీకనుమలో మూడువందల గ్రీకులు సాహసముతో నిలిచి, పారసీకపు

రాజగుగ్నర్జీసుని లక్షలకొలఁది సైన్యమును ననాయాసముగ నోడింపఁజాలిరి ? వారు కేవలశౌర్యవంతులే గాక, దేశమును కాపాడుటకు దీక్షవహించినసత్పురుషు లగుట చేత, కష్టములకు లెక్క సేయక తుద నెగ్గించిరి. సత్యప్రతిపాదనముకొఱకు శ్రమ పడువా రల్పసంఖ్యాకు లైనను, దరిద్రు లైనను, సామాన్యు లైనను, స్వార్థనాశన మునకు వెఱవ కుండిన తుదకు వారియుద్యమములు కొనసాగక మానవు.

సత్య మెప్పటి కైన జయము నొందకమానదు. కాని దానిని భగవంతుఁడు మన కప్పగించినందున దానినిక్రమముగ వర్ధిల్లఁజేయుటవిధి. మతమునం దైననుసరే వ్యవహారము నం దైననుసరే నీతిమంతుఁడై సత్యాభిలాషిగా నున్నవానికి దైవబలము తప్పక యుండును. మనలో ప్రముఖులు కొందర న్యవంచనము నే విద్యయట్లు నేర్చి అసత్యబలముచే వర్ధమాను లగుచున్నవారిసఖ్యమున మసలి, లోకుల భ్రమింపఁజేయుచు సత్యప్రతి పాదకులవలె నటించుచుండుటవలన వా రవలంబించుమతము వారికార్యములకు విరుద్ధమై నిందాస్పద మగుచున్నది. పరిశుద్ధాస్తికమతావలంబకులలోన నట్టివారు లేకుండునటుల పరమేశ్వరుఁ డనుగ్రహించును గావుత. మనచుట్టును నిత్యము వేల కొలఁదిజనులు పలువిధముల పా డగుచున్నారు. ఒక్కరొక్క రొకభారమును పై నుంచుకొని శ్రమపడినదేవుఁడును లోకమును మెత్తురు. మన మిచ్చట గానధ్యానములతో ప్రొద్దులు పుచ్చుచుండ, నావల నొడలు దెలియక త్రాగి పడియున్నవాఁ డొక్కఁడు, జూదమాడి సర్వస్వమును గోల్పోయినవాఁ డొక్కఁడు, స్త్రీలోలుఁడై శరీరమును చెడకొట్టుకొని దారాపుత్రాదుల కన్నములేకుండఁ జేసినవాఁ డొక్కఁడు, అనాథలై కులమువారినిర్బంధనలచే గౌరవజీవనమార్గము లేని దొక్కతె, వేచియుందురు. వారి నొకదరిఁజేర్ప మనము ప్రత్యేకముగఁ బ్రయత్నింపవలెను. సర్వరక్షకుఁడగు దేవుని నమ్మి, ప్రజాబాధానివారణముకొరకుఁ బూనుకొనుటయే పరమధర్మ మని రామమోహనరాయలయభిప్రాయము. దానినే జ్ఞప్తియం దుంచుకొనవలెను.

లార్డువుల్లియంబెంటిక్కుకాలమునందు మనదేశమునకు లభించినస్వాతంత్ర్యముల కెల్ల కారణభూతుఁడును, దురాచారకాంతారదవానలుఁడును, ప్రహ్లాదాది భక్తాగ్రేసరసమానుఁడు నగు పురుషునిగూర్చియు, ఆతనిచే స్థాపింపఁబడినమతధర్మములను గూర్చియు సంగ్రహముగఁ జెప్పితిని. ప్రతిపక్షు లపరిమితముగ నున్నను సత్కార్యనిర్వహణశీలుఁడు వారిని లక్ష్యపెట్టఁడనుదానికి రామమోహనరాయలే నిదర్శనము. మనకాలమున సంస్కరణముల కభిమానము గలవా రైనకొందరు కనఁబడుదురు. ఆతనికాలమున సమస్తమున కతఁ డొక్కఁడే. అయినను దేనికి జంకక పోరాడుటచే, మనదేశమున కుపకారియై కీర్తిశేషుఁడయ్యెను. ధర్మముల బోధించుట సుకరమేగాని

వాని నాచరించుట ప్రతివానికి కష్టమైనను, రామమోహనరాయలు, ఆతని యనుచరులగు ద్వారకనాథ దేవేంద్రనాథ ఠాకరులు, వారినిబట్టి మిగతవారు, త్రికరణశుద్ధిగ నుండిరి గాని వాగ్జృంభణముతో సరిపెట్టలేదు. ఆతఁడు సహనగమన నిరోధమునకు కంకణము గట్టుకొనఁ బట్టియే, విద్యాసాగరుఁడు వితంతూద్వాహము శాస్త్రిసమ్మతమని బోధించి చట్టముపుట్టింపఁగల్గెను. ఆతఁడు వార్తాపత్రికలకుస్వాతంత్ర్యముండవలెనని పోరాడుటచేతనే, దేశమం దిన్నివార్తాపత్రికలు ప్రబలి, భిన్న దేశీయులకు సోదరభావ మంకురించుచున్నది. ఆతఁడు హూణభాషను మనప్రజలకు కరపినఁగాని నాగరీకత రాదని చెప్పినందుననే, ఆంగ్లేయవిద్యానిలయములు దేశమం దంతట వ్యాపించి, యవర్ణనీయలాభమును గలిగించుచున్నవి. అట్టివాని యుపదేశబలమున, కేశవచంద్రసేన, శివనాథశాస్త్రి, రామతనులాహిరి, దుర్గామోహనదాసు, ద్వారకనాథగంగూలీ, హేరంబచంద్రమైత్రి, ఠాకరురాయి, ఆనందమోహనబోసు, రజనీనాథరాయి, సురేంద్రనాథబెనర్జీ, గురుదాసుబెనర్జీ, సీతానాథదత్తు లోనగుప్రముఖులు బంగాళముననను, షేర్పూరు మీవాండు, పీవారుకోటలు యుద్ధములలో 1879వ సంవత్సరమున ప్రసిద్ధిఁజెంది, దొరతనమువారిచే బిరుదుల నందియు, బ్రహ్మధర్మమును బోధింపఁదలఁచి సేనలోనియుద్యోగమును చాలించుకొనినలక్ష్మణప్రసా దయోధ్యారాజ్యమందును, కాయస్థకాలేజి ప్రధానోపాధ్యాయుఁ డగు రామానందఛట్టర్జీ ప్రయాగలోను, రుచిరాంసింగు, అవినాశచంద్రమజుందారు లోనగువారు పాంచాలముననను, మే॥ జస్టిసు మహాదేవగోవిందరానెడీ, హానరేబిలు చండవార్కరు, డాక్టరు రామకృష్ణగోపాలభండార్కరు, వామనమోదకఅంబాజీ లోనగువారు బొంబాయిలోను, రాయబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులు, శ్రీధరులునాయఁడు, రఘుపతి వెంకటరత్నమునాయఁడు లోనగువారు మన రాజధానియందును, పవిత్రులై యీశ్వరరాజ్యమును నెలకొల్పఁ బాటుపడిరి. అసాధారణమేధాశాలు లగువారినందరి నాకర్షించినమతమునుగూర్చి జనసామాన్యమతసంరక్షణదక్షులు కొంచెము శ్రమ చేసి గ్రహింప యత్నించుట యుచితము.

ఈబ్రహ్మమతమునుగూర్చి యీనడుమ కాస్మాపోలీసు (Cosmopolis) పత్రికలో మాక్సుముల్లరీచొప్పున వ్రాసినాఁడు. "వార్బర్గుకోటలో బైబిలును భాషాంతరీకరించునప్పుడు, తాను దానిమూలమున జర్మనీలోను, ఇతర ట్యూటానిక్కు దేశములలోను నూత్నమతమును స్థాపించుచున్నానని కలలోనైన తలపోసి యుండఁడు. ఆచొప్పున రామమోహనరాయలును తాను బ్రిస్టలు నగరములో చనిపోవునప్పుడు ...నకొన్నివాక్యములవలన భరతఖండమున పురాతన ...ద్ధారణమైన సంస్కార

ణము జరుగునని యెఱిఁగి యుండఁడు. కాని దేవేంద్రనాథ, కేశవ చంద్రసేను లాతని వెంబడించిరి. వారు వెలిగించినదీపము చక్కఁగ వెలిగి ప్రకాశింప కున్నను, చల్లారదు. ఆముప్పూరుశూరులు చూపినమార్గమునఁ బోయిన, పూర్వకాలమునుండి భవిష్యత్తును, అజ్ఞానదశనుండి జ్ఞానదశను, కష్టములేకుండ పొందుదురు. కలకత్తా బొంబాయి నగరములలో కాపురముండి, హిందూదేశస్థితి యంతయు నెఱుఁగుదుమని విఱ్ఱవీగువారు, కోట్లకొలఁదిజనుల నిజమైనమతమునకుఁ ద్రిప్పి తరింపఁజేతుమని పాటు పడువారిని చూచి మతావేశులని నమ్మి జాలిపడుదురు. రామమోహనరాయఁడు కేశవచంద్రసేనుఁడు సంకల్పించిన దంతయు నెరవేరుట మనము చూడక పోవచ్చును. తూర్పున సూర్యుఁడుదయించుట నిశ్చయ మగునంతకాలము, తమయవసానదశయం దాజ్ఞానసంపన్నులు వచించిననూత్నమతజ్ఞానము తూర్పుననే యుదయించుట నిశ్చయము''

దుగ్గిరాల ప్రకాశరావు.

A WOMAN IN DISTRESS.

‘దుర్దశనున్నయొకస్త్రీ’

మహాజనులారా! వేదవిదులారా! ప్రకృతిశాస్త్రకోవిదులారా! పూర్వాచారపరాయణులారా! సంస్కారకర్తలారా! అబల నగు నామొఱ నాలకింపుఁడు. నేను కృష్ణామండలమునం దొకగొప్పబ్రాహ్మణకులమునందు జన్మించినాను. నాజననీజనకులు నాకయిదవయేటనే యామండలమునందె యుండు నామేనత్తకుమారునకు వివాహము చేసిరి. నాకుఁ బదునొకండవయేఁడు గడిచి పండ్రెండవయేఁడు రాకమునుపే నా యత్తమామలతొందరచే మానాయనగారు పునస్సంధానముహూర్తము నిశ్చయించినారు; కాని యదృష్టవశమునఁ గొన్ని కారణములచే నది యాగిపోయినది. తరువాత పండ్రెండవయేట మూడుమాసముల పదునాల్గుదినములకు నేను రజస్వల నైతిని ఈ శుభవార్త వినినతోడనే నామామగారు తరువాత పదిదినములలో నున్నముహూర్తము మంచి దని వ్రాసి నాకు పండ్రెండుసంవత్సరముల మూడుమాసముల యిరువదినాలుగు దినములవయ స్సున్నప్పుడు పునస్సంధానము కావించిరి. తరువాత కొద్దికాలములోనే నత్తవారియింటికిఁ గాపురమునకుఁ బోతిని. నాదురదృష్టవశమున నాసంవత్సరమందే నాభర్త యయిదవక్లాసుపరీక్ష పోయినది. అప్పుడు „అమ్మాయి పాదము పెట్టిం- అయ్యపరీక్షలు పోతున్నాయి. ఇదివర కెన్నడూ పరీక్షపోయి యెరగడమ్మా" అని నన్ను దూషింపనివారు లేరు. అవన్నియు నాకు ములుకులవలె నాటుకొనుచున్నను, నే నేమియు, ననఁజాలక యూరకుంటిని. ఇవన్నియు మీ రెఱుఁగనివి కావు. స్త్రీలు యౌవనావస్థయందు పొందుసుఖ మిట్టి దని తెలుపుట కయి స్వానుభవముచే నిట్లు వ్రాయుచున్నాను. నేను విస్తారముగాఁ జదువుకొన్నదానను గాకపోవుటచేత నివి వివరించి, వర్ణించి, వ్రాయఁజాలకున్నాను. సమర్థులు దీనికిఁ బూనుకొన్నయెడల నొకగ్రంథము వ్రాయవచ్చును. ఇంక దీనిసంగతియేల? ముందువృత్తాంతము వినుఁడు. తరువాత, అనఁగా పదుమూడేండ్ల 2 మాసములకు, నేను గర్భవతి నగుటచే మానాయనగారు నన్ను పుట్టినింటికిఁ దీసికొనిపోయిరి. నాకు కడుపు వచ్చె నని నావదినెగారు, మరదలు, అత్తగారు, తోడికోడలు, వీ రెంతసంతోషించినను మాయమ్మగారుమాత్ర

"ఇంత చిన్నతనములోనె కడుపు వచ్చెఁగదా" యని కొంచెము మనస్సునందె దుఃఖపడుట మానినారు కారు. కాని యాదుఃఖము నే నప్పుడు గ్రహింపఁజాల నైతిని. పిమ్మట తొమ్మిదవమాసమందు మూడహోరాత్రములు ప్రసవవేదన పడి యొకమగశిశువును గంటిని. అప్పుడు నేను పడినప్రయాస మంతయు వ్రాయ నలవికాదు. మృత్యుదేవత నిజస్వరూపముతో నాకు ప్రత్యక్ష మయినయెడల నే నధికసంతోషముతో కౌగిలించుకొనుటయే నాకు వేయిమడుంగులు సుఖమని తోఁచినది. తల్లిబాధ చూచి సహింపఁజాలక పిల్లకూడ పరమపదమున కేగెను. నాకు జబ్బును నీరసమును 18 మాసములవరకును కుదుర లేదు. ఈరోగములోనే భర్త చనిపోయె ననుపిడుగువంటిదుఃఖవార్తకూడ వినవలసినదాన నైతిని. ఆవార్త వినినతరువాత నే నింక బ్రదుకుట దుస్తరమని రెండుసారులు భూశయనము చేయించినారు. ఐనను నా ప్రాణము పోదయ్యె. నేను చేసికొన్నది నే ననుభవింపక తీరదుకదా! జబ్బు కుదిరి నేను పూర్ణ మయినయారోగ్యస్థితియం దుండునప్పటికి నాకు 15 సంవత్సరముల 6 మాసములు వయస్సు. మా నాయనగారు యజ్ఞాదిక్రతువులు చేసినవా రగుటచే నాహితాగ్నులు, శిష్టాచారపరాయణులు గాన నాకేశఖండమునం దుపేక్ష కనపరచుట యాచారవిరుద్ధ మగుననియు, పెద్దలయాక్షేపణలకు పాత్రులు కావలసివచ్చుననియు నెరింగి యుండియు పుత్రికావాత్సల్యముచేఁ గొంత యూరకుండఁ దలఁచినను నిం కొకమాసములో మాయూరికి స్వాములవారు వచ్చెద రనువార్త వినినతరువాత నాకు ముండనముగూడ గావించిరి. కనుక పదునారవసంవత్సరమునుండి నావిధవరికము పూర్ణ మాయెను. నా కిప్పుడు 18వ యేడు. వారముదినములక్రిందట రాత్రి పరుండుట కయి తుంగచాపకడకుఁ బోయి కూర్చుండఁగా నాపూర్వావస్థయంతయు జ్ఞప్తికి వచ్చెను. అప్పుడు నాకు చిన్నతనము నుండియుఁ జదువు చెప్పుచు నాయోగక్షేమము నారయుచు నాదుస్థితికి జాలిపడుచు వచ్చిన నాతమ్ముఁడుకూడ సెలవుదినము లగుటచే నాదగ్గర నే యుండెను. ఇతఁడే నాకు విద్య గరపి, ప్రకృతిశాస్త్రములోఁ దాను చదువుకొనుచున్న కొన్నికొన్ని సంగతులు బోధించినాఁడు. ఇతఁడే చెన్నపట్టణమునందు వీరేశలింగముపంతులుగారు విధవలకయి యొకమేడ కొన్నా రనియు మిక్కిలి బీద లగువితంతువులకు భోజనముకూడ, పెట్టి చదువు చెప్పించుచున్నా రనియు చెప్పినాఁడు. అప్పుడు నాలో నే నిట్లను కొంటిని: "ఇంత భాగ్యవంతులయింటఁ బుట్టి ముద్దులొలుకుమాటలచే వారిని సంతోషపరచిన నే నిప్పుడు వారి కందరకు నసహ్యపాత్ర మయినదాన నైతినిగదా! పరుపులును, దిండులును పోయి దర్భశయ్య వచ్చె. ఈభూశయనము చావు నెదురుచూచు కొలఁది నది వెనుకకుఁ బోవుచుండెను. నల్లనికాటుకకొనలును, కుంకుమబొట్టును

దుర్దశనున్న యొక స్త్రీ.

...నిశిఖయు, గలుగ ల్లనుకడియములు, అందెలు, గొలుసులున
...ను, జరీకోకలును, పట్టురవికలును, గాజులును, కలలోనివార్తలయ్యె.
...న్యాసము వచ్చె! నా కీసైనుపంచె తప్పదు. విభూతిబొట్టు తప్పదు. ర
ఒంటిపూటభోజనము రాత్రి రొట్టె తప్పవు. తెల్లవారుజామున 4 గంటలకు లేః
10 గంటలవరకు బానిసవలె పని చేయవలెనుగదా! ఎవరియుపయోగమునకయి నిట్లుబ్రతికియు చచ్చియుండుట? నాకొరకా? నా కిప్పు డేమిసౌఖ్య మున్నది? ముందేమి రానైయున్నది? కాదు. ఇతరులకొరకా? తప్పక వారికొరకె. ఓతల్లిదండ్రులారా! చిన్నప్పటినుండియు నింతప్రేమతో నన్నుఁ బెంచి నాసంసారము నట్టేటఁ గలిపి మీదాసినిగఁ జేసికొనుటకయి నా కీవికారరూప మొసంగుటకు మీకు చేతులెట్టులాడెను? పురుషులు చేయవలసినకార్యములలో సగమువంతు నేను చేయుచుంటిని. వారివలె క్షౌరమునకు సిద్ధ మయితిని. వారివలె విభూతి పెట్టుకొనుచుంటిని. వారివలె తులసిపూసలు, రుద్రాక్షలు ధరించుచుంటిని. వారివలె ప్రాతస్స్నానములు చేయుచుంటిని. ఐనను నాకు స్త్రీధర్మములు తప్పవయ్యె. స్త్రీలలో మెలఁగుచుంటిని. నేను స్త్రీనా? పురుషుఁడనా? రెండును గాదు. మధ్యస్థ మయినమరియొకఅవతార మిది. నా కీయవతార మెవరు గల్పించినారు. ఓదైవమా ఇది నీయిచ్ఛయా? అయ్యో! ని న్నెట్లునిందింతును? ఇట్లుండుట నీకోరికయే యైనయెడల నీమహాప్రపంచములో శతాంశమైనను లేనిమాహిందూదేశములో నీభాగమందున మాయగ్రజాతులలో నిది యేలయుండును? మాకుమాసమాసమునకు స్త్రీధర్మ మేలగల్పింతువు? ఓమహాపండితులారా! 'ఋతుమతి యగుట' యనఁగా నేమొ, దానిఫలిత మేమొ, అదియేలగల్గునో మీ రెరిగియే యిట్లునిద్రపోవుచుంటిరా? ఎంతకాల మీనిద్ర! అదిమాకుండుటచే నీవిధవరికము భగవదుద్దేశము కాదనియు, తోడివారికి వెరచి మీరీయాచారమును జరుపుచుండుట భగవదాజ్ఞోల్లంఘన మగు ననియు, తోడివారికంటె నెక్కువగా వెరవవలసినది భగవంతునకనియు మీయంతరాత్మ బోధించుటలేదా? కష్టసుఖములను సమముగా భాగించుకొనుటకును, ఉన్నజ్ఞానము నభివృద్ధిపరచుకొని సుఖించుటకును, ప్రజాభివృద్ధికిని స్త్రీ పురుషులను భగవంతుఁడు సృజించియుండఁగా మాకు విద్య నియ్యక యిల్లెల నణఁగఁ ద్రొక్కెదరు! ''మెత్తనివారిని మొత్తబుద్ధి' యని మేమబలల మగుటచేతనా? అయ్యో! ఇట్లు నావలెనే దుఃఖించు నాయక్కసెల్లెండ్రెందరుందురో! ఇది యంతయుఁ జననీజనకుల పనిగదా! అమ్మా! నన్నిట్లు చాపమీదపడవైచి నీ వెట్లు గదిలోనికిఁ బోయి సుఖముగాఁ బరుపులమీద నిద్రింపఁగలుగుదువు? పదునెనిమిదవ యేటనే నాకు కామాదులు పోయిన వనుకొంటివా? 38 సంవత్సరములకైనను నీకు పోనప్పుడు

్యనకుఁ గామాదులు సహజములు. ఇందుకై పురుషులకు 2, 3, నాఁ
వివాహ ముండవచ్చు ననున్యాయము స్త్రీల నేల విడఁదీయవలె.
కంటె స్త్రీలకే కామ మెనిమిదిరెట్లెక్కువని శాస్త్రము చెప్పుచున్నదిగదా-
లిపోయినయెడల చెట్లక్రిందనే వాసము చేయవలెఁగాని క్రొత్తయిల్లు కట్టు
నఁ గూడదని దొరతనమువా రెవ్వరైన శాసనము చేసినయెడల మన మేమిచేయుదుము? ఒక్కసారిగా దొరతనమువారిపై నెదుర్కొనమా? ఇప్పుడు మాయవస్థయునట్టిదే. కాని మే మబలల మగుటచే సాహసింపఁ జాలకున్నాము. ఇతరదేశములయం దుండునో యక్కలారా! మేముకూడ స్త్రీలమే యని మాయం దభిమాన ముంచి మా కొరకై పోరాడి మాకష్టములను దీర్పుఁడు. కన్నకూతు లిట్లు కష్టపడుచుండుట చూచినను తల్లిదండ్రుల శిలాహృదయములు కరుగకున్నవిగదా! ఛీ! మమ్మింత కష్టసముద్రమునందు ముంచుమీరు నిజమైన తల్లిదండ్రులా? మాపక్ష మవలంబించి న్యాయముగా మా పునర్వివాహమునకై వాదించి, యాచారముచే నంధులగువారిని బహిష్కరించి మాకొరకు మేడనుగొని తిండిపెట్టి చదువు చెప్పించు నామహానుభావుఁడే మాతండ్రి. ఆయనభార్యయే మాతల్లి. ఓనిజమైన తల్లిదండ్రులారా! మీ కొకనమస్కారము. మీవలన నాకేమియు సుఖము లేకపోయినను, నావలెనే భర్తృవిహీన లగువారు కొందరు సుఖింతురని సంతోషించుచున్నాను. మాకష్టములను దీర్చుటకై మీరు చిరకాలము జీవించియుండి యాచంద్రతారకముగఁ గీర్తిసంపన్ను లగుదురుగాక! అట్టి యిండ్లును, పాఠశాలలును మాప్రాంతములయం దున్నయెడల మే మెంతసుఖింతుము? అన్నియు మీదగ్గరనుండి యెదురుచూచుట వెర్రితనము. ఆబుద్ధి యిక్కడిధనికుల కుండవలెను. జన్మమువలనిఫలము నొంది కీర్తిసంపన్నులుఁ గాఁదలంచిన ప్రతిమనుష్యున కుండవలసినదే. వారు వీరన నేల? మాతండ్రిగా రేలచేయరాదు? ఇదివఱకు మూఁడేండ్లనుండి క్రతువుల కని మూఁడువేలు వెచ్చించినారుగదా! ఇప్పుడు తాము వాజపేయము చేయుచు దానియందుఁ దమతమ్మునిచే యజ్ఞము చేయించుటకు నిశ్చయించినారు. నాతమ్మునిచదువే విజమై వాడు నాకుఁ జెప్పుటలోఁ దప్పకున్న యెడల డబ్బును నిరుపయోగముగా ఖర్చుచేయుటకు యజ్ఞాదు లంతటి మంచి సాధనములు లేవు. వాఁడు నాకు క్రయనగా నేమొ దానియం దేమియుండునో, వేడియనఁగా నేమొ, మంట యెట్లుగలుగునో, గడ్డి, కొవ్వు మొద లగువానియం దేమి యుండునో బోధించినాఁడు. అవి మతసంబంధమందు వచ్చినయెడల వానిలక్షణములు మారునా? అందులోని మోదుగుసమిధలు సాధారణపుకర్రలకంటె నెట్లు
నును? ఆయగ్నిహోత్రమునకు మామూలునిప్పుకంటె నతిశయ మేమి? హోమ

చెన్నపురి హిందూవితంతుశరణాలయము.

స్త్రీ యిరువదియైదేడులు దాటినవారావఱకుఁ గొంతచదు వెఱింగినవా రయినంగాని
ధారణముగాఁ జేర్చుకొనఁబడరు. ఇందుఁ జేరువా రేదో యొకపరీక్షయందుఁ గృతార్థు
గాం డ్రగువఱకును వితంతుశరణాలయమును విడిచి పోకుండుటకును, తగినకారణము
రేక విడిచి పెట్టెడుపక్షమున నెల కెనిమిదేసిరూపాయలచొప్పున వారినిమిత్త మయి
వ్యయ పెట్టఁబడినమొత్తమును వా రిచ్చుటకును, బద్ధురాం డ్రయియుండవలెను. ఇందుఁ
జేరువారు పదునెనిమిదిసంవత్సరములకు లోపలివయస్సువా రయినపక్షమున వారిసం
రక్షకు లట్టియొడంబడికను వ్రాసి యియ్యవలెను. ఆచారమునుబట్టి యేయేవర్ణములలో
వితంతువివాహములు నిషేధింపఁబడి యున్నవో యాయావర్ణములలోని బాలవితంతువులు
మాత్రమే యిందుఁ జేర్చుకొనఁబడుదురు. వితంతుబాలికలు మిక్కిలి తక్కువ వయస్సువా
రయినపక్షమున, వారికి వంటమొద లయినపనుల నియమింపక వారిసంరక్షణమునిమిత్త
మయి తగినశ్రద్ధ చేయఁబడును.

౮. ఇందుఁ జేరినవితంతువులలో నెవ్వ రయిన కలహశీల లయి తఱుచుగా
నితరతరుణులతో తగవు లాడుచున్నను, వితంతుశరణాలయవిధులను మీఱి ప్రవ
ర్తించుచున్నను, సత్ప్రవర్తనము గలవారు కాకపోయినను, పాఠములను జవదుక
నెలలకొలఁది నశ్రద్ధ చేయుచున్నను, అట్టివారు వితంతుశరణాయలమునుండి వెడలఁగొట్టఁ
బడుదురు. వితంతుశరణాలయమును జూచుట కయి సాధారణముగా పురుషులు రాఁ
గూడదు. స్త్రీవిద్యాభిమానము గలవారును వితంతుకాంతలక్షేమమును గోరువారును
వచ్చి చూడఁ గోరినపక్షమున సాధ్య మయినంతవఱకు తమభార్యలతోఁగలిసి వచ్చి
చూడవచ్చును.

౯. ఈశరణాలయము విద్యాభివృద్ధినిమిత్తమేగాని వివాహములనిమిత్త ముద్దేశిం
పఁబడినది కాదు. ప్రత్యేకముగా వివాహమునిమిత్తమే వచ్చెడివా రిందుఁ జేర్చుకొనఁ
బడరు. అయినను విద్యాభ్యాసము చేయుచుఁ గొంతవఱకు విద్యాభివృద్ధి కలిగినతరు
వాత తగినవరుఁడు వచ్చుట తటస్థించి యేవితంతుకన్య యయినను అట్టివానిని వివాహ
మాడుట కభిలషించినపక్షమున అట్టివారివివాహమునకు ప్రతిబంధము కలిగింపఁబడదు.
విద్య యెంతయెక్కువగా వచ్చిన వరుఁ డంతమంచివాఁడు వచ్చుట సాధారణముగా
సంభవించును. బ్రహ్మశ్రీ రావుబహదూరు కందుకూరి- వీరేశలింగముపంతులుగారును,
ఆయనభార్యయు, ఈమందిరమునందే వసించుచు నిందుఁ జేరినవారి విద్యావర్తనక్షేమ
ములను విచారించు చుందురు.

శరణాలయమునందుఁ జేరఁ దలఁచుకొన్నవారు బ్రహ్మశ్రీ రావుబహ
దూరు వీరేశలింగముపంతులుగారికి, 20, వెల్లాలవీధి, పరశువాకము, - చెన్న

వారికి నిష్టానుసారముగా తమతమమతధర్మముల నవలంబింప స్వాతంత్ర్యము ని
అందఱిని గుఱిగూర్చి ప్రతిదినమును ప్రాతఃకాలమునఁ గొన్నినిమిషములు వారి
నీశ్వరప్రార్థనము చేయించి వారికి సర్వమతసారము లయినమతధర్మములనుగూర్చియు
సద్వర్తనమునుగూర్చియు నీతినిగూర్చియు యుక్తరీతిని కొంచెముగా బోధ చేయఁబడు
ను. ఇటువంటిసమయములయం దేమతమునుగూర్చియు దూషణముగాని నిరసనముగాని
యెప్పుడును జేయఁబడదు.

౫. ఈశరణాలయమునం దున్నవారిలో నెవ్వరి కయిన వ్యాధి వచ్చుట తటస్థి
చినపక్షమున మందు లిచ్చుట కయి వైద్యుఁ డేర్పఱుపఁబడినను, అందున్నవితంతువులే
యుపచారములను పథ్యపానములను వంతులవరుసను జేయవలెను. ఇందున్నవారియొక్క
దేహపరిశ్రమమునిమిత్తమును వ్యాయామమునిమిత్తమును తగినయేర్పాటులు చేయఁబ
డును. ఆరోగ్యప్రదమును నుత్సాహజనకము నైనశరీరప్రయాసములలో నొకటిగా నుం
డుట కయి మందిరముతోఁ జేరినదొడ్డియందు కూరగాయలపాదులు పూలమొక్కలు
పండ్లచెట్లు మొద లయినవి వేసి పెంచి వానిఫలము ననుభవించుట కయి వారివారికి
తగినస్థలము లేర్పాటు చేయఁబడును.

౬. ఎల్లవారును తెల్లవాఱుజామున నయిదుగంటలనరకు తప్పక నిద్రనుండి లేవ
వలెను. ఆఱుగంటలకులోపల దంతధావనస్నానాదికమును ముగింపవలెను. తరువాత
నొకయరగంటలోపల ప్రార్థనాదికమును ముగించి, ఏడుగంటలవఱకును దేహపరిశ్రమ
దులు చేయవచ్చును. ఏడుగంటలు మొదలుకొని యెనిమిదిగంటలనరవఱకును పాఠములను
జదువుకొనవలెను. అటుపిమ్మట ప్రాతఃకాలమున స్నానము చేయనివారు స్నానము
చేసి తొమ్మిదిన్నరగంటల కెల్లను భోజనములు ముగింపవలెను. అప్పుడు పాఠశాలకుఁ
బోయి పదిగంటలు మొదలుకొని నాలుగుగంటలవఱకును విద్య నభ్యసింపవలెను.
మరల నింటికి వచ్చినతరువాత సాయంకాల మయిదుగంటలలోపల భోజనము ముగించి,
గంటసేపు నడుచుట తోటలో పనిచేయుట మొద లయినదేహపరిశ్రమము చేసి, కొంత
విశ్రాంతి ననుభవించి రాత్రి యేడుగంటలకు చదువుకొనుట కయి దీపములవద్దఁ జేర
వలెను. ఏడుగంటలు మొదలుకొని రాత్రి తొమ్మిదిన్నరగంటలవఱకును మఱునాటి
పాఠములను జదువుకొని, తొమ్మిదిగంటలనరకు పరుండఁ బోవలెను. చిన్నపిల్లలుగా
నున్నవారు తొమ్మిదిగంటలకే పరుండవచ్చును. చిన్నపిల్లలును, ఇష్టమున్నచో పెద్ద
వారునుగూడ లఘ్వాహారమును గొనిపోయి మధ్యాహ్నమున పాఠశాలలో భోజనముల
నిమిత్త మయి యేర్పఱిచినస్థలమునందు భుజింపవలెను.

౭. విద్యయందాసక్తిగలబీదబాలవితంతువుల కీశరణాలయము ముగా
అన్నవస్త్రాదులును పుస్తకములును బడిజీతములును ఇచ్చి చదువుచె
ప్రవేశించెడుబాలవితంతువులవయ స్సెంతతక్కు వయిన విద

క. తగ వెఱుఁగవు నగ వెఱుఁగవు । మొగమోటయు లేదు కొమ్మ మున్నుగ నాచేఁ
దగిలినవిరి నా కిమ్మని । తగిలెద వోవెఱ్ఱిపట్టి తహతహ వలదే. ౪౮.

ఉ. రక్కసమాట లేల నగరా తగువారలు నోరు నొవ్వదే
డక్కనె యొడ్లసొమ్ములు పడంతుక యెంతయు నంత నొందినన్
నిక్కుచు నీల్గుచుం బలుక నేర్చిన నీ విటమున్న తీఁగపై
నిక్కుసుమంబు గోయుటకు నేటికి నేరకయుంటి చెప్పుమా. ౪౯.

క. కామిని వాదులు గొఱగా । వేమిటి కని యూరకున్న నెఱుఁగవు నన్నున్
వేమఱు నొత్తుకు వచ్చెద । వేమిట నాతోడఁ బోలుదే యిటఁ జెపుమా. ౫౦.

ఉ. అన్నఁ దదీయవాక్యముల కామృగలోచన పల్కె రూపసం
పన్నతకుం గులంబునకుఁ బాఱకు నల్గురు మెచ్చ నాడు మో
కన్నియ నన్ను నిన్నును జగం బెఱుఁగున్ మునుమున్న కన్న నా
క్రొన్నన నాకు నిమ్ము మఱి రూపుకొలందులు గాన నయ్యెడున్. ౫౧

ఉ. వీరిఁడిమాట లేల వినవే యలవాఁడె కళిందకన్యకా
తీరమునన్ వసించి యతితీవ్రతపం బొనరించుమానికం
తీరవమున్ గరంచునది నేర్పువిలాసము పేర్మి నేటికిం
బోరఁగ నప్డు కానఁబడుఁబో మనయుద్దఱతారతమ్యముల్. ౫౨.

క. ఒసపరిమాటలఁ బోటల । నసమానతపోనిరూఢుఁ డగునమ్మానిం
గుసుమాస్త్రిబాణవశమా । నసుఁ జేయుట యిపుడు నీకొ నాకో చెపుమా. ౫౩.

చ. అన విని యామృగాక్షి దరహాసము మోమున నంకురింప యౌ
వనభరరూపసంపదల వన్నెకు నెక్కుటఁ జేసి యిట్లు తా
మును కలుగంగ నియ్యకొన ముద్దునడన్ మదభద్రదంతినాఁ
గనుఁగొన ధాళధళ్యములు గ్రందుకొనం జని తన్నదీస్థలిన్. ౫౪.

మ. కటిశాటీభవదేణకృత్తితను జాగ్రన్నాకులేకాగ్రదృ
క్పుటి లాలాటసమర్పితాంజలి రమాంభోజాననానాయకో
త్కటనిధ్యానసుధాధునీలహరిమగ్నస్వచ్ఛనిర్ణిద్రహృ
త్తటి నద్దివ్యమహానుభావజటిఁ జెంతం జేరి లీలాగతిన్. ౫౫.

ఉ. ఆడుచుఁ బాడుచున్ సరస మాడుచు మోహనలీల వ్రాలన
చ్చేడియచెయ్వు లెల్ల మునిసింహము కన్గొని యిప్పు డద్దిరా
యోడక వచ్చి నాయెదుర నూరక వ్రేలెడుదీని మత్క్రుధా
బాడబకీలల న్నలఁచి పాఱఁగ వైచెద నంచు నుగ్రుఁడై. ౫౬.

రాజశేఖర చరిత్రము.

మత్తకోకిల. బాల యౌవనగర్వరేఖఁ బిసాళి మాడెద వేల నా
ప్రోల నెవ్వరిఁగాఁ దలంచితి మోహసాలసమూహని
ర్మూలనక్రమశాలిఁ జక్రధరుణ్ భజించుకృతార్థుఁడన్
జాలుఁ జాలుఁ బొకాఁకు పుట్టు రసాతలంబున మర్త్యవై. ౫౭.

క. అని ముని శపియించిన నె । మ్మనమున విభ్రాంతి నొంది మారుతసంచా
లనచలితకలితలత యన । ఘనభీతి లతావధూటి గజగజ వడఁకెన్. ౫౮.

క. అది గని కార్యము దప్పెన్ । బొదఁడు పోదం డనుచు నింగిబోటులు మునిరా
ట్పదపద్మవినతు లొనరిచి । మృదుమధురాలాపసరణిఁ గృప దళు కొత్తన్. ౫౯.

మ. కినుకన్ మీ రొకయింత చూచినఁ ద్రిలోకీలోకసంచారముల్
పొనుఁగై పోవె భవన్మహామహిమకున్ బూఁబోండ్లు లక్ష్యంబె యి
వ్వనితన్ దీన ననాథఁ గావఁగదవే వాత్సల్యసంసిద్ధి నో
వనజాతోదరజాతధీవిభవ యోవాచంయమిగ్రామణీ. ౬౦.

గీ. అనిన నమ్మౌని పలికె దయాళుఁ డగుచుఁ । గమలముఖులార వాదువాక్యములు తప్ప
వైనఁ గానిండు మున్నొక్కయక్షవరుఁడు । కంబుఁ డనువాఁ డొకానొక కారణమున.

ఉ. సైంధవనామధేయనృపమన్మథుగర్భమునన్ జనించి సౌ
గంధికబంధువంశకలికామధుమాసవిలాసియై సుధా
సింధుసబంధుబంధురవశీకృతకీర్తిధునీప్రపూర్తియై
సింధుఁడు నాఁగ రాజకులశేఖరుఁ డొ సుతుఁ గాంచె నెంతయున్ ౬౨.

క. ఆరాజకులోత్తంసకు । మారిక యై యిది జనించి మహనీయకళా
శ్రీరంజిత యగుఁ బొండన । వారిజలోచనలు కొంత వగ దిరుగుటయున్. ౬౩.

ఉ. రాముల కేలికాననధరాస్థలికిన్ మును క్రీడ సల్ప రా
రో మనసారఁ గమ్మనివిరుల్ దమనేర్పులఁ గోసికొంచుఁ బో
రో మదవృత్తి నీగతి మరుల్గొని పోరినవారిఁ గాన మెం
డేమనువార మమ్మ తరళేక్షణ ప్రాఁతఫలం బిటుండఁగన్. ౬౪.

క. అని పలికి యమ్మునిపతికిఁ । బ్రణామములఁ దగనొనర్చి రాజీవముఖుల్
చని రిట లతావధూటియుఁ । బ్రణుతయశఃకంధి సింధుపతి కుదయించెన్. ౬౫.

సీ. ఆసింధుపతి యేలునవనిమండల మిది యతనిపట్టణభర్మహర్మ్యవీధి
నభ్రంకషంబు లై యాడెడుఁ గేతనపల్లవంబులు చూడు మల్లయవిగొ
చేరువ కిపుడు వచ్చినకాంతిమతి యనుతలిరాకుబోఁడి యీసులలితాంగి
యాపువ్వుఁదోట యీయిందీవరేక్షణ క్రీడసల్పెడునట్టికేలివనము

మహితమధుమాస మగుట నమ్మందగమన! చెలులుఁ దాను విహారంబు సలుపవచ్చి
పోవుచున్నది నిజపురంబునకు మగిడి। మత్తగజగామినీజనచిత్తచోర. ౬౬.

క. లేకున్న నింతచక్కని! కోకస్తని కోమలాంగి కువలయసుషమా
లోకమునఁ గలదె మానవ! లోకంబున నిఖిలరాజలోకవతంసా. ౬౭.

మ. వనితారత్నము మోము భ్రూవిలసనవ్యాపారముల్ వక్రము
ద్ర నిరూపింపఁగ నప్రమాణగతి నేత్రంబుల్ ప్రచారింప నీ
మనఁ దర్కింపఁ గడంగి వచ్చు ద్విజరాజున్ నిగ్రహస్థానయు
క్తునిగాఁ జేసి చెలంగు నప్రతిభచేఁ గ్రొత్త ల్వితర్కింపఁగన్. ౬౮.

క. తరుణియొలకౌను మదకే। సరిసన్నిభమై బలప్రసన్నత గనియున్
గురుకుచభారవహస్థితిఁ। బరఁగియు నిరుపేదతనము పాయదు కంటే. ౬౯.

గీ. అంగలతికావిలాసంబు నాచరించు। యౌవనామృతవృష్టిసంప్రాప్తికొఱకు
లలితనాభీబిలంబు వెల్వడినయట్టి! చీమచాలనఁ జాలుఁ దద్రోమరాజి. ౭౦.

క. మును పరమహంసవాసనఁ! బనివడి సామీప్యపదవిఁ బంకేరుహమున్
గనియెనో యనఁగా వరవ! ర్ణినిపాదయుగంబు పద్మరేఖం బొలుచున్. ౭౧.

చ. కలితసుధారసంబు తొలుకన్ సరసప్రియభాషణంబులన్
బలికిన శీతకాల మగుఁ బల్లవపాదము లెత్తి లీలమై
మెలఁగ వసంతకాల మగుఁ మించుకనుంగవఁ బాఱఁ జూచినన్
దలకొను కాఱుకాల మగుఁ దన్వివిలాసము చిత్ర మెన్నఁగన్. ౭౨.

ఉ. క్రీడ దొఱంగి యాహరి విరించిముఖుల్ భ్రమనొంది గుట్టు పో
నాడరొ పంచసాయకశరాహతిపాల్పడి పువ్వుఁబాన్పులన్
వాడరొ చంద్రచంద్రికలవంకఁ గనుంగొన నోడరో తగన్
జూడరు గాక యక్కలికిచూపులబాలకురంగలోచనన్. ౭౩.

చ. ప్రచురవివేకసార యలబాలిక నేమని చెప్పవాఁడ వా
గ్రచనలు గావు మే నమరుఁ గల్పకవల్లిమతల్లితల్లియై
కచనిచయంబు పొల్పమరుఁ గార్కొనుతుమ్మెదచాయ చాయయై
కుచలికుచంబు లింపెసఁగుఁ గ్రొవ్విరిబంతులమేలిబంతులై. ౭౪.

ఉ. అచ్చిగురాకుఁబోఁడి నవయౌవనరూపవిలాసరేఖ నీ
విచ్చటఁ గంటి నంటి వది యెంతయుఁ గల్లయొకింత చూచినన్
బచ్చనివింటివాఁడు తెగఁ బాఱక నిన్ని పుడింతదవ్వు రా
నిచ్చునె రాజశేఖరనరేశ్వర యంచు శుకంబు పల్కినన్. ౭౫.

గీ. పార్థివాగ్రణి సంతోషభరితుఁ డగుచు । నవ్విలాసిని తెఱఁ గెల్ల నానుపూర్విఁ
దెలిసి యీరీతిఁ బల్కు నేర్పులు శుకేంద్ర। నీకుఁ బుస్తకపాణికిఁ గాక కలవె. ౭౬.

ఉ. కంటిఁ దపోవిశేషమునఁ గన్నులపండువగాఁ దలోదరిన్
వింటి భవద్వచోరచన వీనులుచల్లఁగఁ దద్గుణాళి పూ
వింటియతండు నన్ గినిసి వెంపర లాడకమున్నె యల్లవా
ల్గంటిమనోజ్ఞసంగమసుఖస్థితి యేగతిఁ గల్గుఁ జెప్పవే. ౭౭.

ఉ. చంచలనేత్ర పోవునెడ సన్నపుఁబయ్యెదకొంగు జాఱఁ గాం
క్షించుచు బెగ్గాని చన్నుఁగవ క్రేవలఁ గ్రొవ్వులుగట్టియున్న క్రొ
మ్మించుల నాదుచూడ్కి మిఱుమిట్లుగొనం గనరాక పోయె నో
క్కించుకయేని తద్గరిమ యెట్లుభరింపుదు నిచ్చ నెచ్చెలీ. ౭౮.

ఉ. కంగిన పైఁడికుండల వకావకలై చనఁ జేయఁ జాలుచ
న్నుంగవ వ్రేఁగునం దనతనూలత యల్లలనాడఁ దేటవా
లుంగనుదోయిచూపులు తళుక్కన నల్లన వచ్చి నన్ దృఢా
లింగన మాచరించ కవలీఢమనోవ్యథ మాన నేర్చునే. ౭౯.

సీ. బలువిడి నేతెంచి వలరాచబెబ్బులి వాఁడితూపులఁ గ్రోల్ల వచ్చెనేని
యెలమావికొన యెక్కి వెళపెళ నార్చి కోవెల పోటుఁగూఁతలు పెట్టెనేని
బడిబడిఁ గమ్మపుప్పొడినిప్పుకలు చల్లి వెడవెడగా గాలి సుడిసెనేని
తేనియాన్ గ్రోలి మత్తిలి గండుఁదుమ్మెద కెరలి ఝుమ్మంచు జంకించెనేని
బాడబజ్వాలికలతోడఁ గూడి మాడి । వచ్చి వెన్నెలతేటకార్చిచ్చు బలిసి
యిట్టులంబుగఁ బైఁజుట్టు ముట్టెనేని। పాంథులక్కట యేరీతి బ్రతుకువారు. ౮౦.

వ. అని పలుకుచు నమ్మానవపతి మానినీవిలాసాపహృతమానధనుండై మనోభవాధీన
మానసుం డగుచు నుండె నంత నిచ్చట. ౮౧.

చ. వెడవెడ జాఱునీవి యరపీడిన పెన్నెఱిగొప్పు నెన్నెడం
దడఁబడుపాదపద్మములు దారినకన్నవచూపు తోరమై
బడిబడి వెళ్లునూర్పుగమి పయ్యెద యొయ్యన జాఱఁగా బయల్
పడుచనుగుబ్బలుం గలవిలాసినిచందముఁ జూచి నెచ్చెలుల్. ౮౨.

చ. గుజగుజలాడ వారిఁ గనుగోనల బిట్టదలించి ప్రౌఢవా
రిజముఖి యోర్తు చూచి సతిప్రేమభరంబు మరల్ప రాదు బే
రజపులతాంతబాణుఁడు కరస్థితపల్లవఖడ్గధారచే
గజిబిజి చేసెనేని మఱి కార్యము దప్పు నటంచు గొబ్బునన్. ౮౩.

క. ఆరాజన్యు పురంబును । బేరును వంశంబు నతని పెంపును దెలియం
గోరి వివేకిని యగున । వ్వారిజముఖి తల్లతానివాసంబునకున్. ౮౪.

క. వచ్చి తమకాంతిమతిపైఁ । జెచ్చెర మరుఁ డేసినట్టిచిచ్చఱకోలల్
తెచ్చినగతిఁ జెంగలువల । కచ్చు నృపాగ్రణికిఁ దెచ్చి కానుక యిచ్చెన్. ౮౫.

ఉ. ఇచ్చి తదీయమూర్తిఁ గని యెంతయు నచ్చెరు వావహిల్లఁగా
మెచ్చి కుమారమన్మథ యమేయగుణాకర నేఁడు క్రొత్తగా
నిచ్చటి కేగుదేరఁ గత మెయ్యది దేవర పేరు వేఁడ నా
కిచ్చ భయంబు పుట్టెడు నహీనమహామహిమంబు చూచినన్. ౮౬.

ఉ. ఇంతకు మున్న నీలమెయి నిచ్చటికిం జనుదెంచి సింధుభూ
కాంతునికూర్మిపట్టి యగుకాంతిమతీసతి నిన్నుఁ జూచి య
త్యంతమనోనురాగదశ నాఱడిఁ బొందుచుఁ దావకీనవృ
త్తాంత మెఱుంగ నన్ను వసుధావర నీకడ కంపె వేడుకన్. ౮౭.

చ. అనిన నతండు లేఁతనగ వాననమందు నిగుర్పఁ గీరముం
గనుఁగొనినన్ మహీధవశిఖామణితో నది పల్కెఁ నేర్పునన్
మనుజకులాధినాథ యొకమా ఱొకయించుకమాత్రఁ నిన్నుఁ జూ
చినచిగురాకుఁబోఁడి తమిఁ జిక్కెదొ యప్పుడ నీవు దక్కెదో. ౮౮.

చ. మనుకులచంద్ర నీదుసుకుమారమనోహరమూర్తి చూచి యే
చినతమిఁ జిక్కి చిక్కి నిజసీమకు నీ విటఁ బోకమున్న యు
వ్వనమున నున్నవేళ నె భవచ్చరితం బెఱుఁగం దలంచి తాఁ
బనిచిన దీవధూటి నలబాలవివేకము మెచ్చఁ జెల్లదే. ౮౯.

క. అలసింధుభూమిపాలక । తిలకాత్మజ కెల్లవిధముఁ దేటపడంగాఁ
దెలిపి యిటఁ దోడి తెచ్చెదఁ । బలుకులు వేయేల నన్నుఁ బంపు కుమారా. ౯౦

వ. అనిన శుకవల్లభునకు భూతలవల్లభుం డిట్లనియె. ౯౧.

క. నీకోలఁది నలువరాణికిఁ । గా కొరులకు నెట్లు తెలియఁగా వలయు నవన్
లోకమున నెవ్వి యైనను । నీకు నసాధ్యములు గలవె నిర్మలహృదయా. ౯౨.

క. నినుఁ బాసి యొంటి నే నీ । వనమున నిలుపోపఁ జాల వనితామణికిన్
మనల నెఱిఁగించి రమ్మా । యనఘా కను ఱెప్ప వేయునంతటిలోనన్. ౯౩.

ఉత్సాహ. అనుచుఁ బల్కి చిల్క ఱేని నవనినాథవర్యుఁ డ
వ్వనితచేతి కిచ్చి కీరవరుఁడు మంజులోక్తి మీ

యనుఁగుబోటితోడఁ జెప్ప నడుగఁబడ్డపద్ధతుల్
చను మటన్న సంభ్రమించి జలజనేత్ర పోవుడున్. ౯౪.

ఉ. అంతకుమున్న కాంతిమతి యాత్మపురంబున కేగి యొక్కయే
కాంతవిహారసౌధమున నాత్మసఖీజనుల న్వొలంగి సం
క్రాంతదృఢానురాగము విగాఢముగా నిలుపోప కమ్మహీ
కాంతుమనోజ్ఞయాపగుణగౌరవముల్ మదిలోఁ దలంపుచున్. ౯౫.

క. తరుణులు తలుములు పెట్టుచు। సరగునఁ దోతేరఁ దెలియఁ జాలినమతిఁ ద.
త్పురమును జేరు నెఱింగినఁ। బరితాపము కొంత డిందు పడదే నాకున్. ౯౬.

సీ. అక్కుమారకుని నింకొక్కమా రెదిరించి కన్నులారఁగఁ జూడఁ గల్గు నొక్కొ
యా రాజసర్వజ్ఞు నభిరామగుణములు వీనులు చల్లఁగా విందు నొక్కొ
యామానినీమన్మథాకారు బిగియారుకౌఁగిట నుండంగఁ గాంతు నొక్కొ
యామేరునగధీరుతో ముచ్చటలు దీఱ సరససల్లాపంబు దొరకు నొక్కొ
యాకళాపూర్ణిమాచంద్రు నాసమగ్ర। భోగదేవేంద్రు వరియించి పొంది పొసఁగి
కోలఁది యిడరానికోర్కులఁ గలసి మెలసి। నిలువఁ గలుగుట యది జన్మఫలము గాదె.

ఉ. అవ్వల నుండునో కడచి యవ్విభుఁ డవ్వలి కెందుఁ బోవునో
యెవ్వరిఁ బంపుదుఙ్ దెలియ హెచ్చినమచ్చిక పిచ్చలింపఁగా
నెవ్విధి నిల్చుదాన మది నెట్టుభరింపుదు నివ్వటిల్లునీ
నెప్పి నెవ్వగం గడవ నేరుతు నెద్దియుపాయ మింక కేటన్. ౯౭.

చ. చెలులకు నామనోరథము చెప్పిన నేమని గేలిఁ బుత్తురో
తలఁకెడు నామనంబుఁ గని తల్లియుఁ దండ్రియు బుద్ధి నేమిగాఁ
దలఁతురొ రాజకన్యకలధర్మము గా దిది యంచు బంధువుల్
పలుచనగాఁగఁ జూతు రొకో పాయపుఁగోరిక లేమి చేయుదున్. ౯౮.

చ. తలఁపున నాథునిం గలసి తా నది నిక్కముగాఁ దలంచి మిం
చులఁ దులకించుమోవిపయి సోఁకినకెంపులు గప్పి పుచ్చె నె
చ్చెలి మఱువెట్టఁగాఁ దలఁచి చిత్రగతాబ్జము మూర్కొనంగ ని
చ్చలు గుఱిచేయు నవ్వికచసారసలోచన ప్రేమ మే మనన్. ౧౦౦.

క. అమ్మాడ్కి నేకతంబున। నుమ్మలికం బొగులుచున్న యువిదం గని యో
యమ్మ యివి మిగులఁ గ్రొత్తలు। పొమ్మని వెఱఁగంది యపుడు బోఁటులు తమలోన్.

ఉ. కంటిరె యమ్మలార! యువగాఢము దీనివియోగవహ్ని దా
ర్వంటఁ దొలంగి పోవలయుఁ గ్రేవకనన్ వలవంత లింక నే

వెంట భరింప వచ్చు మనవీరఁడిబుద్ధుల నేమి చెప్ప న
ట్లొంటి వసించియున్న పతియూరును బేరు నెఱుంగఁ బోలదే.

ఉ. ఎచ్చటనుండి వచ్చె నిపు డీమధుమాసము వచ్చుఁ గాక మా ౧౦౨.
కిచ్చ వనీవివాహారమున కిప్పుడ యేటికిఁ బుట్టెఁ బుట్టెఁగా
కచ్చటి కప్పు డన్నరవరాగ్రణి రాఁ గత మేమి యింతలోఁ
బచ్చనివింటివాఁ డొక నెపం బిడి కత్తులు నూర నేటికిన్.

సీ. విరహాపన్నగఫణావిహరణం బన వేఁడియూర్పులఁ బయ్యెద యొయ్యఁ గదల ౧౦౩.
ననురాగజలధిసంజనితఫేనచ్ఛాయ లన మేనివెలిచాయ లతిశయిల్ల
గాఢచింతాలతాకలికాకదంబకం బన ఘర్మకణజాల మంకురింప
నురుమోహతిమిరఖద్యోతంబు లనఁ గాఁక బెట్టుకుంకుమ తేర్చి బేఁటు లెగయఁ
గుటిలకుంతలి యున్న యిప్పటి తెఱంగు। ప్రాణపద మైనమనకుఁ జెప్పంగ నేల
చాల నట్టింటిపగ యైనశంబరారి। యట్టివానికి మది దయ పుట్ట కున్నె.

వ. అని చేరం జనుదెంచి. ౧౦౪.

సీ. కలికిరాచిలుకఁ జెక్కిలి నొక్కి యూఱార్చి ముద్దాడ వేటికి ముద్దులాడి ౧౦౫.
పసిఁడివీణియ గూర్చి పంచమశ్రుతిమించ మ్రోయింప వేటికి మోహనాంగి
నీలాలు గప్పుపెన్నెఱికొప్పు నొప్పుగాఁ గీల్కొల్ప వేటికిఁ గేకియాన
గొనబుగాఁ దిలకంబుఁ గొనగోరఁ దీర్చి యద్దము చూడ వేటికిఁ దలిరుఁబోఁడి
ప్రోదిరాయంచ రమ్మని బుజ్జగించి। యాట నేర్ప వదేటికి నంబుజాక్షి —
మారువేదనఁ దెరలెడివారిఁ దెగడు। నీకు నీరీతిఁ జెల్లునే నీలవేణి.

అని పలికి కలికి తొయ్యలి। తనుసంతాపంబు వాపఁ దలఁచి విసవిసన్ ౧౦౬.
జని బిసవిసరముఁ జిగురులు। ననలుం బుష్పాళ్ళుఁ దెచ్చి నైపుణి మెఱయన్.

అబ్జలజపత్త్ర నేత్రలు। గొజ్జఁగినీ రుప్పతిల్లఁ గులికినవిరిపూ ౧౦౭.
సజ్జపయిఁ దార్చునప్పుడు। లజ్జావతి వాడి యొరగులత యనఁ బరఁగెన్.

తరుణి నటఁ దార్చి పైపై। నరవిరులం గ్రుమ్మరించి రంగనలు రతీ ౧౦౮.
శ్వరమధురధనుర్నిరద। కరకాకాంతములభంగిఁ గానంబడఁగన్.

రెంగావి గట్టె నెచ్చెలియోర్తు మానంపురవి గ్రుంక నగుసాంధ్యరాగ మనఁగ — ౧౦౯.
స్మారరజ మొకకాంత చల్లె వియోగదహనమహాకీర్తిమహిమ యనఁగఁ
వలు కన్నుల కలఁది యొత్తె నొకర్తు ప్రాణవాయువు లోని కడఁచె ననఁగ
కుమల్లియ లొకపాలఁతి రాశిగఁ బోసె నంగజభూతో పహార...

నబల కీరీతి శిశిరకృత్యము లొనర్ప । నంతకంతకు సంతాప మావహిల్లఁ
జెలులు కనుఁగొని తమలోన నలబలంబు। లుడిగి నివ్వెఱఁ గంద నం దొర్తు చూచి.

సీ. చిగురాకులే కత్తులగు నేని నింతకు దగరకోయిలనోరు దెగకయున్నె
యలరుఁదేనియ వేఁడి యగు నేని నింతకుఁ గండుఁదుమ్మెదముక్కు కమలకున్నె
యరవిరులే నిప్పులగు నేని నింతకుఁ బూవిల్తునఱచేయి పొక్కకున్నె
యసదుగాలియె వెట్ట యగు నేని నింతకుఁ గమలవనం బెల్లఁ గ్రాఁగకున్నె
వనిత యేటికిఁ దేనె పైవడియఁబోలు
భామ యేటికిఁ జిగురుకై వాడఁబోలు। వనిత యేటికిఁ దేనె పైవడియఁబోలు
వెలఁది యేటికి ననలకై వెల్లఁబోలుఁ। బొలఁతి యేటికి సురటిగాడ్పులకుఁ బోలు.

క. పెదపెదమాటల నిప్పగి। ది దొడ్డకలకలముగాఁగ దేవేరియుఁ దా .౧౧౨.
నిది యెయ్యదియో చూడుము। పద మనుచుం జేర సింధుపతి వచ్చుటయున్.

క. సిగ్గుపడి మేను వడఁకఁగ। దిగ్గునఁ బూసెజ్జ డిగ్గి తెరమఱుఁగునకై ౧౧౩.
యగ్గురుకుచ వోవఁగఁ జెలి। బెగ్గిల నద్దేవి చూచి ప్రియము దలిర్పన్.

క. ఇది యేమితప్పగా నిటు। బెదరెదరే నాదుకూర్మిబిడ్డ తనమదిన్
మదనునిఁ గోరిన రప్పిం। చెదఁ జెప్పఁ డటన్నఁ బ్రీతిఁ జెలఁగి లతాంగుల్. ౧౧౪.

సీ. ఓయమ్మ నేఁడు మే ముత్సవాహ్వయకేళికాననాంతరమున గౌరి నోమఁ
జని విహారంబులు సలిపి క్రమ్మఱి రా రసాలవేదికపై విశాలనేత్రుఁ
డాజానుబాహుఁ డత్యంతమోహనమూర్తి యొక రాజనందనుం డొంటి నుండ
మన ాంతిమతి చూచి మన్మథుఁ డనుభ్రాంతి నుల్లంబు దురపిల్ల నున్నయదియు
విన్నవించితి మంతయు వెఱపు లేక। యింక మీఁదటఁ గర్తవ్య మెద్ది గలదు
దెలిసి బాలికవిభ్రాంతిఁ దీర్పఁ డనుచుఁ। జెలులు పలుకంగ నప్పు డచ్చెరువు దోఁప

క. మతిశాలి రాజశేఖర। పతి యనిపినదివ్యరత్నపంజరశుకమున్ ౧౧
జతురతఁ గైకొని యప్పడ। చతురిక యేతెంచి రాచసమ్ముఖ మగుటన్.

గీ. తరుణిచేతికి నిచ్చుట తగవు గామి
నృపతిసన్నిధి నిడి దేవ నేఁడు నేను
వనవినోదంబునకుఁ బోయి వెనుక చిక్కి ౧
రాఁగ నొకచక్కఁ జక్కనిరాజసుతుఁడు.

క. మీరాజు సమ్ముఖంబున। నీరాజశుకోత్తమంబు నిడు మన నిది యే
కారణమొ యనుచుఁ దెచ్చితి। భూరమణవరేణ్య యనుచుఁ బొలఁతి తొలఁ

క. చిలుక యపు డధిపుతోడన్। బలికెం బంజరము వెడలి భాషాలలనా
శీగద్దెనిఁ। గలకం నగఁ దగినకలికికమ్మనిపలుకుల్.

మ్యము నిర్ణయింప నగును. ఇట్టియధిక గుణము మనుచరిత్ర కవిత్వమునం దున్నదా,
చరిత్రకవిత్వమునం దున్నదా, లేక రెండిట దేనియం దెంతవఱ కున్నది యనువిచార
బ ప్రకృతవిషయము. చిరంతనప్రఖ్యాతము లగు నేతద్గ్రంథములయెడ నీయంశ
లో రుచి భేదరీబు లింతకమున్నె బలపడి యుండుటంజేసి, యిట్టి విమర్శనమూలముగ
కు భిన్నసిద్ధాంత మేదేని యేర్పఱుపఁగడఁగుట, యిట్టివారి నందఱను మెప్పించుట
పడదు. లోకములో విమర్శకార్యమే గడునిష్ఠురపుఁబని. అందు నీకవులలో నొ
ంటె వేరొక్కరి కధిక గౌరవపదవి గల్పించి కొనియాడుటకు చదువరులలో నిరుఁ
గలవా రేర్పడియున్నపట్ల నిట్టికార్యము కష్టతరముగఁ జూపట్టును. ఇట్లని గ్రంథవిమ
ర్శనము వెలయింపక యుండవచ్చునా ? మానుషస్థితివృద్ధికివలెనే భాషాభివృద్ధికిఁగూడ
విమర్శన మత్యంతావశ్యకము. లోకభాషలలో నెల్ల నిప్పు డత్యున్నతిఁ దాల్చియున్న
యాంగ్లోభాషయందు విమర్శికలపేరిట నున్నగ్రంథప్రపంచమే యిందుకు దృష్టాంత
ము. ఒక్క షేక్సిపియరు విషయమున చూచితిమేని మూలముకంటె విమర్శనగ్రంథము
ల్క్రమ ముఁగు లెక్కుడుగ నున్నది. ఈవిమర్శనకోటియే యీభాషను దినదినాభివృద్ధి
నొందించుచున్నది. "దేశభాషలలో నెల్ల తెలుఁగులెస్స" యని కొనియాడఁబడు మనభాష
దన్ననో, ఆదినుండియు నొక్కటేపుంతగ కావ్యముల పేరిటివి బయలువెడలు
చయేగాని "కవితాసార మెట్టి లక్షణములుగలది" "యిందుకు ప్రాచీనాధునిక
కల్పనాధోరణు లెట్లున్నవి" యను విమర్శగ్రంథము గఱవుగనున్నది. ఇటీ
కొకటి ండువిమర్శిక లాధునికగ్రంథములపైఁ బొడసూపినను "విద్యా వివా
" యనుటకు ప్రతి యగుటయేగాక భాషాపురోవృద్ధికి ప్రయోజనములుగ నెల
జాలకుండెను. భాషాభిమానైకతత్పరు లిట్టివిమర్శకోటిప్రయోజనముల నేమర
విమర్శకారణముననె కవికిఁగల నిజమైనమహనీయత పైకివచ్చును. విమర్శ
చేత యథార్థశోధనాశక్తి విస్తరించును. కాగడదీప్తి కదిపినకొలఁదిని హెచ్చు
బంగారము పుటములకొలఁదిని వన్నె మీఱునట్లును, సత్కవిత్వమును తఱచిన
నెఱయుచు నం దుండి నూత్నవిశేషములు పొడసూపును. షేక్సిపియరు
బ ద్రిప్పినపుడును, విమర్శనామూలకముగ శ్రద్ధాళులమై పరీక్షించు
నేదమును చూడుఁడు. కవినిరాసనము, విమర్శకునికార్యముగ నెంచరాదు.
ముగ తన కొండుసంబంధము లేని పూర్వకవులకావ్యవిమర్శనముల
నికేఁ ద! నగుణాగుణకథనమునకు వేరుకారణ ముండదు. ఈ

పండితులు నిజ 'కృతిరత్న' మూలకముగ నిట్లు ప్రశంసించుచున్నారు:—

కం. తనమొగము దనకు నగపడ । దనువుగ నద్దమునఁగాక యటు లగుట మహా
ఘనుఁడైనను గవి యొరుచే। తన దెలిసికొనంగ నగును తనతప్పొప్పుల్.

గీ. నెమ్మిమైఁగనఁ గృతిని గుణమ్ము లెల్ల। నగుపడుం; బగచేనైన నన్నిదోష
ముల, టుగావున నారెంట మొనయ కాత్మ। గృతివిమర్శకు లగువారు హితులు

ఇఁక కవితాతారతమ్యముల విమర్శించుటకు ముందు, 'నిజమైనకవిత్వమన
ది' యను నొకపరిమాణమును విమర్శకుఁ డేర్పఱుపవలెను. సత్య మేభాషయందు
నొక్కటిగనె యుండును గనుక నీపరిమాణము (Standard) సర్వభాషాప్రమా
సమ్మతముగను, సకలజనానుమోదంబుగను, ఉండవలయును. ఇట్టిపరిమాణ మొక
యేర్పడునెడల విమర్శనము బంగరువన్నెఁ దెలియుగీటురాయివలెను, వస్తుగురు
మరయుత్రాసువలెను, సత్కవితాసారమును తదితరమునుండి వేఱుచేసి చూపఁ గ
గును. ఇట్టి సత్కవితావివేచనము విస్తరించునప్పుడే నాగరికతామహోన్నతి
యాంగ్లేయాదిభాషాకవిత్వముతోఁ జెలిమి వాటింప మనయాంధ్రభాషాకవితామత
గూడ సుసాధ్య మగును. కావున విమర్శనాఫలము దురభిమానగ్రస్తవిద్యా
హముగఁ బరిణమింపక భాషాపురోవృద్ధికె కారణంబుగాఁ జూచుట భాషాభి
గోరువారి కెల్లరకుఁ గర్తవ్యము.

ప్రకృత విమర్శనీయకావ్యములలో, మను వసుచరిత్రకవితాసారముల తార
ములనిరూపించుటకుఁగూడ 'నిజమైనకవిత్వ మనునది యెట్టిది? కావ్యమనునది గ
డఁదగును? కావ్యకవితాఫలంబులును ప్రయోజనములు నెట్టివిగ నుండవలయు
నీయంశముల నిర్ణయించుటకు సకలజనానుమోదం బగు పరిమాణప్రమాణమున
మేర్పఱుచుకొనవలెను. ఇట్టిపరిమాణప్రమాణమునకు మన మెల్లర మేకీభావమ
యింతు మేని, యిందున కీకావ్యములలోనే యది యెంతవఱకు సరివచ్చునో
ముగ నిర్ణయింప నగును. ఇట్టిపరిమాణము ప్రకృతనిర్ణయమునకె గాక స
నిందు కనువగు సత్కవిత్వము మెందుకొని యున్నదియు, లేనిదియునుగు
పఁదోడగునుగనుక భాషాభిలాషుల కీవిచారము వేసటఁ బుట్టించదని న

కవితానిర్ణయము, కావ్యస్వరూపము—నిజమైనకవితాసార మి
పించు ప్రత్యేకగ్రంథ మేదియు మన యాంధ్రభాషయందుఁ గానరాదు.

గాని, కవిత్వమన, మూల మెట్టిదో, యందు లోకమున కొదవుమే లెట్టిదో, క
నకు విషయ మెట్టిదిగ నుండవలయునో ప్రత్యేకముగ నే గ్రంథముగాని నే
యుండలేదు. ఇట్టిచో నీప్రకృతపరిమాణమును నే నేయాంధ్రగ్రంథపరిమాణమ
చూపఁగల్గుదును! ఇట్టి యభావముచేత నేగదా యెవ్వరేని కొన్నిగణములన
కొని, మఱి కొన్ని నిఘంటుపదములను సంగ్రహించి, యతిప్రాసల నెట్లో
-డి యం దిమిడ్చి యీవలఁ కున్న యిట్టి మఱియొకగ్రంథమును మాతృకగాఁ
యేదేని యొకకబ్బ మల్లిన నట్టివారి నెల్ల మహాకవీశ్వరులుగ మన తెలుఁగువారు
వహించి, కొని యాడుటకును, కాదన్నవారిపైఁ గలహించుటకును గారణమగుచ
ఇట్లగుటచే, మనప్రకృతపరిమాణసిద్ధికై, ప్రాచీనకాలమునుండియు,
మహాకవులచేఁ గవిత్వసామాన్య మె ట్లుత్పన్నము చేయఁబడి, లోకాభివృద్ధి క
యోగింపఁబడుచు వచ్చెనో మన మూహింపవలసి యున్నది. మన మిట నను
చూడవలసిన దొక్క యాంధ్రకవితాప్రవాహమార్గమే యయ్యును, ఇదియు
త్కవితామహాస్రవంతికి శాఖాసదృశంబ యగుటం జేసి, మన మిందుఁ ప్ర
మాంధ్రకవితాజననాభివృద్ధిస్వభావములఁగూర్చి విచారించినను, లేక, కవిత్వసా
స్వభావలక్షణములఁగూర్చి విచారించినను, మన కొక్కటియె యగును. ఇందుక

ఆదికాలపుఁబురుషులలో గ్రంథకర్తయని పేరు తెచ్చుకొనుపనికి మాత్రమె
త్వము చెప్పినవా రెవ్వరును లేరు. స్వభావజ్ఞానసంపదచేఁ బరిణతిగన్న య
కవుల నిర్మలమనస్సీమలందు సహజధర్మముగ లోకవృత్తబోధనారూప ము
డొకమహనీయవిద్య యుదయించి, యం దణఁగియుండుటకు మిక్కుటమై,
మునఁ గవిత్వరూపమునఁ బరిణమించి వ్యాప్త మగుచువచ్చినది. ఇట్టిమహనీయుల
మనోదర్పణముల సహజముగఁ బొడసూపు నర్థధర్మముల నెదుటివారి మనస్సు
దార్క్షణముగ బోధించుపనికి నాకాలపుకవులకవితావిద్యకిప్పటినియమసూత్రబ
లును, వన్నెలును, అనావశ్యకమై యుండెను. మానుషస్వభావసమర్థ
ండిన మనోహరముగఁ బ్రపంచవృత్తము నడుచునో కవియగువాఁడు తన
వమార్దవముచే నూహించుకొని యాయంశములు వెలయించుపనికి కావ్య మని రా
కల్పించి, యుద్దేశితార్థము లెదుటివారిమనస్సుల కెక్కున ట్లుపన్యసించి లోక
గాయకుం డగుచు వచ్చెను. ఇట్టికవులఛందోవిద్య సర్వజనమనోహర మగుట క
భావమధురిమయె సహకారి యగుచువచ్చెను. కవితాధార సహజముగ నుదయి
పినదియెగాని, తెచ్చిపెట్టుకొంద మన నలవడునది గాదు. బొంగురుగొంతువాఁ
శాస్త్రము నేర్చినను, అప్పుడుపాట సంగీతముగ రుచిగొల్పఁజాలుఁగదా! మ

కు, కంఠనాళములతీరును కంఠస్వరసహజమార్దవమును నెట్లు నైసర్గికముగ లెనో, సత్కవిత్వమునకును, సహజపాటవ మగు కొండొక మేధాసంపద ద్ధముగఁ బట్టుపడవలెను. పుట్టుకవిత్వ మనియు, పెట్టుకవిత్వ మనియు నుండ నుజుఁడు కవియై పుట్టనగును గాని. యొండువిధముగ నట్లు చేయఁబడఁజాలఁ యే తథ్యముగ 'సహజ' పాండిత్యధురీణు లనియు, వరప్రసాదలబ్ధకవితా లనియు, మహాకవు లెన్నఁబడుట యత్యుక్తిగాక కవితామహనీయత యప్ప' ము నేర్చుకొంద మన నలవడునది గాదనియు, ప్రకృతిధర్మపరిశోధనమునందును, గవన్మహిమానుభవమునందును, మనుజునిజీవచింత యంతయు సహజానురాగమున యమై యుండుటకు నీశ్వరాయత్తమగుసత్ఫలముగ నీయుత్తమశక్తి యొకయావేశరూప న నుదయింపవలెననియు, సూచించుచున్నది. జీవప్రకృతిపరిశోధనాకారణమునను, భ ద్గుణమహిమానుభవరూపంబునను, ఇట్లుదయించిన సత్కవితావిద్య, జీవజంతుస్వభావ ష్టవ్యాపారములను జక్కఁబఱుచుటకును భగవన్మహిమానుచింతనమునకు మానవహృద ములఁద్రిప్పుటకు నే తోడగును. కవితావిద్యకంటె మానవునియంతరాత్మ కాప్యాయన గ నుండుసద్విద్య వే రొండు లేదు. మానవుని ప్రకృతి యెట్టిదో, యవస్థాభేదములం ది యెట్టివికారముల నొందుచుండునో, మనుజుల పరస్పరవ్యాపారము లెట్లుండిన లోక యంత్రము మనోహరముగ నడుచునో, జీవునియైహికచింత లెట్లు ప్రయుక్తములు గా నోపునో కవితావిద్య హృదయతార్కాణము గావించి నట్లితరశాస్త్రవిద్యలు పని చేయఁ జాలవు. ఇట్టివిద్యామహిమ పట్టుపడినవాఁ డితరధనము నపేక్షింపఁడు. హృదయసంతుష్టి నెందుగఁగలిగి విశ్వశ్రేయస్సంపాదనమునకె కవిత్వకల్పనఁ జేయును గాని మానవ వృత్తిం బాసి ధనమదాంధులయాశ్రయమునకుఁ గడఁగి ద్రవ్యోపపత్తికిని పేరు దెచ్చు కొనుటకును బాటు పడఁడు. అట్లగుటనే మనయాదిమకవులలో నొక్కఁడగు బమ్మెర

తనామాత్యుఁడు:—

బాలరసాలసాలనవపల్లవకోమలకావ్యకన్యకం
గూళల కిచ్చి యప్పడుపుకూడు భుజించుటకంటె సత్కవుల్
లికు లైన నేమి? గహనాంతరసీమలఁ గందమూలగౌ
ళికు లైన నేమి? నిజదారసుతోదరపోషణార్థమై.

లోకమునకుఁ బ్రకటించుచు, సంతుష్టాంతరంగుఁడై నేల దున్నుకొని పొట్టఁ బో చు నమూల్యకవితాధనమును మనకుఁ గూర్చిపెట్టినాఁడు. భౌతికవ్యాప ంధురము లగుపట్టణముల రోసి పల్లెల నిట్టి స్వచ్ఛందజీవనముచే స్వాభావికనిర్మలవ ృత్తులఁ గాపా మహాకవి యై వెలసినయాతనిజీవనవృత్తి, యిట్లె య

రాజగృహమునందుండి, రోజును రాజసభకు వచ్చి రాజకార్యము లనేకములు ని
ర్వహించుచుండుటవలన జగదేవునికీర్తి దినదినము వృద్ధినిజెంది, సభవా రందఱును, అ
నినే ప్రేమించుచుండిరి. వాఘేలీకుమారుఁ డయినరణధవళుఁడు చిన్నతనమునా
నుండియు వెఱ్ఱివానివలె నుండుటచేత వాఁ డెవరికిని ప్రియుఁడు గాకపోయెను. ఇ
తనకుమారునిఁ జూచి యందఱు అసహ్యపడుదు రనియుఁ దనసవతికుమారుని నంద
ప్రేమించెద రనియుఁ జూచి, యిటులనే కొన్నిరోజులు జరగ నిచ్చినయెడలఁ దనకుమా
రుని వెడలఁగొట్టి జగదేవుఁడే రాజగు ననియు వాఘేలిరాణి తలంచెను. జగదేవుఁ
ల్లియగు వాఘేలిరాణిని సదా సంతోషపెట్టవలయు ననియు, తనపం
శ వాత్సల్యము నుంచవలయు ననియు, నెల్లప్పుడు ఆమెయంతఃపురమునకు
మెకరుణను బడయుటకు ప్రయత్నించుచుండెను. ఇట్లు తనయంతఃపుర
కరణముతోఁ బలుమారు వచ్చెడిబాలునిపై గొప్ప నెప మొక్కటి మో
పుట్టునటులఁ జేసి, వాఘేలియా జగదేవుని రాజ్యము వెడలఁగొట్టించెన
హారుఁడు ఒకగుఱ్ఱమును, తన యాయుధములనుమాత్రము వెంటఁబు
మను స్వతంత్రసంస్థానమునకు వెళ్ళి, యచ్చటిరాజువద్ద నేదియైన న
పాదించుకొనవలయు నన్నయుద్దేశముతో నాసంస్థానమునకు బయ
ని యంతలోఁ దన సహధర్మచారిణియగువీరమతినిఁ జూచి, యామె యను
ప్రాణమునకు వెళ్ళుద మని తలఁచి, గుఱ్ఱమును టుకుటేడాపట్టణము వైపున
ఇట్లు జగదేవుఁడు బయలుదేరి కొన్నిదినములకు, టుకుటేడాగ్రామ స
న్న యొకయుద్యానవనము చేరెను. అచ్చటికిఁ జేరువఱకు సాయంకాల
నను, గుఱ్ఱము ప్రవాసముచే నత్యంతాయాసము పడినందువలనను,
లము శ్రమదీర్చుకొని, రాత్రి వెన్నెలలో గ్రామము చేరవచ్చునని దలఁ
డాయుద్యానములోనికి వెళ్ళి, గుఱ్ఱమును విడిచి, తాను ఫలాహారము
ం?

జగదేవుని వెడలఁగొట్టినతరువాత వాఘేలీరాణి వెంటనే కొందఱుబ
ధనాశఁజూపి, జగదేవునిఁ ద్రోవలోఁ దెగటార్చి రండని వారిని బంపెను
వుఁడు వెళ్లినదిక్కునకె వారు వెళ్లిరి; గాని తనసవతితల్లి తనను జంపుటక
మనుష్యులను బంపునేమోయని తలఁచి, జగదేవుఁడు, పెద్దత్రోవనువిడిచి
నడుచుచుండెను. గనుక వాఘేలీ పంపినమనుష్యుల కతఁడు త్రోవలోఁ గ
కాఁడు. పైనివర్ణించిన యుద్యానవనములో నిదురించినపుడు ఆనలుగురువ
ప్రవేశించి, నిదురించుచున్న రాజపుత్రుని బంధించి యడవిలోనికిఁ గ

కలో దైవవశమున వీరమతియు, నామె చెలికత్తెయుఁ బురుషవేషములు వేసికొని,
టాడి యావనములోనికి వచ్చిరి. అప్పు డచ్చటిసేవకజనము లామెతో నెవరో రాజ
త్రుఁ డచ్చటికి వచ్చెననియు, నిద్రించుచున్న సమయమున నతనిని నలుగురుదొంగలు
ట్టుకొని పోయిరనియుఁ జెప్పిరి. ఆమాటలు వినినతోడనే వీరమతియు నామెచెలికత్తె
ను దొంగలుపోయినత్రోవనె వారారాజపుత్రుని విడిపించ, గుఱ్ఱములను పరుగెత్తిం
చిరి. కొంతదూరము పోయినతరువాత నొకయరణ్యములో నా శూరస్త్రీలు, కాలుచే
తులు కట్టఁబడియున్న జగదేవుని నడుమ పెట్టుకొని యతనిని జంపవలెనా వలదాయని
తమలోఁదాము వాదించుకొనుచుండినచోరచతుష్టయమును గాంచిరి. పురుషవేష
పీ రిద్దరిని జూచి దొంగలు వారివద్దిధనము తీసికొనవలెనన్న యిచ్ఛచే వారిమీ
కాని వీరమతియు నామె సహచరియు భీతినొందక వారిపయి తమ కంక
ల్లములను బ్రయోగింపసాగిరి. ఆదుష్టులు చేయఁగలిగిన ప్రయత్నములఁ
రిలో నొకఁడు వీరమతిచేఁ జచ్చెను; మఱియొకఁడు చెలికత్తెయొక్క
ముపలనఁ దొడ తెగి క్రిందఁ గూలెను! వీరిగతిఁ జూచి మిగిలినయిద్దరును
ప్పుడు వీరమతి జగదేవునిబంధనములు విప్పి, యతఁడు తనపెనిమిటి
ని, తా నెవరో చెప్పక యతనిని గ్రామమునకు రమ్మని యాగ్రహము
కొనిపోయెను. అచ్చటికి వెళ్లినతరువాత తననిజస్వరూపముఁ జూపఁగ
రక్షించినది తనయర్థాంగియేయని తెలిసికొని, జగదేవుఁ డత్యం
డయ్యెను. అప్పుడు వీరమతి "మాకుఁ దెలియపరచక యిటుల నొక్క
కారణంబేమి"యని భర్తను అడిగెను. అందుపయి నతఁడు తనవృత్తాంత మ
నన్నుఁగొనిపోయినదుష్టులు మాసవతితల్లిగారిచేఁ బంపఁబడినవారు.
నిచ్చట నుండినపక్షమున, నీయన్నగారు మాతండ్రికి సామంతుఁడుగా
వాటిల్లును, గనుక నేను పట్టణసంస్థానమునకుఁ బోయి యచ్చట ను
పాదించుకొని, నిన్నుఁ బిలిపించుకొందును. పోవుటకు ననుజ్ఞయిమ్ము
అందుపయి వీరమతి, తన్ను వెంటఁదీసికొని వెళ్లవలయునని తొందర పెట్ట
ందుమీఁద జగదేవుఁడు బావమఱఁదియగు బిరజునిసమ్మతిఁ బుచ్చుకొని,
ంటఁదీసికొని పోవుటకు సమ్మతించెను. వెంటఁ గొంతసైన్యముఁ దీసికొన
బిరజుఁడు బలవంతపెట్టెనుగాని, య- జగదేవుఁడు సమ్మతించక
ర్యాభర్త లిరువురు రెండుగుఱ్ఱములపయి నెక్కి, యుద్ధమునకు నుపయో
లను వెంటఁ దీసికొని, పట్టణమునకు బయలుదేరిరి.

ప్రవాసము చేయుచు వా రొకనాఁడు మధ్యాహ్న మొకయూరిలో దిగి

యీయడవిలోకి వచ్చి పెద్దపులులచే బాధితుల మయితిమి." ఇట్లు వారిచేఁ దనతల్లి క్షేమసమాచారమును తనను వెదకుట కయి తనతల్లిగారు తన కత్యంతప్రియుఁ డగు ధీరసింహునిఁ బంపిన దనియును విని, జగదేవుఁ డత్యంత ముదితుఁ డయి ధీరసింహుఁ డెచ్చట నున్నవాఁడో యచ్చటికిఁ దీసికొనిపొండని వారి నాజ్ఞాపించెను. వారిలో నొకఁడు ముందు, నడుమ జగదేవ వీరమతులు గుఱ్ఱముపయి, వారివెనుక నింకొక సేవకుఁడు, ఇట్లు నడుచుచు, కొంతదూరము వెళ్ళినతరువాత వారికి నెవరో గుఱ్ఱపురౌతులు, ఎనిమిది పదిమంది యెదురుగా వచ్చుచున్నట్లు గానిపించిరి. వారు ధీరసింహుని మనుష్యులేయని నమ్మి జగదేవాదులు వారిరాకకు నెదురు చూచుచు నిలువఁబడిరి. కాని కొంతసేపటికి వచ్చెడివారు తమకు మిత్రులుగాక, యెవరో శత్రువులని తెలిసెను. అప్పుడు జగదేవ వీరమతులు శస్త్రాస్త్రములను సవరించుకొని యుద్ధమునకు సన్నద్ధులయిరి. వారివెంబడి నున్న సేవకులు కొన్ని రాళ్ళను పోగు చేసికొని యచ్చట నున్న యొకవృక్షము నెక్కి శత్రువులపయి రాళ్ళు రువ్వసాగిరి.

ఇంతలో నాగుఱ్ఱపురౌతులువచ్చి, యాదంపతులను జుట్టుకొనిరి. వా రెనిమిది ంది యున్నందున వారితోఁ బోరి గెలుచుట యసాధ్యమని తలఁచి, జగదేవుఁడు రు తమపయికి రాకుండ ఖడ్గము తనచుట్టు త్రిప్పుకొనుమని తనభార్యకు సూచించి, ను అదేప్రకారము చేసెను. వీరిలో వెనుక జగదేవుని బట్టుకొనిపోయినవారిలోని డొకఁ డున్నందున, వీ రందఱును వాఘేలీరాణీగారిచేఁ దమ్ము చంపుటకు నం ఁడినవారని వారు గ్రహించిరి. ఇట్లు కత్తి చుట్టుఁద్రిప్పుకొని యాత్మసం చేసికొనుచున్న యాదంపతుల పయి నాశత్రువు లనేకబాణములు గు ని యవియన్నియు వేగముతోఁ ద్రిప్పఁబడుచున్న ఖడ్గముచే ఖండితము లగ యమున వారిశరీరమును స్పర్శించుటకు వాయువుదేవునికిఁగూడ శక్యఁ ను. ఇట్లు మహావేగముతోఁ గత్తి కొంతసేపుద్రిప్పి, డస్సి యిఁకనటుఁ సేయుట యశక్యమని తలఁచి వీరమతి, వారుచుట్టిన యావరణమును పగు కిఁబోవ యత్నించెను ; అటులనే సేయుటకయి పతికిని సూచించెను. వా రిరు డుప్రక్కల నావరణమును బగులఁదీయుటకై యత్నింపఁ జొచ్చిరి. వీరమతి వుల నాయకునిపయి నొకబాణము నేయఁగా నతఁ డాబాణమును దప్పించు సూబాణము దగిలి వానిగుఱ్ఱము కూలెను. ఆగుఱ్ఱము కూలఁగానే యతఁ మూర్ఛిల్లెను. ఇట్లు వీరమతిచేఁ దమనాయకుఁడు భంగపడుటచూచి ఱు క్రోధావేశపరవశులై యాయబలపైకి నురికిరి. వీరందఱు జిట్లొక్క యు వీరమతి వారితోఁ బోరాడెనుగాని, యావలకు ఖడ్గము

భోజనము చేసి, విశ్రమించి, యచటివారిని పట్టణమునకుఁ ద్రోవ యేదియని యడుగఁగా వారు రెండుదారులు గలవనియు, నందొకదారిలో మనుష్యులనుదినా రెండు బెబ్బులు లున్నవనియుఁ జెప్పిరి. అప్పుడు పులు లున్నత్రోవనే మనము వెళ్ళి, వానిని వేటాడి చంపి లోకుల కుపకారము చేయుద మని, వీరమతి జగదేవునితోఁ జెప్పెను. భార్యయొక్క శౌర్యోత్సాహములను జూచి జగదేవుఁడు సంతసించి యాదారినే వెళ్ళుటకు సమ్మతించెను. వా రాత్రోవను నాలుగుక్రోశములదూరము పోఁగానే వారు "ఈక్రూరమృగమును జంపి మాప్రాణములను రక్షింపుఁడి" యన్నధ్వనిని వినిరి. ఆ శబ్దము వచ్చెడిదిక్కునకు వా రిరువురు తమగుఱ్ఱములను ద్రిప్పి కొంతదూరము వెళ్ళి, దూరమునుండి చూడఁగాఁ బెద్దచెట్టుపై నిద్దరుమనుష్యులు కూర్చుండి గజగజ వడఁకుచున్నా రనియు, క్రింద నొకపెద్దపులి బొబ్బలు పెట్టుచు, నెగురుచు, భయంకర మయినరూపమును దాల్చి చెట్టుపై నున్నమనుష్యులను క్రిందఁ బడవైచుటకుఁ బ్రయత్నించుచుండె ననియుఁ గానవచ్చెను. ఇటులఁ జూచి వా రిరువురు ఆపులిని సమీపించి యొకపొదచాటునుండి, దానివీపునకుఁ దగులునట్టుగా బాణము వేసిరి. అంత నాపులి వృక్షముమీఁది మనుష్యులను వదలి, వెనుకకుఁ దిరిగి తనను నొప్పించినదంపతులపైఁ నురికెను. అంతలో జగదేవుఁడు మఱియొకబాణము వేయఁగా నది తప్పిపోయె. అందుచేత నాపులి మఱింత గర్జించుచు, జగదేవుని సమీపించెను. అప్పుడు వీరమతి తనచేతిబల్లె మాపులిపొట్టలోఁ గ్రుచ్చఁగా నది క్రిందఁబడి ప్రాణములు విడుచుచు పెద్దగా బొబ్బరించెను. ఆఘోరశబ్దమును విని, పొదలలో నున్నయాఁడుపులి యొకటిఁ బెద్దగా నరచుచు, తనప్రాణనాయకుని సహాయమునకు వచ్చెను. ఆ దంపతులు గూడి యాపులినిగూడఁ జంపిరిగాని దానిగోళ్ళచే గీఁకబడినందున గుఱ్ఱ మాబాధచే మృతిఁ బొందెను. అందుకు జగదేవుఁడు మిక్కిలి చింతించి యాగుఱ్ఱముపయి పచ్చడము దానిపై కప్పెను. చెట్టుపయి నున్నయిద్దరుమనుష్యులును దిగివచ్చి, తమప్రాణదాతలకు నమస్కరించిరి. మీ రెవ్వ రని జగదేవుఁడు నడుగఁగా వా రిట్లు చెప్పిరి. "ఉదయాదిత్యమహారాజుగారి రెండవకుమారుఁడు జగదేవుఁ డిరువదిదినముల క్రిందట నేకారణమువలననో యింటినుండి, బయలు దేరి యెవరికిఁ జెప్పక యెచ్చటికో పోయినాఁడు. అతనితల్లియగు సోళంకిరాణి యతనిని వెదకుట కయి ధీరసింహుఁ డనుమంత్రిని బంపినది. మేము ధారానగరమువద్దనుండు పల్లెలోని వారము. ప్రవాసములో నందఱికంటె ముందు పోయి భోజనాదులు సిద్ధము చేయుట కయి ధీరసింహుఁడు మమ్ము వెంబడి తెచ్చినాఁడు. నిన్న మేము ధీరసింహునకంటె మొదట బయలుదేరి, ముందటిగ్రామమునకుఁ బో

త్రిప్పిత్రిప్పి యలసియున్నందున నాఘోరకలహములో నాచేతిపట్టువీడి ఖడ్గము క్రిందఁబడెను. దానిని తీసికొనుటకై యామె ప్రయత్నించునంతలో రెండుబాణములువచ్చి యొకటి యామెకాలికిని మఱియొకటి యామెచేతికిని తగిలెను. వానిని దీయుటకై యత్నించుచుండ నొకఁడు వెనుకనుండి వచ్చి యామెమెడఁ బట్టుకొనెను. ఇందుపై నామెమూర్ఛిల్లెను గానియింతలో జగదేవుఁడుతనఖడ్గముచే నాదుర్మార్గునిరెండుచేతులును దునిమి, తనప్రియభార్యను విడిపించుకొనెను. ఇఁకజగదేవునకు మూర్ఛిల్లిన భార్యను రక్షించుకొనుటయు, శత్రువులతో యుద్ధముచేయుటయు నను రెండు పనులు చేయవలసివచ్చెను. ఇట్లు జగదేవుఁడు తనశౌర్యమంతయుఁ జూపుచుండఁగా ధీరసింహుఁ డిరువదిగుఱ్ఱపురౌతులతో నదేమార్గమున వచ్చుట సంభవించెను. ఆయన జగదేవుని గుర్తెఱిఁగి యాదొంగలనందఱిని కైదుచేసెను. తరువాత ధీరసింగు గుఱ్ఱము దిగి జగదేవుని కౌఁగిలించుకొని, యతనిచే దొంగలవృత్తాంత మంతయు విని మూర్ఛిల్లియున్నది వీరమతియని తెలిసికొని యామెకు శీతోపచారములు చేయించి, గాయములకుఁ గట్లుకట్టించెను. అంత నామె స్మృతి తెలిసి లేచి, ధీరసింగునుచూచి, యతనికి మ్రొక్కెను. తరువాత వా రందఱును ఆరోజున నచ్చటనే కూడి భోజనాదులు చేసిరి. భోజనోత్తరము ధీరసింగు జగదేవునితో నిట్టు లనియె. ,,ఇదియంతయు వాఘేలీరాణిగారు చేసినపనియే. కనుక నీవు ధారానగరమునకువచ్చి, యీసంగతి యంతయు మీతండ్రిగారికి విశదపఱిచి, నీయందు దోషములేకపోవుట స్థాపించుకొనవలసినది. ఇందుకై నేను నీవైపున సాక్ష్య మిచ్చెదను.'' అందుపై, తా నట్లుచేసిన సవతితల్లికి నవమాన మగుననియు, తా నింటినుండి బయలుదేఱినప్పుడు తనబాహుబలముచేఁ గీర్తి సంపాదించిగాని తండ్రికి ముఖముఁ జూపనని ప్రతిజ్ఞఁ జేసితిననియు, పట్టణమునకువెళ్లి యచ్చట తన బాహువిక్రమముచేఁ గీర్తియు శ్రీయు సంపా తల్లినిదండ్రిని జూచుటకు వచ్చెద ననియు జగదేవుఁడు ధీరసింహునితోఁ ను. ధీరసింహుఁ డందుకు సమ్మతించి, తనగుఱ్ఱములలో నొకదానిని జగదేవుని కిచ్చి, యతనియాజ్ఞఁ బుచ్చుకొని ధారానగరమునకు వెడలెను. అప్పుడు జగదేవుఁడు ,,మాతల్లిగారికి నాక్షేమసమాచారము చెప్పి, యామెకు నేమియు నాయాసముగాకుండఁ జూచుచుండవలసినది'' యని చెప్పెను. ఆమంత్రి సత్తముఁడు రాజధానికిఁ బోయి యటులనే చేసెను. ఇచట నాదంపతు లిద్దరుగుఱ్ఱములపయి సవారులయి వర్గములో ననేకసంకటములఁ బడుచు కొన్నిరోజులకుఁ బట్టణ మని యుపరనామము అణహిత పురమునకుఁ జేరిరి. ఆగ్రామమునకు సమీపమున సహస్రలింగతటాక మనునొక చెఱువున్నది. ఆతటాకతీరమున దిగి యచ్చటనే గుఱ్ఱములను వీరమతిని ఉంచి

తాను బస చూచివచ్చెద నని జగదేవుఁడు గ్రామములోనికిఁ బోయెను.

జగదేవుఁడు గ్రామములోనికి వెళ్ళినతరువాతఁ జెఱువున కొక వనిత నీళ్ళకు వచ్చి వీరమతినిఁ జూచి నేర్పుగా నామెపేరు, ఆమె పెనిమిటిపేరు వగైరా కనుఁగొని పోయి యాసంగతులన్నియుఁ దనయజమానురాలితోఁ జెప్పెను. ఆకాలమున నా పట్టణము పంద్రెండుక్రోశముల వైశాల్యము గలది యయి బహురమ్యముగా నుండెనఁట. జయసింగు సిద్ధరా జనురాజు ప్రజాపరిపాలనము చేయుచుండెను. ఆయన ధర్మాత్ముఁ డనియు, దయాశాలి యనియుఁ బ్రసిద్ధి కెక్కెను. కాని తనరాజ్యములోని యధికారులఁ బరీక్షింపక వారిపయి నమ్మిక గలిగి ప్రవర్తించుటచే నాపట్టణమందు ననేకాన్యాయములు జరుగుచుండెను. ఆపట్టణమునకుఁ గొత్వాలనఁగా దండనాయకుఁడుగా నున్నడుంగరసీ యనువాఁడు స్వయముగా నన్యాయములు చేయించుచుండెను. స్వయముగా దొంగలను బ్రోత్సాహపరచి వారు తెచ్చినసొమ్ములో భాగము గొనుచుండెను. వేశ్యాంగనాసక్తుఁ డయి గ్రామమునం దనేకవేశ్యాంగనలను దెచ్చి యుంచెను. వారిలో జామోతీ యనువేశ్యాంగన మిక్కిలి చక్కనిది యై సంఖ్యలేక ధనమును సంపాదించెను. దానియిల్లు రాజభవనమువలెను పూఁదోటలు రాజోద్యానములవలెను గానుపించును. ఈవేశ్యాంగనలలోనిరాణి తనదేహమును విక్రయించుటయేగాక పట్టణములోని యనేక సాధ్వీమణులను మోసపుచ్చి తనయింటికి రప్పించి, బలవంతముగా వారిని కాముకజనుల కర్పించి వారిపాతివ్రత్యమును భంగము చేయుచుండును. దండనాయకుని కుమారుఁ డగు లాలదా సనువాఁడుగూడ జారశిరోమణి యని పేరు గాంచి యీజామోతికి దాసుఁడయి యొప్పుచుండెను.

పైని చెఱువునకు నీళ్ళకొఱకువచ్చి వీరమతి నామము గ్రామములు కనుఁగొ చెప్పినవనిత యీజామోతియొక్క సేవకురాలు. దాసి చెప్పినమాటలు విన్న యీవేశ్యాంగన రాజస్త్రీకి యోగ్య మయినవేషము వేసికొని మేనాయెక్కి, గొందఱుభటులను దీసికొని వీరమతి యున్నచోటికి వెళ్ళెను. అచ్చట నామెను యెవరో కావలసినదానివలె నామెవద్దికి వచ్చి, "పరాయి వారివలె మీ రిట్లు వేరు బస చూచుకొనుట న్యాయమా? మీరు వచ్చెద రని మొదలే ఖబరు చేసినపక్షమున మేము మీ కెదురుగ నే వచ్చి యుందుము. నేను ఉదయాదిత్యుని పినతండ్రి కూతురను; జగదేవునికి వేలు విడిచిన మేనయుతను. బస చూచుటకయి జగదేవుఁడు పట్టణములో రాఁగా రాజుగా రతనిని జూచి యానవాలుపట్టి రాజమందిరములోనికిఁ దోడుకొని వచ్చిరి. అచ్చట నతనిచే నీ విచ్చట నున్నసంగతి విని నిన్ను రాజభవనమునకుఁ దీసికొనిపోవ వచ్చితిని. ఈగుఱ్ఱములు మొదలైనవానిని నాబంట్లు తీసికొని రాఁగలరు. ఈమేనాలో

గూరుచుండుము. పదపోయెదము" అని పలికెను. ఆమాటలువిని యామె చెప్పినసంగతుల న్నియు నిజమనుకొని వీరమతి యామె వెంబడి రాజగృహమునకు సరితూగుచున్న యామె గృహమునకుఁ బోయెను. అచ్చటికి వెళ్ళినతరువాత నావేశ్యాంగన వీరమతికి నభ్యంగస్నానము చేయించి, కొంతసేపటికి భోజనమునకు లెమ్మని పిలిచెను. అందుపైని మీ మేన యల్లుఁడు భోజనము చేసినతరువాతఁగాని నేను భోజనము చేయ నని యామె యుత్తర మిచ్చెను. అందుపై జామోతి తన పరిచారికలలో నొకదానిని, 'మీ మేన యత్త కనిపెట్టుకొని కూర్చున్నది' అని చెప్పి జగదేవుని తీసికొనిరమ్మని [illegible]ను. ఆదాసి పోయినటుల నటించి, తిరిగి వచ్చి, రాజుగారితో జగదేవుఁడు భోజనము చేసినాఁడు; మిమ్మును వీరమతిగారిని భోజనము చేయు మని చెప్పినాఁడు అని చెప్పెను. అందుపయి వీరమతి కొంచెము భుజించెను. తరువాత నావారయువతి యొకసుందర మైనకొట్టు చూపి వీరమతిని యచ్చట విశ్రమింపు మని చెప్పివెళ్ళెను. ఈసంగతు లన్నియుఁ జూచి వీరమతికి సంశయము గలిగెనుగాని సాయంకాలమువఱకుఁ బెనిమిటి వచ్చునేమోయన్న యాశచే నామె యాగదిలో శయనించెను. సాయంకాలముకాఁగానే యింటియజమానురాలు మఱల వచ్చి భోజనమునకు రమ్మని పిలిచెనుగాని, భర్త వచ్చి భోజనము చేయనిది తాను అన్నము ముట్టుట లేదని వీరమతి తననిశ్చయము తెలి[illegible] అప్పుడు జామోతి యేమియు చేయులేక కొన్ని ఫలాహారములు [illegible] చెప్పి వెళ్ళిపోయెను. పోవుచు జామోతిగదియొక్క వెలుపలి గొ[illegible] ఆదియంతయుఁ జూచి యిది యొకమాయగా నున్నదని తలఁచి వీరమ[illegible] నొందెను. ఆమె యాగదిలోఁ గూరుచుండి పెనిమిటిని నెప్పు[illegible] చ[illegible] చింతించుచుండెను.

ఆపట్టణములోనిదండనాయకుని కుమారుఁడగు లాలుదాసునకు నొకక్రొత్తయువతిని సమర్పించుట జామోతియొక్క నిత్యవ్రతము. వంటి చక్కని స్త్రీ దొరికినందుకు జామోతి యెంతయు సంతసించి, తనకు గ[illegible] మానము దొరకు నని నిశ్చయించుకొని యుండెను. సాయంకాలము కాఁగానే యా వారకాంత యాదినము జరిగినవృత్తాంత మంతయు లాలుదాసునకుఁ దెలిపి, వీరమతి పెనిమిటిపేరు చెప్పి యతనిఁబట్టి కారాగృహములో వేయించి, రాత్రికి నతనిని (లాలుదాసును) తనయింటికి రమ్మని చెప్పెను. ఆనరాధముఁడు రాత్రి నియమితకాలమునకు వేషము వేసికొని, సురాపానము చేసి, జామోతిగృహమునకురాఁగా ఆచండాలిని పు[illegible] కొనవలసినధన మంతయుఁ బుచ్చుకొని యతనికి వీరమతి యున్న మే[illegible]

విని, భర్తృధ్యానరత యైనచరిత్రనాయిక, తనభర్త వచ్చె నని తలంచి సంతసించెను గాని యాకీచకుఁడు లోనికి రాఁగా వానిభయంకర మైనస్వరూపమును జూచి, పర పురుషుఁ డని యెఱిఁగి గజగజ వడఁకసాగెను. అంతలో రాజస్త్రీలకు స్వాభా కమైన ధైర్యము నవలంబించి, యెన్నియో బోధవచనములచే నాదుష్టుని దుర్మార్గతనుండి తొలఁగింప యత్నించెను. ఆమాటలు వినక యానరపశువు, మదోన్మత్తుఁడయి, వివేకశూన్యుఁడై, వీరమతియొక్క పవిత్రదేహమును దనపాపపుహస్తములతో స్పర్శించుటకై యత్నించెను. ఇఁక నూరకుండిన మానమునకు భంగము కలుగునని తలఁచి, యాయతులపరాక్రమశీలయగు అబల తన నడుములోని గుప్తఖడ్గము సత్వరమే దీసి యానరాధముని …ంతునకలుగాఁ ద్రుంచెను. ఈఖడ్గ మెక్కడిది యని చదువరులకు సందేహము వచ్చు …నేమో. అకాలపు ప్రతిరాజపుత్రస్త్రీకి నడుమున మొలకట్టురూపమున నొక సన్న …ఖడ్గము అమరియుండునది. ఈఖడ్గములు …చిన విరగనట్టియుక్కుతోఁ జేసినవి; ఇవిమొలకట్టు ఆకారముగల బంగారపు ఒరలో నుండుటవలనఁ జూచువారికి మొలకట్టులవలెనే గానుపించును. మానమునకు మోసము గలుగుచున్న పక్షమున రాజపుత్రస్త్రీలాఖడ్గమును ఉపయోగించుచుండిరి. ఆఖడ్గమునే సంకటసమయమున వీరమతి యుపయోగించి, …నమును సంరక్షించుకొనినది! ఆహా! ఇట్టి పతివ్రతాతిలకంబులఁ గొనియాడ …పులకందఱికిని వందనార్హ యైనయీనారీతిలకము మునితిలకుఁ

…తా గృహేరుద్ధాః పురుషై రాప్తకారిభిః
…మాత్మానా యాస్తు రక్షేయు స్తా స్సురక్షితాః.*

సోదాహరణముగా స్థాపించి, స్త్రీలకయి మహోపకారముఁ జేసినది. …రా! చూచితిరా పాతివ్రత్యప్రభావము! వనితలకుఁ బాతివ్రత్యమే …గ్రాహ్య మనియు, లలామభూత మనియు నమ్ముఁడు. పాతివ్రత్యమున …నక్కుడుధర్మము స్త్రీలకెద్దియు లేదు. పతివ్రతాస్త్రీలను సంరక్షించుటకయి సదా సర్వేశ్వరుఁడు సిద్ధముగానుండును. పాతివ్రత్యమునకుఁ దన్నుఁదానే రక్షించుకొనుసామర్థ్యముగలదని కొందఱు చెప్పుదురు. అనఁగా పతివ్రతాస్త్రీ లెంతదుర్బల లైనను, ఎన్నిసంకటములలోమునిఁగియున్నను, వారికి స్వసద్గుణములను గాపాడు …చు సామర్థ్య మీశ్వరుఁడిచ్చును.

* …పురుషులచే గృహమున నిర్బంధింపఁబడు స్త్రీలు రక్షితురాండ్రు కారు;

అనాగరికులలో స్త్రీలస్థితి.

మక్క—అతేకయే వధూవరులు వివాహము నిశ్చయించుకొందురు. కన్యావిక్రయము లేదు
భార్య హరణము తీసికొనిరాదు. భాగ్యవంతులలోఁ బరిణయములకు నృత్తగీత[illegible]లును
నుత్సవములును జరుగును. వివాహదినము ప్రాతఃకాలమున బాలికయింటికడ తాత్కా
లిక మైనవివాహవేదిక నొకదానిని నిర్మించి దానిమీఁద నాయుధములు, కృపా
ములు, అస్థులు మొద లగుపూర్వికులచిహ్నముల నుంతురు. ఇక్కడనే తల్లిదండ్ర
లును, వచ్చినబంధువులును వధువునకుఁ గట్నము లిత్తురు. పెండ్లికుమారుని ''నీవు
భార్యను బరిత్యజింతువా'' యని ప్రశ్న చేయుదురు. అతఁడు 'పరిత్యజింప' నని యుత్తర
మిచ్చును. ఇట్లె పెండ్లికొమార్తె నడుగఁగా నామెయు నారీతినె బదు లిడును. తరు
వాత భగవదనుగ్రహమునకై కొన్నిప్రార్థనలు జరుగును పిమ్మట వధూవరు లొండొ
రులను బాణిగ్రహణము చేసి తెల్లనివస్త్రముమీఁద నిలువఁబడుదురు.
బూర్వులయాత్మలు తద్వంశరక్షకములని యెంచి వారికపాలములను వీరిముందర నుంతురు.
మఱికొన్నిద్వీపములందుఁ బరిణయోత్సవము ముఖ్యముగా మగఁడు బంధుమిత్రుల
యెదుట భార్యపై నొకవస్త్రము కప్పుటయే యయియున్నది. ఒకద్వీపమునందుఁ బ్రథమ
నయోద్వాహమునకు నొకవింతయాచారము గలదు. విస్తారముగా నన్నవస్త్రములు
ము చేయుదురు. పెండ్లికుమారుఁడు వస్త్రములను విలక్షణముగా ధరించు
బహిర్ద్వారమునకు వచ్చును. అప్పు డాతనిగౌరవార్థమె [illegible]వరుల
నున్నమార్గమునందుఁ బురుషులు, స్త్రీలు, పిల్లలు, పరుండియుందురు. వరుఁడు
వాఁదనుండి నడచివెళ్ళును. మామగారియింటివఱకు నిట్లు మార్గము నాచ్ఛాదిం
జనులు చాలకున్నయెడల మొదటఁబదక్షతు లయినవారు త్వరితముగా లేచి ముంద
బోయి పరుందురు. పెండ్లికొడుకుబంధువులు కరతాళములతోను, గీతములతోను,
ం గీర్తించుచు వెంబడింతురు. కన్యక యామెయత్తింటికిఁ బోవుటకుఁగూడ
జరుగును.''

ఉపమానములు శ్లాఘ్య మైనవి గాకున్నయెడల మిక్కిలి యప్రియముగా నుం
కాని, హిందువులలోఁ గొన్నివివాహాచారము లాయనాగరికులవానికన్నఁ
ష్టములు గావని గోచరము కాకమానదు. దక్షిణహిందూస్థానమందలి కొన్ని
లలోని గన్యాప్రదాత, యల్లునిఁగాని వియ్యంకునిఁగాని వారివలెఁ గొన్ని పశువులు,
ులు, నినుపరేకులు, గాకపోయినను గొంతధన మడుగును. ఇది విక్రయముగాక
మగును? మఱికొన్నిజాత్యుపజాతులలోఁ బెండ్లికుమారునకుఁ గట్నమీయవలెన
ం పట్టపరీక్షాసిద్ధుఁడుగాని యంతకుఁగ్రిందివాఁ డయి కొన్నియేండ్లలోఁ
జెందఁగలవాఁడుగాని యయ్యెనా యేమిజరుగును? అతఁడును వానితలి

ఎను వానివిలువ యెటింగియుండురు. అతఁడు వివాహసంబంధ మైనయాపణమునం
దెక్కువవెల కయి నిలిచియుండును. అట్లుగాక యతఁడు గొప్పభూస్వామికిఁ
బుత్రుఁడుగాని, స్థితిగల కుటుంబములోనివాఁడుగాని యయినయెడల నే మగును?
రానిపోషకుఁడు కన్యాప్రదాతదగ్గఱనుండి రెండుమూఁడువేలరూపాయల నాక
ంపఁ బ్రయత్నించును. ఇట్టినరమాంసవిక్రయ మెక్కుదక్షిణహిందూస్థానమునె
నూశ్రయించియున్నదా? ఈయుపద్రవము బంగాళమునందుఁగూడ నున్నట్లు కలకత్తా
యంపలి 'ఇండియను మిర్రర్' అను పత్రిక కొద్దికాలముక్రిందట నే యిట్లు వ్యసన
పూర్వముగా వ్రాసినది:—"విద్యార్థి పట్టపరీక్షాసిద్ధుఁ డయినతోడనే యధిక
మూల్యాకర్షక మయినపదార్థమువంటివాఁ డగుచున్నాఁడు. సొమ్ముతో నతనిని క్రయ
విక్రయములు చేయుదురు. అనుచితము లగుకట్నపువివాదలవలన వివాహక్రియలెన్నెన్ని
కలుషీకృతములు కాఁగా మనము వినియున్నాముకాము? ఎమ్ ఏ (M. A) పరీక్ష
యందుఁ దేఱినయాతఁడు కన్యాదాతదగ్గఱనుండి కొన్నివేలరూపాయలు రొక్కము క
క్షించికాని వివాహము చేసికొనఁడు. వానితండ్రియు నప్పటివఱకును సమ్మతింపఁడ
కా స్త్రబ్రహ్మచారులకును (B. A) ప్రథమశాస్త్రపరీక్షాసిద్ధులకును (F. A) వైవాహిక
మునందుకాని కనురూప మయినవిలువ యున్నది. పట్టపరీక్షలందుఁ దేఱిన యా
విషయపణవదువలె నే యీనీచకార్యమునకును సిద్ధపడుచుండఁగా, లేక
డుటకుఁ బ్రోత్సాహ పెట్టఁబడుచుండఁగా వానివిద్య యెంతనిష్ప్రయోజన మ
ము, నెంత హేయ మయినదియు, నెంతయవమానకర మయినదియునై యయు
వలసినదో మీరె యూహింపఁగలరు"

పైసంగతులపయి తనవిమర్శనమునందు 'హిందూ' పత్రిక యిట్లు వ్రాసి
"ఈవిషయ మిట్టిదురవస్థకుఁ దెచ్చినతప్పు కేవలము శాస్త్రబ్రహ్మచారులదే (B.
కాదని మాయభిప్రాయము. లంచ మిచ్చువాఁడును బుచ్చికొనువానివలె ద్రోహి
యగును. ఈరెంటికిని గారణభూతమైనయంశము మిక్కిలి విచారణీయము"—

ఇట్టిదురాచారమునకు హేతు వేదైయుండును? హిందువులు జాతిభేదము
శాఖాభేదముచేతను వేలకొలఁదితెగలుగా విభజింపఁబడియుండుట యిందుకు ని
మయిన కారణము. డాక్టరు భండార్ కర్ గారు * ఘోషించినట్లు "దేశమందుఁ
వృత్తియందుఁగాని, యాశ్రమమందుఁగాని, యాచారమందుఁగాని యెట్టియు
న్నను ఒక్కొక్కభిన్నజాతి యయి పూర్వపువర్ణములు నాలుగును నాలు

* ఈయన పశ్చిమహిందూస్థానమునందలి విద్యాశాలలలో సుప్రసిద్ధుఁడు

కులము లయినవి. వీరిలో నొండొరులకు సహసంబంధము లేదు. సహపంక్తియు లేదు. ఈ నాలుగు వేలజాతులును పృథక్సంఘము లగుటంజేసి 'హిందూసంఘ' మనుట కేవలము భూగోళశాస్త్ర విషయ మగునర్థమునకంటె వే ఱర్థము పొసఁగకున్నది''

ప్రత్యుపజాతివారును వేరువేరగుటచేఁ గొన్నిటియందుఁ గొన్నిపందల కంటెఁ గుటుంబము లెక్కువ లేవు. ఇందుమూలమున వరసంఘటన మత్యంతకష్టసాధ్యముగా నున్నది. ఇంతే కాక బాలికను రజస్వల కాకపూర్వము వివాహము చేయనియెడల తల్లిదండ్రి జాతిబహిష్కృతుఁ డగును. బాలునకట్టినిర్బంధములు లేవు. కనుక నిట్టి సమయము నంవత్సఁడు కాని యతనితండ్రిగాని నియంత యయియుండును. మఱియు పురాణవిద్య నభ్యసించినవారు ఎక్కువవరశుల్కమిచ్చెదుకన్యాదాతకుఁ దమ్ము విక్రయించుకొనుట గాని యితరులు విక్రయించుట కంగీకరించుటగాని వారివిద్య కనుగుణము కాదు. ఇ వారివిద్యకు విరుద్ధధర్మ మనియే నాతాత్పర్యము. వివాహబంధముయొక్క పావ మతనివిద్యవలన నాతనికిఁ దెలియనేలేదు. వానిగౌరవాధికతను, క్రయవిక్రయయో యయినవస్తువుగాఁ దన్నుఁ జేసికొనుటవలనినైచ్యమును, దెలిసికొనఁదగినజ్ఞానము నిచ్చు గతటిశక్తి యావిద్యకు లేకపోయెను.

2. ఆదరణ; అనాగరికులలో స్త్రీలపట్లనాదరణ మనము మృగాదులకుఁ జూపు కంటె నెంతమాత్రము ప్రశస్తముగా లేదు. అనేకస్థలములయం దంతకంటె హీనముగాఁగూడ నున్నది. జంతు వెంత హీనమైనను గూడ, జీవహింసకూడదనియే మనమతము బోధించుచున్నది. అయినను జనులు ''జీవహింసానివారకసంఘ'' మొకటి యేర్పడి పని చేయుట కావశ్యకము కలుగునట్లుగా మతవిరుద్ధాచరణమునందుఁ బ్రవర్తించుచున్నారు. శ్యవాసులలో స్త్రీలు జంతువులకంటెను నిరాదరముగాఁ జూడఁబడుచున్నారు. వా ను బయిటనుగూడ బరువులు మోయుమృగములవలెఁ గఠినమయినపనిని జేయవలెను. గృహకృత్యము నంతయుఁ జేయుదురు. పిండి విసురుదురు. బరువులు మోయుదురు. లతో నీళ్ళు తెత్తురు. ఇళ్ళు కట్టుదురు. పొలములను వ్యవసాయము చేసి చేలు యుదురు. పురుషులో కానొకప్పుడు వేటతోడను, తక్కినసమయములయందు చుట్ట, త్రాగుడు, జూదము, వీనితోడను గాలక్షేపముఁ జేయుదురు. జూలూల ళ్ (Zulus) గులవృద్ధుఁ డొకఁడు క్రొత్తగా నాగలిని జూచినప్పుడు ''ఆవస్తువీ స్తువును దనయినుపపంటితో నెట్లు చీల్చుచున్నదో చూడు! అది యైదుగురుభార్యల ంటె నెక్కువవిలువ యయినది!'' అని యాశ్చర్యపడెనఁట! స్త్రీలను దారుణముగాఁ ట్టుదురు; ఘోరముగా హింసింతురు; బల్లెములతోఁ బొడుతురు; వికలాంగులను

జేయుదురు. వ్యాధిబాధిత లయినయెడల విడిచిపెట్టుదురు ; చచ్చినతరువాత ఖననము చేయరు. ఉత్తరఅమెరికాయందలి యిండియనులలో (The North American Indians) భర్తలు త్రాగియున్నప్పుడు తప్ప మఱెన్నఁడును భార్యలను గొట్టరు. పాలినేషియనులు స్త్రీలను జక్కఁగానె గౌరవింతురు. కఠినముగాఁ బని చేయింపరు. వారిని దుర్భాష లాడరు. అయినను వారిదైన్యదశ కొన్నివిషయములయందు స్పష్టముగా నగపడుచున్నది.

"ఆడుపిల్ల పుట్టినప్పటినుండియుఁ గూడఁ దండ్రికంచములోనిపదార్థ మింతయినఁ దినరాదు. వానిపొయ్యిమీఁద వండినదికూడ భుజింపరాదు. మగపిల్లవాఁడు పాలు మానినదిమొదలు సహపాత్రమందును, గొంచె మెదిగినతరువాతఁ దండ్రితో హాపంక్తియందును భుజింపవచ్చును. వీనితల్లిమాత్రము మఱియొకగదియందు భుజింప ను. ఆమె భర్తయుచ్ఛిష్ట మయినఁ దినరాదు. పందిమాంసము, తాఁబేలుమాంసము నవిధము లగుచేపలు, కొబ్బరికాయలు, హోమద్రవ్యములును, పురుషులెగాఁ లు భుజింపరాదు."

పశ్చిమఆఫ్రికాయందలి డహోమి (Dahomey) యందు స్త్రీలు కొంద యుద్ధభటులుగా నున్నారు. వారిని 'అమెజాను' (Amazons) లందురు. అ రాజుగారి కైదువేల స్త్రీభటులసైన్యము గలదు. క్రొత్తసిపాయిలను జేర్చుకొనుట లుగా వారినిగుఱించినసంగతులను దెలుపునీక్రిందివృత్తాంతమిం దెత్తివ్రాయఁ యున్నది:—

"మూఁడుసంవత్సరముల కొకసారి రాజుగారిముందఱ కాయనప్రజ లందఱు గొంతకొంతనిర్ణీతవయస్సును మీఱినతమబాలికల నందఱిని వెంటఁబెట్టుకొని రావ గొప్పస్థితియందున్నవారిలో మిక్కిలి వృద్ధికి రాఁదగినవారికే యుద్యోగ మీఁబ బీదవాండ్రను సైనికులనుగాఁ జేయుదురు. బానిసపుత్రికల నామందిరమం దుండు జానులకు దాసీజనముగాఁ జేయుదురు. తక్కినకన్యలను వారితండ్రులు తీసికొ దురు. ఈయాఁడుసైనికులు వెడల్పైనీలముగాను దెల్లగాను నుండుచారలు గల నయుడుపులను దాల్తురు. భుజములపయిని తుపాకులను ధరియింతురు. అ జాను లెన్నటికి నక్షతయోనులుగానె యుండవలెను. మందిరద్వారములలో నొక్క ద్వారముకడ ఫెటిష్ (Fetich) అను నొకవిగ్రహమును నిర్మింతురు. అది దానిప్రభ వముచే ద్రోహిణి యయినప్రతియమెజానును గనుఁగొనునని వారినమ్మకము. స్త్రీలూ

అనాగరికులలో స్త్రీలస్థితి.

డొరులయందపనమ్మకము గలిగి కాచియుందురు. దోషిని సహభటులచేఁ జంపఁబడును. అమెజానులు మూఁడుపటాలములుగా విభజింపఁబడి యున్నారు. వారు ~~వ్యాపారము~~ మూఁడువిధములుగాఁ గేశబంధములం దాల్తురు. ఆపటాలములందు గొప్పయుద్యోగములకును, చిన్నయుద్యోగములకును స్త్రీలె నాయకురాండ్రు. వారిలోఁ గొందఱిని "గజవేటకత్తె" లందురు (వీ రేనుఁగులను వేటాడుదురు) వీరివేటలలో నొకప్పుడు గొప్ప యుపద్రవములు వాటిల్లును. యుద్ధమునందు శత్రురాజులశిరస్సులను నరుకుట కేర్ప డిన క్షురధారిణులు కొందఱు గలరు. పెద్దక్షురిక నొకదానిని వీరు ధరింతురు. "రాజదండము" చేత లేనియేమనుష్యుఁడేని మార్గమునం దమెజానుల కెదురుపడ్డయెడల నెడమప్రక్కకుఁగాని కుడిప్రక్కకుఁగాని యాతఁడు తొలఁగవలెను. అమెజానులు పోవునపుడు పండ్రెండుకపాలములతో నలంకరింపఁబడినయొక వాద్యము ముందు డుచును.

పల్లెలను ముట్టడివేయుట వారు తఱచుగా నభ్యసించుచుందురు. పల్లెల ట్టును ఎత్తయినముండ్లపొద లుండునుగాన వానిని శీఘ్రముగాను తేలికగాఁ టుట యెట్లో వీరికి నేర్పుదురు. అభ్యాసమునకయి వాడియయినముండ్లు గల లను బెంచి వానిగుండ పోవుటకయి వీరి కాజ్ఞ యిత్తురు. తత్క్షణమే వార ర్శను లెక్కచేయక, వానమీఁదనుండి ఱట్టికాళ్ళతో నడచిపోవునపుడు బాధ బొందునట్లగపడక పిచ్చియెత్తిన జంతువులవలెఁ జొరఁబడిపోదురు. ఏలి ం దెక్కువవిశ్వాస ముంచి శత్రురాజులజనులను బట్టుకొనుటకయి యెప్పుడును పంపుచుండును. వీరు పట్టినబానిసలను ప్రభువులాభమునకై యమ్ముదురు. యీపద్ధతి కొంతవఱకు కాపఁబడినది. యుద్ధమునందు విరోధులను బరిమార్చిన జానుల కొకవిధ మయినవిశేషాలంకార మీయఁబడును. అది చచ్చినవారి తో నంటింపఁబడిన గవ్వ లున్న మొదలుగలతుపాకియే. ఆగవ్వలు చంపఁ గాని కొక్కొకటిచొప్పున నుండును. వీరు తమరాజును దైవసమానునిగా తురు. తమయధికభక్తిని దెలుపుటకయి వానికి సాష్టాంగనమస్కారము లొన పాదరజమును శిరస్సునఁ దాల్తురు. అతఁడు జయించినశత్రురాజులకపాల డింటితో నలంకరించిన యొకపీఠముపై తనపాదము లానును. వానిచేతి ండ నొకకపాల ముండును. వాని పెద్దపానపాత్రముగూడ కపాలమే.

(3) వస్త్రాభరణము లనుమూడవయంశమునుగుఱించి యింక విచారింతము. అరణ్యవాసులకు సాధారణముగా వస్త్రములు తక్కువ. ఆలోపమును గూడఁ

దీయుటకో యనునట్లు ఆభరణములం దభిలాష వారి కెక్కువగా నున్నది. కొన్ని
జాతులలోఁ బురుషులు గుడ్డ చీలికగాని తోలుముక్కగాని నడుమునకుఁ గట్టుకొం
దురు. స్త్రీలు ఈడెనువనము దప్పవలెనే యాకులతోడనే శరీర మాచ్ఛాదింతురు.
పశ్చిమఆఫ్రికాయందుఁ గొన్నిచోట్ల స్త్రీపురుషు లిరువురును మంచిరంగుగల కాలికో
గుడ్డతోఁ జేయఁబడినయంగీలను ధరింతురు. అవివాహితలకు నురోభాగమున
దాచ్ఛాదన ముండదు. హాటెంటాటులలో (The Hottentats):—

"పూర్వము స్త్రీపురుషులు వారిస్థితుల ననుసరించి భుజములకును, మొలకును
గొఱ్ఱెతోళ్ళను గప్పుకొనిరి. కత్తులు, పొగాకు మొదలగునవి ఉంచుకొనుట కయి
మెడ దగ్గఱనుండి వ్రేలాడుచు సంచు లుండెను. చేతులకు దంతపుఁ గడియము
లుండెను. స్త్రీలు, వస్త్రము మలినము గాకుండుట కయి చిన్నగుడ్డలనుగూడ పైని
దరింతురు. వానినుండి, నగలు వ్రేలుచుండును. మెడనుండి వ్రేలాడునొకసంచియ
•హారముఁ గొనిపోదురు. శరీరమున కంతకును కొవ్వు పూయుదురు. తలుచు-
నితో నెఱుపురంగు కలుపుదురు."

ఇప్పుడ నేకులు ఐరోపావారిదుస్తులను ధరించుచున్నారు. కొంతమంది క్రై.
లగుచున్నారు.

కాఫరులలోను (the Kafirs) జూలూలలోను (The Zulus) పూర్వము
ఘలముఖ్యాంబరము మెడదగ్గఱనుండి మోకాలు క్రిందిభాగమునఱకును వ్రేలా
బాగుచేసిన యావుతోలుగాని లేడితోలుగాని యయియుండును. దానికి బదు
గొంప జిప్పుడు దుప్పటిని గట్టుకొనుచున్నారు స్త్రీలు పూసలతో నలంక
చిన్నపావడలను గట్టుకొని, బాగుచేసిన తోలుతో నురోభాగమును గప్ప
చున్నారు. పొగాకు మొదలగుసరకు లుంచుకొనుసంచిని గట్టుకొనుట కయి ఖ
లకు నడికట్టు లుండును. స్త్రీలును, బురుషులును, దంతములతోడను, ఇత్తడిత
జేయఁబడినకడియములు, కంకణములు, తమకు దొరికినన్నిపూసలు, హారములు.
గులు, మొదలుగునవి ధరింతురు. వారినాయకునకు నడవిమృగములపళ్ళతోఁ
బడినహారము లుండును. నెత్తిమీఁద నొకపిలకమాత్రము నిలుచునట్లు వారు
గా క్షౌరము చేయించుకొందురు. చెవితమ్మెలకుఁ బెద్దపూసలసరము లుండును.
ఘులలో ంకను పెద్దవస్తువులుకూడఁ బట్టును. చుక్కలుగాఁగాని, గీతలు
పచ్చాకు పొడిపించుకొనుట సామాన్య మయియుండెను. నూనెగాని యేదో యొక
కొవ్వుగాని విస్తారముగా శరీరమునం దంతటను బూసికొందురు. స్త్రీ లందమున కయి
దానియందుఁ ...శిని గలిపి ముఖమునకుఁ బూసికొందురు."

వానినిజంపితిని; నన్నుఁ బట్టుకొనవచ్చినపదునొకొండుగురనుగూడ అందు
తిని ; నేను క్షత్రియకన్యను. నాదేహమునందుఁ బ్రాణ ముండువఱకు నః
స్పర్శ కా నియ్యను" అని స్ఫుటముగా వీరమతి పలికెను. ఆమాటలువిని
సంతసించి „రాజపుత్ర స్త్రీలకుఁ దగినపని చేసితివి; వెడలిరమ్ము; నిన్ను సె
వలెఁ బాలించెదను. నీపెనిమిటిని వెదకించెదను" అని పలికెను. కాని
మిటి వచ్చినఁగాని యీమేడతలుపు తియ్యనని ప్రతిజ్ఞ చేసియున్నాను.
మొదల నాపెనిమిటిని దెప్పించినపక్షమున తమయాజ్ఞ శిరసావహించెదను.
పక్షమున నిచ్చట నే దేహమును విడిచెదను" అని వీరమతి యుత్తర మిచ్చెను.

అప్పుడు రాజు తనభటులను బంపి వెతకించి. కారాగృహమునం
దేవుని దెప్పించెను. భర్తనుజూచి యామె యానందించి, మేడతలుపు తీసి
వచ్చెను. రాజు జామోతిని కైదులోవేయించి దానియిల్లంతయు జప్తుచేయి
తరువాత జగదేవ వీరమతులను దనరథమున నెక్కించుకొని, యింటికిఁ
పోయెను. పట్టణపుత్రోవను రథములో నెక్కి వీరమతి పోవునప్పు డనేః
కు వందనములు చేసి, కులాంగనలపాలిటిరాక్షసు లైనలాలుదాస జా.
శిక్షించి పట్టణపుపాతివ్రత్యమును రక్షించినమహాపతివ్రత యీమెయే యని వే
కొనియాడఁజొచ్చిరి.

రాజుగారు పూర్వపుదండనాయకుని దుశ్చేష్టలను గనుఁగొని యతనినీడీసి,
దేవుని బుద్ధిప్రభావములఁ జూచి యతనిని దండనాయకునిగా నియమించెను.
అధికారము చేతికిరాఁగానే జగదేవుఁడు రాజ్యమునందుఁ గలయవ్యవస్థయంతయు
మాన్పి, రాజ్యములో నంతయు న్యాయము జరగునట్లు చేసెను. దినదినము శౌర్య
ధైర్యాదులచే నతఁడు రాజునకు దినదిన మధికప్రీతుఁ డయ్యెను. ఇంతలో వీరమతి
గర్భవతియై యామెకుఁ బుత్రుఁడు పుట్టెను. అప్పుడు జగదేవుఁడు గొప్పయుత్సవము
చేసి యాశిశువునకు జగధవలుఁ డని పేరు పెట్టెను. ఈసంగతి తనతల్లిదండ్రులకుఁ
దెలుపుటకయి యొకదూతను బంపెను. ఇట్లు సుఖముగాఁ గాలక్రమణము చేయుచుం
డఁగా నొకనాఁ డొకచమత్కారము జరగెను. అందువలన జగదేవునికుటుంబ
మంతయు నాశముఁ జెందునేమోయని భీతిగలిగెను. అది యెట్లనిన.

జగదేవునికి నధికారప్రాప్తి యైనప్పటినుండియు దుష్టులకు బహుబాధ గలుగు
చుండెను. కనుక వారందఱును జగదేవునిఁ జంపుటకై యనేకోపాయములఁ బన్నిరి
యవియన్నియుఁ నిష్ఫలము లయ్యెను. కాని యొకసంవత్సర మాపట్టణమున గత్తె
పట్టి లోకు లనేకముగాఁ జచ్చుచుండిరి. ఎన్నియుపాయములు చేసినను గత్తర

ను. అప్పుడు రాజుగారు సర్వప్రజాసంహారమగునేమోయని భీతి
ణమునకై యూరిబైటనున్న కాళికాదేవినిఁ బూజించుటకు రోజును స్వయము
ఇట్టి సంకటసమయమున నెవ రేమిచెప్పినను, ఎట్టియసంభవములై
ములను జూపినను రాజుగారు నమ్మఁగలరని తలఁచి యాదుష్టు లొ
ల్పించిరి. వారిలో నొకఁడు కాళికాదేవివిగ్రహమునకు వెనుక నిలువఁబ
రేకాంతముగాఁ బూజచేయునప్పుడు, దేవి పలికినటులే యిట్లనియె. ‘‘
జా! నీభక్తికి మెచ్చితిని; ఈరోగముపోవుట కొకయుపాయము చెప్పెద
సర్వసద్గుణసంపన్నుఁడైన యొకరాజకుమారుని నాకు బలి యిచ్చినపక్షమున
ముపోయి నీప్రజలు సుఖింతురు; నీవును నూరేండ్లు రాజ్యముచేసి యానం
ప.'' అందుకు రాజు ‘‘ఓ తల్లీ! నారాజ్యములో సకలసుగుణములుగల రా
డెవ్వఁడు గలఁడో నీవే యానతియిమ్ము'' అనెను. అప్పుడు కాళికాదే
యె. ‘‘వత్సా! నీరాజ్యములో నిట్టిరాజకుమారుఁడు లేఁడని చింతపడకుమ
రాయకుఁ డగుజగదేవుఁ డిన్నిగుణములు గలవాఁడు. కనుక నతనిని బలియిచ్చి
న నీవును, నీప్రజలును సుఖించెదరు.'' ఈమాటలువిని రాజు మిక్కిలి ఖిన్న
డై యింటికిఁబోయెను. రాజు ఖిన్నవదనుఁ డగుటకుఁ గారణ మేమియని, జగదేవు
ంచి, యాసంగతినిఁ దెలిసికొని, చిన్నపోవలదనియు, లోకులకొఱకును, రాజు
ఱకును, దాను సంతోషముతోఁ బలి పోయెదననియును, రాజుగారితోఁ జెప్పెను. రా
వలదని చెప్పెనుగాని యామాటలువినక జగదేవుఁ డింటికిఁబోయి భార్యతో నామాట
చెప్పఁగా నామె తానును, తనకుమారుఁడును బలివచ్చెదమని చెప్పెను. ఇట్లులోకహితా
మై యాత్మదేహమును సమర్పింప నిశ్చయించి యాదంపతులు తమసొత్తంతయు బీదలకు
బంచిపెట్టి, యభ్యంగస్నానము లాచరించి, ప్రాతఃకాలమున మంగళవాద్యములతో
దేవికడకుఁ బోయిరి. దేవికిఁ బూజచేసి, మొదలు పిల్లవానిని, పిదప వీరమతిని, త
వాత జగదేవుని బలియియ్యఁదలంచిరి. ఇట్లు ఆదంపతులు కృతనిశ్చయులై యున్నసమ
మున రాజుగారికి నాసమాచారము తెలిసి, వారి నివారించుటకై యతఁడు దేవిగుడి
వచ్చెను. వచ్చి జగదేవుని వలదని రాజు నివారించుచుండఁగా నాదుష్టులలో నొకఁ
మరల దేవివెనుకకుఁబోయి దేవివలెనే యిట్లనియె—‘‘రాజా! వలదని యతని నివారిం
కుము. ఈబలివలన నీకు చాలలాభము గలుగును.'' ఈమాటలు వినఁగానే రా
గారికి సంశయము గలిగి, దేవివెనుక వెదకిచూడఁగా నాదుష్టులకృత్రిమము తెలిసెఁ
ఇదేకథ కొందఱిట్లుచెప్పుదురు. జగదేవుఁడు భార్యాపుత్రసమేతుఁడయి కాళికా
వద్దికిఁబోయి స్వదేహములను స్వహస్తములతో బలి యిచ్చికొనిరఁట. వీరందఱు

లయినతరువాత రా జచ్చటికివచ్చి, వారినిజూచి దుఃఖించి, తనదేహమునుగూ
దేవికి సమర్పించఁబోఁగా, దేవి ప్రత్యక్షమై యతని నివారించి, మృతులై పడియున్న
జగదేవాదుల లేపెనఁట. ఈరెండుచరిత్రములలో నేది నిజమైయుండవచ్చునో చ
వరులే గ్రహింపఁగలరు.

ఇట్లు దుష్టుల దుర్మార్గత తెలిసినతోడనే రాజుగారు వారికిఁ దగినశిక్షలను విధించి
జగదేవుఁడు లోకహితార్థమైయును, రాజహితార్థమైయును జూపినసాహసమున కయి
యతనికి నేమియిచ్చినను ఋణము దీరనేరదని యెంచి, యతనికిఁ బ్రభావతి యనుతన
కొమార్తె నిచ్చి వివాహము చేసెను. కూతుతో ననేకగ్రామాదుల నల్లునికి వరదక్షిణ
యిచ్చెను. దుష్టులు జగదేవునకుఁ గీడు చేయఁదలఁచిరిగాని, యందువలన నతనికి మేలే
కలిగెను!

ఈప్రకారము జగదేవుఁడు సుఖముగా కాలక్రమణము చేయుచుండఁగా
నచ్చట ధారానగరములో ఉదయాదిత్యుఁడు వాఘేలీరాణీగారికుతంత్రములను గా
లేక యామె చెప్పుచున్నట్టు రాజ్యము చేయుచున్నందున, రాజ్యములో నంతయు
నన్యాయములు జరుగుచుండెను. ప్రజ లందఱు అసంతుష్టులైయుండిరి. ఈసంగతు
లన్నియుఁ జూచి, దగ్గరనున్న యొక్కరాజు దండెత్తివచ్చి, ఉదయాదిత్యునిరాజ్య
మును దీసికొని, యతనిని, అతనిబాంధవులనందఱిని గారాగృహములో వేసెను. ఈసం
తియంతయు జగదేవునికిఁ దెలిసి యతఁడు, మామగారియాజ్ఞ పుచ్చుకొని, బయలు
దేరి, ధారానగరమునకుఁబోయి, శత్రురాజుల నోడించి, తండ్రిగారిని మరల రాజ్యా
రూఢునిగాఁ జేసెను.

అప్పుడు మంత్రిసత్తముఁ డగుధీరసింహుఁడు రాజునకు జగదేవునిసమాచార
మంతయుఁ జెప్పి, యతనియం దెంతమాత్రమును తప్పు లేదనియు, వాఘేలీరాణియొక్క
యుక్తులే జగదేవునిదుఃఖములకుఁ గారణ మనియుఁ దెలియఁ జెప్పెను. అప్పు డుదయా
త్యుఁడు జగదేవుని కౌఁగిటఁజేర్చుకొని, ముద్దాడి, యతనిని యువరాజుఁగా నియమిం
. అప్పటినుండి ఉదయాదిత్యమహారాజుగారికి వాఘేలీరాణియం దసహ్యతగలిగి,
యన సోళంకీరాణీగారినే ప్రీతితోఁ జూచుచుండెను; కాని వాఘేలిని తిన్నగాఁ
కవలసినదని పతివ్రతాతిలకమగుసోళంకీరాణి భర్తకుఁ జెప్పుచుండును. ఉదయా
ి యనంతరము జగదేవుఁడు సింహాసనము నెక్కి న్యాయముగా రాజ్యపరిపా
చేసెను.

దేవునకు ముగ్గురుభార్య లుండినను, వారియందఱిలో మొదటినుండియు, పతికిఁ
ందును సహాయముచేసి, యతనిఛాయవలెఁ దిరిగినవీరమతియే యతని ముఖ్య

హిషిగా నుండెను. కాని యామె సద్గ్రంథములను జదివినదిగనుకఁ గణ్వమహాముని శకుంతలకు నుపదేశించిన

> శుశ్రూషస్వ గురూన్ కురు ప్రియసఖీవృత్తిం సపత్నీజనే
> భర్తుర్విప్రకృతాపి రోషణతయా మాస్మ ప్రతీపం గమః
> భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే భాగ్యేష్వనుత్సేకినీ
> యాంత్యేవం గృహిణీపదం యువతయో వామాః కులస్యాధయః.*

అను సదుపదేశము ననుసరించి సదాచారిణియై, గృహిణి యన్న సార్థక బిరుదమును వహించెను.

రాణి రామాబాయి.

> ,,వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి
> లోకోత్తరాణాం చేతాంసి కోహి విజ్ఞాతు మర్హతి.‡

ఈయసమానసాహసము గలిగినశూర నారీరత్నము రాజపుత్రస్థానములోని చిత్తూరు సంస్థానాధీశ్వరుఁడగు జగమల్ మహారాజుగారిధర్మపత్ని. ఢిల్లీచక్రవర్తులలో నుత్తమోత్తముఁడని కీర్తినిఁ జెందినయక్బరుబాదుషాతో, జగమల్ మహారాజు సమకాలీనుఁడు. రాణిరామాబాయి తనబుద్ధిప్రభావముచేఁ బెనిమిటిపయికి వచ్చినసంకటములను బెక్కు… సారులు తప్పించెను; గనుక నప్పటినుండి మహారాజుగారు భార్యయనుమతి లేక… యే కార్యమును చేయకుండెను.

తనసార్వభౌమతను స్థాపించునప్పుడు, అక్బరుబాదుషా యీచిత్తూరు రాజ్యము… పైకి దండెత్తి వచ్చి, నీవు నాసామంతుఁడవుగా నుండి నాకుఁ గొంత సాంవత్సరిక… సిస్తు చెల్లించుటకు నొప్పుకొనవలసినది; లేనియెడల యుద్ధమునకు రావలసినది; …

* చ. గురులకు సేవఁ జేయుము, మనుఁగుం గతిఁ జూడుము నీసపత్నులన్;
వరుఁ డలుకన్ వహించినను భర్త్రవిరుద్ధవుగాకు మీసునన్;
పరిజనులందుఁ జూపుము కృపం గడుఁ; బొందకు భాగ్యగర్వమున్
తిరిగిన నిట్లు, కాంతురు సతీత్వము కాంతలు; నింద్య లొండు…

‡గొప్పవారిమనను వజ్రముకంటెఁ గఠోరముగాను, పుష్పముకంటె…గాను ఉండును. కనుక వారిమనసు ఎవరు కనుఁగొనఁగలరు?

జగమల్ మహారాజునకు వర్తమానము చేసెను. అందుపయి జగమల్లుఁడు, మాబొంది లోఁ బ్రాణము లుండువఱకు మేము దీనుల వలె మీకు శరణుచొచ్చి, మీసామంతులము ా నేరము; మీతో యుద్ధమే చేసెదము, అని ఢిల్లీవల్లభునికి వర్తమానము చేసి, కోట ్వారము లన్నియు మూయించి, సైన్యసమేతుఁ డయి, బురుజులమీఁది కెక్కి శత్రు ుతో యుద్ధము చేయసాగెను. కాని ప్రతిపక్షు లగుతురుష్కు లధికు లయినందున, ియులధైర్య మంతకంతకు తగ్గుచుండెను. ఒక నాఁడు జగమల్ మహారాజుగా బురుజుపై నుండి, శత్రువుల యమితసంఖ్యయు, అసమానశౌర్యమును జూచి, ు శత్రువులచే హతులై, తమ స్త్రీలందఱును అగ్నిలోఁ బ్రవేశింప వలసినసమ ము దగ్గఱకు వచ్చిన దని తలఁచి యెంతయుఁ జింతాక్రాంతుఁ డాయెను. అప్పుడు మాబాయి సైన్యములోని భటులను ప్రోత్సాహపఱచుచు వచ్చుట నే యిటునటు ుఁరుగుచున్నందున నామె తనపతియొక్క దైన్యమును జూచి, యత్యంతదుఃఖితురా ె, సంకటమునుండి తొలఁగించుట కొకయుపాయము యోచించి, భర్తతో నిట్లనియె. "నేను మాఱురూపముతో శత్రుసైన్యములోనికిఁ బోయి, మనముఖ్యశత్రుఁ డగు క్ేసను చంపివచ్చెదను. మనరాజ్యమును రక్షించుకొనుట కయి యింతకంటె వే ంపాయము లేదు." ఈమాటలు విని రాజు, తనభార్యయొక్క సాహసమున శ్చర్యముఁ జెంది, "ఇంతగొప్పకార్యము నీచేతఁ గానేరదు" అని ప్రత్యుత్తర ిచ్చెను. ఈమాటలువిని రామాబాయి యిట్లనియె. "అందునుగుఱించి మీరు సంశ ుంప నక్కఱలేదు. ఆభారమంతయు నీశ్వరునిమీఁదను నామీఁదను వేసి మీరు నాకు అనుజ్ఞ యిండి. భర్తయనుజ్ఞచే భార్య యెంతగొప్పకార్యము లయినను ్యఁగలదు." ఇట్లు భార్యచే ధైర్యముతో వేడఁబడినందున జగమల్ మహారాజుగారు వేము యోచించి, యిట్లనియె. "నీసుకుమారహస్తములచేఁ గఠినహృదయు లగు వుల హృదయభేదనము చేయఁగల నని నీకు ధైర్యము గలదేని నీయిష్టప్రకారము ుము. కాని వెంట నొకచిన్నకత్తి గుప్తముగా నుంచుకొనుము; ఎప్పు డయిన నభంగ మగునట్టిప్రసంగము వచ్చినపక్షమున రాజపుత్రస్త్రీలకు యోగ్య మయిన త్మహత్య చేసికొని మానమును రక్షించుకొనుము." పతియనుజ్ఞ దొరకినతోడనే ాబాయి యత్యంతప్రముదితహృదయ యయి, తనవేషమును మార్చి, కావివస్త్రి ు ధరించి, ముక్తకేశిని యై, పెద్దపెద్ద పూసలహారములను వేసికొని ఫకీరువేష తురకబైరాగివేషము ధరించెను. చిన్నఖడ్గ మొకదానిని గుప్తముగా ని, ఫిడే లొకటి వెంటతీసికొని, యెవరికిఁ దెలియకుండ కిల్లావెడలి, శత్రు లోనికిఁ జొచ్చెను. అచ్చటి సంరక్షకభటులతో నామె "నేను బాదుషహాను

జూచి యాశీర్వదించ వచ్చితిని; న న్నతనివద్దికిఁ దీసికొని వెళ్ళుఁడి'' యని పలికెను. ఆమె మృదుమధురవచనములమవిని, యామె యెవరో యొక గొప్పపకీరయి యుండవచ్చు నని యెంచి, యామెను బాదుషావద్దికిఁ దీసికొనిపోయిరి. అచ్చటికి వెళ్ళి యా బాదుషాకుఁ దురష్కులకు యోగ్యమైనరీతిని జోహారు లొనరించి, యాశీర్వచన లియ్యఁజొచ్చెను. ఆమె ముఖలక్షణమును నిరీక్షించిచూచి, యక్బరు ''నీవేమియిచ్చు నిచ్చటికి వచ్చితివ''ని యడిగెను. ''హిందూదేశపుచక్రవర్తు లగుమిమ్మును ఆశీర్వది ఈశ్వరభజనచే మెప్పించి బహుమతి పడయవచ్చితిని'' అని యామాయబైర చెప్పెను. ఇట్లు చెప్పి యామె పిడేలువాయించి, దాని కనుకూలముగా నాలా చేసి, యొకహిందూస్థానికీర్తన పాడఁగా, అతిమధుర మయినయామెకంఠస్వరము బాదుషా పరవశుఁ డయ్యెను. ఇట్లు అక్బరు తల్లీనుఁడై కనులుమూసికొని చేత తోఁ బాటకుఁ దాళము వేయుట చూచి, యాయోగిని, మెల్లఁగా కత్తితీసి, బాదు గారికంఠముఁ దెగవేయ యత్నించెను. ఇంతలో గానము ఆగినందున బాదుషా కను తెఱచి, ఖడ్గపాణిని యయినయోగినినిఁ జూచి, ఆమె చేయఁదలఁచినపని యెఱ యుక్తితో నామెచేతిలోని కత్తి గుంజుకొనెను.

ఇట్లు తనమనోరథము విఫలముకాఁగా, రామాబాయి యేమియుఁ దిగ్భ్రమఁజెంది నిలిచియుండెను. అప్పుడు అక్బరు ''నీగానమునకు మెచ్చితిని కావలయునో యడుగుకొనుము; నీయపరాధము క్షమించితిని'' అనిపలికెను. ఆ కులువిని రామాబాయి తనవృత్తాంతమంతయు బాదుషాకుఁ దెలిపి, ''ప్రాణములు పడక నే నిచ్చటికివచ్చినాను; నాయుద్దేశము ఫలించినదికాదు కనుక నేను మాసైన్యములోకి పోనొల్ల. ఎవరిచేతనయిన నాశిరస్సు తెగవేయింపుఁడి. ఇదేనా అని చెప్పెను. ఇట్టి ప్రగల్భవచనముల కాశ్చర్యపడి, ఉదారుఁ డగుఢిల్లీశ్వరుఁ నియె ''నీవెందుకొఱకువచ్చినను, శూరులగు నాభటులు లోకయబలపై తమశస్త్రిని చూపరు. నే నిచ్చటికి స్త్రీలతో యుద్ధముచేయుటకై రాలేదు.'' ఇట్లుపలికి అ మానుఁ డగుబాదుషా, తనముఖ్యసేవకులను వెంటనిచ్చి రామాబాయిని జగమల్ బంపివేసెను!

ఇట్లు భగ్నమనోరథయై తిరిగివచ్చినతరువాతఁగూడ రామాబాయి ధైర్య విడువక భర్తతో నిట్లనియె. ''ప్రాణేశ్వరా! ఈమ్లేచ్ఛులచేత మనమందఱము పోవుసమయము తటస్థించినది. కాని మనము ప్రాణావసానపర్యంతము దీ జెందక వైరులతోఁ బెనఁగులాడి స్వర్గసుఖము అనుభవించెదము.'' ఇటు రీతులఁ బెనిమిటికి ధైర్యము చెప్పి యుద్ధము జరపించెను.

భారతరామాయణగ్రంథనిర్మాత లందఱియుద్ధాదికార్యములు దా మెన్నఁడుఁ జూచియుండకయె తమకన్నులయెదుట నడిచిన ట్లూహించుకొని, మన కాయావే శముఁ బూనించి మనకన్నులయెదుట నడుచుచున్నట్లు మనలనుగూడ నడుములు బిగించి యుద్ధభూమి కుఱుకఁజేయుట యీభావజ్ఞానసంపాదనచేతనె. బ్రాహ్మణజాతుఁ డగుటచేఁ దన కసంభవ మగుమృగయా (వేట) వ్యాపారమును, చిత్రవధలచే జంతు ఁ బొలియించి వివిధమాంసములఁ బలుచవుల పచనముఁ జేయుతెఱఁగులను, భోగి ఎముఖుఁ డగుశుద్ధశ్రోత్రియుఁ డగుటచేఁ దనకుఁ జవిగానిభోగాంగనాశృంగార బోభావములను ''రవిగాననిచోఁ గవి గాన నేర్చుఁగా'' నన్నట్లు స్వభావమున కచ్చు పడిచినట్లు పెద్దనార్యుఁడు వర్ణింపఁ గలిగినది, యీభావనాశక్తిమూలముననె. ఇదియె విికి మూలధనము. శబ్దాడంబరము గాదు. ఈభావజ్ఞానసంపద గలవాని కన్నిసంప లు ననుభవనీయములె. ''కవితాయద్యస్తి రాజ్యేనకిమ్'' ను భర్తృహరివచన మీయర్థ మనె చాటుచున్నది. కవిత్వవిద్య యిట్టిశాశ్వతఫలప్రదాయక మగుటకు మరియు ందుకుఁ గలయసాధారణలక్షణంబుల మనము విచారింప నగును. లోకములో నే గ్రంథము పుట్టినను, దానిఫలము లోకానుభవమును చదువరులకు బోధించుట యయి యుండవలెను. ఇట్టిగ్రంథబోధనమున జనులకుఁ గలుగవలయుప్రమాణగౌరవములను నవారు ముత్తెఱఁగులుగ సూచించియున్నారు. అందొకటి — వేదములు, ప్రభుసమ్మిత ు. సత్యంవద మున్నుగ రాజువలె శాసించునవి. రెండు — శాస్త్రపురాణాదులు సుహృత్సమ్మితములు. పరజాయాపహారుఁడును బరదాయాపహారుఁడును రావణదుర్యోధ నులవలె నశింతురని, మిత్రునివలె నపథ్య మయినను హితముఁ దెల్పునవి. మూడు — కా వ్యములు కాంతాసమ్మితములు. తాను వలచిననింతుజవ్వనిపలుకులవలె మనోహరత గా నవి. గ్రంథరచన నిట్లు విభాగించుటలో నీకడపటితరగతివానికిఁ దక్కినవాని కంటెఁ గొన్ని యధికగుణము లుండవలయు నని చూపట్టుచున్నది. వేదశాస్త్రము లాముష్మికధర్మములఁ దెలుపుటకును, అష్టాదశపురాణము లిప్పటిచరిత్రల tories) వలె నయ్యెయుగపూరుషచారిత్రముల నెఱిఁగించుటకు నేర్పడనివేగాని, రూపమున నున్నను, కేవలకవితారసమునే చూపుట వానిముఖ్యకార్యము గాదు. వ్యము లన్ననో కేవలకవితావిద్యకుఁ గలశక్తిసామర్థ్యమును వెలయించి యందలి లను లోకమునకు సమకూర్చుటకె యేర్పడినవి. అందుచేతనే మొదటి రెండుతెగల కర్తలును, ఋషులు, మునులు, దైవజ్ఞులు మున్నగునామంబుల వెలయుచున్నా 'కర్మ కావ్యమ్మ'ని కడపటితరగతివా రగుకావ్యకర్తలు కవులనఁబడుచున్నారు. తులలోని పురాణాదులనుండి యుత్తమపురుషచరిత్రలఁ గొన్నిటిని పుచ్చు కృష్ణుఁడు నుడివిన ట్లందలి ''నత్కథోద్యమము, నవ్యకవిత్వకళాకలాప

షుణ్ । కుందనముం ఘటించి కడుఁగ్రొత్తగుసొమ్మొనరించు" పని కావ్యకవులది. ఇట్లే మనప్రాచీనకవు లగుకాళిదాసాదు లెల్లరును చేసిరి. మోహనాంగి యగుతనకామినిని, నిసర్గమనోహరం బగుతనవాగ్బోధనముచేఁ బురుషుని చిత్తవృత్తి నాకర్షించునట్లు 'కాంతాసమ్మితముల'గు కావ్యవాక్యములును, అర్థమాధుర్యముచే తీపి గొలుపుచునుండి, సుబోధనలచే మనుష్యప్రవర్తనమున మంచిమార్పుల నొదవింపఁజాలి యుండవలెను. కావ్యకవిత్వమునకుఁ బ్రత్యేక మగునిట్టియధికహృదయాకర్షణసామర్థ్య ముండవలెన సూచించుటకే 'కవికర్ణరసాయన' కారుఁడు—

గీ. యతి విటుఁడు గాక పోవు టె ట్లస్మదీయ। కావ్యశృంగారవర్ణనాకర్ణనమున!
విటుఁడు యతి గాక పోరాదు వెస మదీయ। కావ్యవైరాగ్యవర్ణనాకర్ణనమున.

అని కావ్యాదిని ప్రతిజ్ఞ పలికినాఁడు. ఈపద్యమును నే నిం దుదాహరించుట, యేతత్కావ్యకవిత్వ మింతకుఁ దగియున్న దనిగాని కవి దీనిచే నాత్మస్తుతి చేసికొన్నాఁడనిగాని, లేక పద్యమందలియువయవార్థమునుపట్టి, యతిని కేవలము విటుని చేయుటయు, విటుని యతి నొనర్చుటయు, కావ్యబోధన మొనఁగూర్చుపని యనిగాని, తెలుపుటకుఁ గాదు. ఈపద్యమునుండి మనము ప్రధానముగ గ్రహింపవలయుపరమార్థము, చదువరులమనోవృత్తుల నొకపుంతనుండి, వేరొకపుంత కింతబలముగఁ ద్రిప్పఁజాలి కావ్యకవిత్వము మానసికము లగుప్రయోజనముల నొనఁగూర్పవలెనుగాని, కేవలశబ్దాడంబరము చూపి యూరకుండరా దనుట. ఈయర్థమును ప్రబంధకవులకు దెలుపుటకే కవి యీపద్యమును వ్రాసినాఁ డని యూహింతము. ఇట్టికావ్యలక్షముల నిరూపించుటకే శబ్దశాసనుఁ డని బిరు దందిన నన్నయభట్టారకుఁడు:—

శ్లో. విశ్వశ్రేయః కావ్యం; తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ
సావాగ్యా రసవృత్తిః సాధ్వ్యోహి రసో యథా తథం కవిభిః.

అని నిరూపించుచున్నాఁడు. ఈశ్లోకము నే యప్పకవి నాలుగుమూలసూములుగఁ జేసి వానియర్థమును పదునాలుగుపుటల పద్యములుగ విస్తరించినాఁ తత్పౌనరుక్త్యము గ్రంథవిస్తరతకుఁ గారణముగాన, ఆ శ్లోకసారమె మన మిగ్రహింప నగును. ఇందు—'విశ్వశ్రేయః కావ్య' మ్మనునది యెల్లకావ్యములకుఁ బ్రధలక్షణము* మనము పరిగణింపవలెను—కావ్యముగాని, తత్పర్యాయనామం 'ప్రబంధము'గాని విశ్వశ్రేయోదాయక మనఁగా లోకమునకుఁ జదువరులకు మేలుకనదిగ నుండవలయును. అనఁగా నొకప్రబంధమేదేని చదువుటకు ఫలము ఖైకము లగు కొన్నిపదముల నేర్చుకొనుటమాత్రమేగాక లోకానుభవాదికభిసంపాదనముచే మనుష్యప్రవర్తనమును జక్కపఱచుకొనుటయై యుండవలెను.

మనువసుచరిత్ర రచనావిమర్శనము.

నమును కాపాడుటయేగాక మనుష్యుని జీవనవ్యాపారముల సుఖవృత్తికిఁగూడ నీకః విద్యయే మూలాధారము. మనుష్యుఁడు ప్రపంచచింతలలోఁ దగిలి వ్యాకులమనస్కుఁడై యున్నపుడును, కాయికశ్రమచే బడలి యొండొకపని ముట్టఁజాలకున్నప్పుడును, మరియే దేనికారణమున దైన్యవృత్తిఁ బూని నిస్పృహతఁ గొన్నప్పుడును, షేక్‌పియరు, కాళిదాసులవంటి మహాకవుల కవిత్వాంశములనించుక చవిచూచెనేని యెస్వస్థచిత్తుఁడై యుల్లాసమున నోలలాడుచు, జీవనోత్సుకుఁ డయి తనపూర్వపుచింతలనెల్ల మఱచును ఇట్లగుటనే సంకుసాల నృసింహకవి—

> మనమునఁ గొన్న నెవ్వగల మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం
> బనఘ కథాముఖంబున హితాహితబోధ మొనర్తు రింపుగాఁ
> గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్
> ఘనమతు లెల్లవారికి నకారణబంధులుగారె సత్కవుల్.

ని కవులను కొనియాడుచున్నాఁడు. కవిత్వ మిట్టిమనోబోధనాసామర్థ్యము కలదియగుటకు కవి యగువాఁడు బాహ్యాంతరప్రపంచస్వభావపరిశోధనమున నారితేరినఁడుగ నుండి ప్రకృతిసత్యములను, ప్రకృతిచిత్రములను, సద్యస్స్ఫురణకు వచ్చునట్లు సమనస్సులకుఁ బొడచూపి, చూపఱులదృష్టి నింద్రజాలుఁడువలె హృదయ మొందుఁదక్కియుండు నట్లాకర్షింపవలెను. రంగస్థలమునుండి సూత్రధారుఁడు తెఱ
గు వెడలించి నంతటనే, మనోహరపాత్రదర్శనమునఁ జూపరులచూడ్కియు
అప్రయత్నపూర్వకముగ లగ్నమై యానందపరవశ ము... ...జమెనక...
చెవిసోకు నంతటనే, సృష్టియందలివింత లెన్నియో
...డకట్టి, మనస్సు నానందాబ్ధియం దోలలాడింపవలెను.
నే సృష్టిపదార్థ సౌభాగ్యములను గుర్తెఱుఁగుచు, నిం...
మనము గౌరవించుకొనుచున్నాము. కవితా...
మనస్సుల నువ్వెత్తుగ నెచ్చరిచ్చుటి...
పుష్పితారామసీమలందును,
...గును త్రిప్పి...

మనువసుచరిత్ర రచనావిమర్శనము.

...తవఅకును చూపితిని. మనయాదిమకవులసంకల్ప మెంతయు నిట్టిశ్రేయస్సును ...లోకమునకుఁ గూర్చుటయేయై యుండెనుగాని స్వభాషాపాండిత్యప్రకర్షముఁ జూపి కొనుటకుఁగా నుండలేదు. భాష యనునది వారిహృదయవీధులందు మహోన్నతముగఁ బొడచూపు భావార్థసంపదను, చదువరులకు హృదయతారాకర్షణముఁ గావించుపనికి ...త్రమె స్వీకరింపఁబడుచు, వారికి వశవర్తినియై యుండెను. తరువాతికవులలో గొప్పమార్పులు పొడమి కవులను భాషకే వశవర్తులుగఁ జేసి, శబ్దము లీడ్చుకొనుచుఁ బోయిన ట్లెల్ల వారుపోవుట కల్గించెను. భావప్రౌఢిమయు నర్థగాంభీర్యమును చూపు టకుమాఱుగ శబ్దపాండిత్యమును, శబ్దచిత్రములనే చూపి తరువాతికవులు శబ్ద ... లల్గఁజొచ్చిరి. ఇట్టి శబ్దప్రకర్షముఁజూపు నిచ్ఛతోలుదొట్టె నిరపాయకరముగ యారంభ మయ్యెను. పద్యములనడక యంతట నొక్కతీరుననే యున్నయెడల ... వారిచెవికి కొంతసేపటి కొకవిధమైనయలయికఁబుట్టించి వేసట గల్గించు ననుతే పుతో, తద్గమనిక, నాయాయిసందర్భములందు చెవి నాకర్షించు పనికి, గానవైచిత్ర్య గల్గియింపొదవునట్లు మార్చుచుండువాడుక మన యాదిమకవులందే యారంభ మయ్యె... ఇట్లుపకరణప్రాయము లైనశబ్దవైచిత్ర్యము లాదిమకవులకల్పనయందు కావ్యగుణానుభ... రసమును మరింతయనుభవయోగ్యము గావించుపనికిమాత్రమే తోడగుచువచ్చె... కవియొక్క హృదయ గుణానుభవోన్నతినిబట్టి పద్యగమనోన్నతియు మాఱ వచ్చెను. కవియొక్క హృదయకోశమునం దొక్కొక్క రసానుభవ ముప్పొంగి విరియఁగోలఁది... ఆతనికలమునుండి ప్రవహించు పద్యధారయు, తదను

దరంగరూప మగుచిత్రగతులఁ జూపట్టుచు వచ్చినది. ఈ

వులలో బమ్మెరపోతన్నను లక్ష్యభూతునిగఁ జూపవ

గొండొక భగవన్నామ మాతనికి స్ఫురించినపు డా న

నానామ మొకపట్టున విడఁజాలక ,,గోపబాలుఁడ''?

...లు; భక్తలోక

...౦ విశాలు. '—

ములకును భేదము గన్పట్టక పోదు. గుణభావప్రకటనకు మెఱుఁగు దెచ్చుటకై, తొ
దొల్త యంకురించిన యీశబ్దచిత్రకవిత్వములు, తత్కవులమార్గమునఁ గవిత నెఱపిన
తరువాతికవులచేతులలోఁబడి రాను రాను మనభాష కనేకానర్థముల నాపాదించెను.
మనుజునకు మనోబలసమగ్రత యెచ్చుగ నున్నయవస్థయందు, మనోవృత్తి, యెక్కుడు
నిర్బంధముల కోర్వ నభిలషించుటచేత యౌవనప్రాదుర్భావమునఁ గవితాప్రాదుర్భావము
నెఱపఁ దొరఁకొనినకొందఱుకవులనిందుజవ్వనంపు మనములు, కవితాప్రయుక్తి
కెన్నెన్నో భాషానిర్బంధములఁ గల్పించుకొని, యధికక్లిష్టరచనలకుఁ జొచ్చినది
“అశేష శేముషీమోష మాష మశ్నామి మాతుల!” యను ముక్కలను జదువుచు మన
పండితులు చెప్పువాడుకకథ యీయర్థమును సూచించుటకై కల్పింపఁబడినది.
“నూనూగుమీసాల నూత్నయౌవనవేళ, రచియించితి, మరుత్తరాట్చరిత్ర”—నని శ్రీనా
థుఁడు నుడివినట్లు కొందఱికవుల యారంభపుఁగవిత్వమునకును, దరువాతి కవిత్వమునకును
నిట్టిభేదముఁ గన్పట్టవచ్చును. క్లిష్టాతిక్లిష్టరచనయె ప్రౌఢత్వమనియు, నిర్బంధపరం
పరలే కవితాపటుత్వమునకు గుఱుతనియు నెన్నుట గల్గెను. నిజపటుత్వోన్నతిచే
గన్నుగానక, కవిమానసము తన్నుగట్ట త్రాళ్లు దానే తెచ్చిపెట్టుకొన్నది. ఇట్టి యభి
లాషలలోఁ దగుల్కొని, ప్రకృతిపరిశోధనమునకును స్వాభావికగుణధర్మవ్యా
ఖ్యానమునకును కవి వెలి యైనాఁడు. ఇట్టియభిలాషకు ఫలంబుగ రాను రాను మనకా
వ్యములం దతిశయోక్తులును, యమకము, అనుప్రాసము, ద్వ్యర్థి, శ్లేష, మున్నగశబ్ద
చిత్రములను విస్తరించెను. మనభాషయందీద్వ్యర్థిశ్లేషకవిత్వమునకుఁ దొల్త సూరప
రాజు త్రోవ దీసినాఁడు. అతనిఁజూచి రామరాజభూషణుఁడు మొదలగువారు
ద్వ్యర్థికి, త్ర్యర్థి, చతురర్థి, (నలయాదవరాఘవపాండవీయము) మొదలుగ విస్తరించి
శబ్దముల నానార్థములకు వెదకుటఁ దక్క వేరుప్రయోజన మొనగూడనిరచనకుఁ గడఁగి
నారు. మొన్నటివారిలో, పిండిప్రోలు లక్ష్మణకవి, పన్నాల రామబ్రహ్మశాస్త్రి,
మున్నగువారు నిట్లనే పాటుపడినారు. చేతనాచేతనస్వభావములఁ బరిశీలించి యర్థ
సృష్టి ముందుగఁగూర్చుకొని, దానిఁ బ్రకటించుపనికిమాత్రమే శబ్దముల వెదకుటకు
మాఱుగ, నమరాదినిఘంటువులఁ గూడఁబెట్టిన వానిని, వింతవింతశబ్దజాలములనె, ముం
దుగ సంగ్రహించి, వానిని చిత్రగతులఁ బద్యరూపమున నడిపించుపనికిమాత్రమే కవి
యర్థసందర్భమున కాలోచింపఁ జొచ్చినాఁడు. ఇట్టివారి కావ్యములలో వనవిహారాది
వర్ణనలందు మనము నేర్చుకొనునవి నైఘంటికములగు నానావృక్షలతాద్యనేకవస్తు
లగుపదములును తత్పర్యాయనామములు నెగాని, అర్థవిశేషము లంతగాఁ జూ
పమార్గమైకప్రయోజనము లగుకబ్బములందు నేనింతదనుకఁ జూపుచువచ్చిన
ములు పట్టనేరవు. వర్డ్స్‌వర్త్ను నాంగ్లేయకవి, కవితామహనీయత మీ

వెల్లరు నెఱుఁగుదురుగదా! ఆతనిస్వభావమనోహరకవితాసంపద కచ్చెరువందు నొక క్రొత్తమానిసి యాతనికడ నెట్టిగ్రంథసామగ్రి యున్నదో చూచుట కాతనిపుస్తక భాండారము (Library) నొకసారి గానిపింపుమని యొకపరిచారికను వేఁడఁగా, వా యుమ యొకతోటిలో నున్నయొకటిరెండుసతాక్వ్యములంజూపి, 'నాయజమానునకు పచ్చికబయళ్లతోను, వృక్షలతాగులతోను నిండియుండుప్రదేశములే పుస్తకములు. ఆతనికవియే విద్యాగారములని తెలిపెనఁట! ఇటీవల వెలసిన కొందఱు మనప్రబంధకవుల కన్ననో, నానార్థమాలయు, అమరనిఘంటువు, మరికొన్ని లక్షణగ్రంథములునే మూల భండారమని నేను వేఱుగఁ జెప్పనక్కఱలేదు. మనప్రబంధమునందలి చిత్రకవిత్వముం గూర్చి యింకను గొంచెము యోచింపుఁడు.. సమవర్గపదముల నేర్చి, వచ్చినయక్షరమునే మరల రప్పించుపద్యముఁ జూచి మనవారాహా యీపద్యమెంత <u>సరసముగ</u> నున్నదని యనుచుందురు. ఉత్తమకవిత్వమును సామాన్యకవిత్వమునుండి, వేఱుచేయుటకు, 'సర సము' '<u>రసము</u>' అననేమో మనము రూఢముగ నిర్ణయింపవలెను. వనితా, జనతా, ఘనతా, భినుతా, మున్నుగ సజాతీయధ్వనులు చెవి సోకునపుడు, మృదంగాదినాదము వలె శ్రోత్రముల కింపొదవింప నేగలవు. కాని మృదంగాది నాదములు ఇంద్రియ తాత్కాలికసుఖము నిచ్చి వానిఁ బ్రోయించుట చాలించినంతనే, యయ్యానన్ద గిలుపుచేయునట్లు, శబ్దచిత్ర మగునల్లిక, వినునంతసేపును కర్ణపుటంబులఁ యంతటితోడనె నిలుచును. ఇట్లు సంతోష మొసఁగుట కావ్యఫలమునకుఁ జాల యని కొంద అడుగవచ్చును. ఇందుకు నిజమైన సంతోషమనునది యెట్టిదియని, మనమ యోచింపవలెను. ఒక్కఇంద్రియసుఖము నెమాత్ర మిచ్చునది, నిజమైనసంతోష మ పించుకొనదు. మానసికసంతోషమే నిజమైన సంతోషము. ఇట్టిది స్వభావజ్ఞాన బో ధక మగునర్థకవిత్వమువలనఁ బొడమును గాని శబ్దకవిత్వమువల్లఁ గలుగదు. లాక్షణి లందుచేతనే అర్థ, శబ్ద, ఉభయములని కావ్యముల ముత్తెఱఁగుల విభజించి, యందు శ చిత్రమగు కావ్యము కడపటిదిగఁ బరిగణించియున్నారు. ఇట్లు పరిగణించుటకు కారణ శ్లేషయమకాదిశబ్దచిత్రములనిబంధములు పెట్టుకొనినవానికవిత్వమునం దర్థమాధుర్య గలుగుట కవకాశముండక పోవుటయే గాని వేఱుగాదు. ఇందుచేతనే, 'ప్రాయశో యవ చిత్రే రసపుష్టిర్న విద్యతే' యని మనప్రాచీనులే నిర్ణయించియున్నారు. నాయి నాయకులకు గుణానుభవము లయ్యెయవస్థలందును, కాలానుగుణంబుగ నెట్లు వ చుండునో, అయ్యైఋతువులందు బాహ్యప్రపంచమునం దేమేమివింతలు కొడఁ డునో, దెలుపవలసినతావుల నేవేవో కొన్ని జిలిబిలిపదముల చిత్రగమనము నుప్పవోయు నెడల నిందు, కావ్యగుణ మగురసము పొడమదు—"తగ రసా సంతతులఁ గూర్చి కావ్యము లొనర్చువారెపో కవు లనంగ—" యని యప్ప

ముట్లు కావలసియుండు నని చెప్పను. ఆపనిముట్లనుసయితము తానే
తగినఉపకరణములు కావలసియుండును.

ఇంతకును (సాపుదారీలేని) మోటగు నుపకరణములను కుండలను జేయంగ గాని మంచివానిని జేయలేకపోవును. వానిని జేయుట కైనను జాలశ్రమ పడవచ్చును. ఇట్టిపనులకు వాఁడలవాటు పడియుండలేదు. ఒకకుండను జేయుకంటె నూఱుకుండల వెలకు నమ్ముడుపోఁగలచెప్పులను గుట్టుటయే శ్రమ తక్కువయని వానికిఁ దోఁచును. కుమ్మరివాని కైనను తనకుఁదానే చెప్పులు కుట్టుకొనఁబ్రయత్నించుటయు నంతనష్టకర మైనదియే. సాలెవానికిని మఱి యితరవర్తకులకు నట్లై వారు చేయఁగలవస్తువులలోఁ దనకుఁ గావలసినవానిని బుచ్చుకొనుట యుత్తమోత్తమము. కాని యిట్టిమార్పులను బొత్తుగా నెఱుఁగని కొన్ని మోటుదేశములవారు కలరు. వారిలో ప్రతిజనుఁడును గొంచెము నేలను సంపాదించి దున్ని పైరుపెట్టుకొని తన నివాసమునకుఁ జిన్నగుడిసెనుగట్టుకొని సంగడివంటి దోనెను జేసికొని గాలపుకఱ్ఱ గాలము మొదలగువాని నమర్చుకొని చేపలఁబట్టి విల్లునమ్ములఁ జేసికొని వేటాడికాలము గడపును. అట్టివా రందఱును నింగ్లాండుదేశమువంటి భాగ్యవంతము లగుదేశములందలి నిరుపేదలకంటెను హీనస్థితిలో నున్నారు. ముతుకచాపలును బచ్చితోళ్లును వారికట్టుడుబట్టలు. వారిగదులు కోళ్లగుడిసెలవలె నుండును. వారిపనిముట్లు మోటగువియే. తనకుఁగావలసిన ప్రతివస్తువును తానే చేసికొనువాడుక గలచోట నొకటినను దిన్నగ నుండనేరదు. ఇదికారణముగ నింగ్లీషువారివంటి నాగరికదేశీయులు కొలఁది నధికసౌఖ్యముతో నుండఁగలమోటుదేశములందు నాదేశనివాసులలో కొలఁది నొంటిపూట తిని బ్రతుకుచుందురు.

3 వ పాఠము.

వాణిజ్యము (Commerce)

దేశములవారు తమతమదేశములలోఁ బుట్టినట్టియుఁ జేయఁబడునట్టియు సర
కొనువాడుక గలదు. దానినే మనము వాణిజ్య మందుము. అన్నిదేశముల
మగుపంటలే పండవు, గాన వాణిజ్యము మూలమునఁ బ్రతిదేశమును
గలవస్తువుల ననుభవింపవచ్చును. ఇంగ్లాండు శీతలదేశ మగుటంబట్టి
శీతమున పండునటుల నచటఁ గానేరదు. అచట నుష్ణగృహము లవఁ

ధనశాస్త్ర సంగ్రహము.

ండ్లను గట్టి క్రింద నిప్పులువేసి యిట్టియుష్ణదేశపు పైర్లఁ జేయుదురు. ఇది
శ్రమకర మగునట్టియుఁ వ్యయకరమగునట్టియు పని. ప్రత్తి యిండియా యమె
మొద లగునుష్ణదేశపుభూములలోఁ బెరుగును. ఈయా దేశములనుండి యింగ్లాం
పువారు ప్రత్తిని దెప్పించుకొందురు. ఇంగ్లాండు దేశపువారివలెఁ బ్రత్తిని జవుక గా
నేయు నేర్పును దగిన యంత్రసామగ్రియును, మనదేశపువారికిని నమెరికా
కకినిగూడ లేనందున మనము ప్రత్తిని బండించి యింగ్లాండునకుఁ బంపుదుము.
టినుండి వారు సులభముగ నేసినబట్టలను దెప్పించుకొందుము. ఇవ్విధమునఁ
త్తి పండనియింగ్లాండు దేశపువారికిని, పండియు సులభముగ నేసికొననేరని మనకును
హాడ బట్టలు సులభముగ నమరి రెండుదేశములవారము లాభమును బొందుచున్నాము.

ఇంగ్లాండు దేశీయు లనుదినము "టీ" యను నాకుకషాయమునకుఁ గావలసిన
తేయాకు మనహిందూదేశము చీనాదేశమువంటి యుష్ణదేశములలోఁ గాని పెరుగదు.
ంగ్లాండులోఁ బెంపవలె నన్నఁ బయిని చెప్పినయుష్ణగృహములలోనే పెంచవల
యును "టీ" లో వేసికొను పంచదార చెఱకుగడలనుండి తీసినరసముతోఁ జేయఁ
బడును. అట్టి చెఱకుపైరు పశ్చిమహిందూద్వీపములలోను మనదేశమునను గలదు. ఇం
గ్లాండునందుఁ దేయాకువలెనే యిద్దియుఁ బెరుగునుగాన నింగ్లాండుదేశీయులకు వలయు
తేయాకు పంచదారల నీయాదేశములనుండియే వారు తెప్పించుకొందురు. వీనికి బదులు
లోహము లంతగా దొరకకపోవుటచేతను మనకుఁ జేయ నేర్పు లేకపోవుటచేతను
దేశమున దొరకఁజాలని, కత్తులు, కత్తెరలు, సూదులు, బట్టలు మొదలగువస్తువులన
మనకంటెను జీనావారికంటెను బాగుగను నయముగను జేయఁగలరు. ఇవ్విధమ
రెండుదేశములవారికిని దమతమదేశములలో లేకున్నను పుట్టి పెరిగి చేయఁబడిన
వులవలె వాని ననుభవించులాభము గలిగినది.

జలమార్గము (నీటిమీఁద రాకపోకలు) వాణిజ్యమున కెంతయుపయోగకర
దియు వీలైనదియునైయున్నది? భగవంతుఁడు సముద్రమూలముగ దేశమునుండి
దేశము నెడము చేయ నుద్దేశించినటులఁ దోఁచఁ గలదు, గాని వాణిజ్యవిష
నాలోచించినపుడు దేశములనుదగ్గర చేయుటకెంతమంచిసాధనముమఱియొకటి
మన దేశమునకు నింగ్లాండుదేశమునకును మధ్యభాగము సముద్రములేక భూ
యున్నయెడల మనప్రత్తి నచటికిఁ బంపుటకుఁ గాఁ గలదారిబత్తెము
నధిక మగును. ఇంగ్లాండునుండి మనదేశమునకు వచ్చుకత్తులు సూదులు
వులు నాటుమార్గమున వచ్చుటకు వానివాని వెలలకంటెఁ ద్రోవ త
వగును. ఒకవర్తకపు ఓడమీఁద మనదేశమునకు వచ్చుసరకులు భూ

ధనశాస్త్రసంగ్రహము.

నన్న నెన్నియెద్దులు నెన్నిగుఱ్ఱములు బండిలాఁగఁ గలయెన్ని యితరజంతువులు యునో యాలోచింపుఁడు. వీనికి మేతకర్చెంతయగునో, వీనిలో నెన్ని త్రోవఁ ములోఁ జనిపోఁగలవో త్రోవప్రయాణములో బడలికఁ దీర్చుకొని ముందుప్రయా చేయవలసియుండునుగాన నెంతకాల మగునో యూహింపుము. నీరు మేతలనడ మహోపాయువులే, లాగుగుఱ్ఱములుగాఁ గలయోడల కగువ్యయమును సదుపాయప ఆలోచింపుఁడు. ఓడకుఁ దెఁచాపఁగట్టి వదలినఁ జాలును. పయిని చెప్పినవ్యయ వె దియు నక్కఱలేకయే జరిగిపోవును. ఇంతియకాక చాలసొమ్ము వ్యయపఱిచి బండ్లకఁ బాటను (రోడ్డు) వేయవలసినయావశ్యక మోడప్రయాణమున నుండదుగదా? సముద్రవే మనకొఱకు భగవంతుఁ డేర్పఱిచిన సిద్ధమైనరోడ్డుగ నున్నది.

బండిని భూమిమీఁద నీడ్చునటుల ఓడను సముద్రముమీఁద లాగ నావశ్యకము లేదు. జలమార్గమున కిన్ని సదుపాయము లున్నవి. కాఁబట్టియే సరకులను దీసికొనివచ్చు టకు రహదారికాలువలు త్రవ్వఁబడి యున్నవి. కాలువలు నీటిమీఁద నున్నబరువుసర కులఁ గలపడవను రెండెద్దులు సులభముగ లాగఁగలవు; అంతే బరువుమోఁత గలబండిని భూమిమీఁద నాలుగెద్దు లైనను లాగఁజాలవు.

ఇటుల భగవంతుఁడు మన కిన్ని సదుపాయముల నమర్చియుండ వానికిఁ గృతజ్ఞుల యియుండి. నెమ్మదిగ వర్తకవ్యాపారముల జరుపుకొనుటకుమాఱు, పలుదేశముల ర లాండ్డొరులతోఁ బోరాటములు పెట్టుకొని యుద్ధములఁ జేసి చంపుకొను ంతపాపకర మయినపని? మూర్ఖు లగువారికి శ్రేష్ఠతరము లగునిట్టిసదుపాయముల వంతుఁ డెన్నిటి ననుగ్రహించినను వ్యర్థమేగద?

రవ పాఠము.

నాణెము (Coin)

బంగారము, రాగి వీనితోఁ జేయఁబడిన చిన్నముక్కలను నులు తమసరకుల నేల యిచ్చెదరు? దీనికిఁగారణము నెవరి నాణెము లనఁబడుముద్రలు గలయీలోహపుచిన్నముక్కలు బుచ్చుకొని తాము కోరినవస్తువు లేవయిన నమ్ముటకుఁ బ్రతిజనుఁడు ఎదుఱుచెప్పదురు. అట్టినాణెము లిచ్చి, బియ్యము నమ్మువాఁడు బుచ్చుకొని నైన తమ

ను సాలెవాఁడు నేసినబట్టలను దదితరు లితరవస్తువుల నిత్తురు. బియ్యపువాఁ
సాలెవాఁడును దాము సంపాదించిననాణెములతోఁ బొలముకాపువద్ద ధాన్య
వర్తకునివద్ద నూలును గొనఁగలరు గాన నాణెములఁ బుచ్చుకొని తమబియ్య
బట్టల నమ్మ నొప్పుకొందురు. నాణెపుముక్కలతో వలయుపదార్థములఁ గొన
నగాని నాణెపుముక్కలే పొట్టకుతిండియుఁ గట్టబట్టలును గానేరవుగద. అట్టి
బంగారు, వెండి, రాగి, ముక్కలఁబుచ్చుకొని తినుబండారపు వస్తువుల నీయఁ
థమున నాయావస్తువులఁ గలవా రెట్లుసిద్ధపడి సమ్మతించిరి? గులకరాళ్లనో
ముక్కలనో నాణెములవలె మన మేల యుపయోగింపఁగూడదు? మనమేల వాని
పయోగింపము? ఈసంగతుల మన మిట సావకాశముగ విచారింతము. ఈలో
పుముక్కలపైని రాణి(యేలిక)తలను ముద్రింప వలె నని రాజుచట్ట మేర్పడెను.
అదికారణముగ నివి, విలువను బొంది సొమ్ముగ వ్యవహరింపఁబడు చున్నవని కొంద
ఊహింతురు, గాని అది సరియైన యభిప్రాయముకాదు. ఏలయన నరరూపాయి
కాసంత పెద్దనాణెమును రాగితోఁజేసి ముద్రింపించి యర్థరూప్యపు కాసనినయెడల
వెండి యర్థరూప్యమునకు రాఁగలబియ్యము నారాగినాణెమున కెన్నటికి నీవు
గొన లేవు. అట్టిరాగిముక్క నర్థరూప్య మని పిలువవలసిన దని చట్టము శాసించినంతమా
త్రమున దానివిలువ హెచ్చు కానేరదు. ఒక యరణా వెల గలబియ్యమున కట్టిరాగి
యరరూపాయలను రెంటిని నీయవలసి యుండును. కాఁబట్టి నాణెములకు విలువ దెచ్చు
నది చట్టముగాని ముద్రలుగాని కావు. అనేకము లగునర్థరూప్యపుకాసులను నీ
కరఁగించి వెండిముద్దక్రిందఁ జేసి కంసాలి కమ్మచూపిన నీ వెన్నియర్థరూప్యపుకాసుల
గరఁగించితివో దాదాపుగా నంతసొమ్ము నీకు వాఁ డిచ్చును. బంగారునాణెములుగు
నట్లే యుండును. వెండిబంగారములు, నాణెమురూపమున నున్నను, గిన్నెల
ముల రూపమున నున్నను, మఱియేనగలరూపమున నున్నను వెలగలవిగ నే యు
వీనికంటెఁ జాలవెల తక్కువ యైనను రాగికూడ కానుల యరణాల రూపమును
ను, హరివాణముల చెంబుల రూపముననున్నను, వెల గలిగి యుండును.
బంగారు వెండిమొదలగునితరలోహములు స్వతస్సిద్ధముగనె మూల్యవంతవ
డినచో వీనిని నాణెములుగఁ జేయుతలఁపే జనులకుఁ గలిగి యుండకపో
దేశముల వారు నాణెములకుబదు లనేకము లగునితరవస్తువులను సొమ్ముగా
మనదేశముల కప్పుడప్పుడు వచ్చి పోవుచుండు లంబాడీతండాలల
గవ్వలపేరే కంఠాభరణము. ఆఫ్రికాఖండమున నున్ననీగ్రోజాతి
గవ్వల నెంతోమక్కువతోఁ జూచెదరు. వీరిలో స్త్రీలు వీనిని

కొని కంఠముల ధరింతురు. వానినే ధనముగఁగూడ వారు వాడుదురు యిరువదిగవ్వలతో వారొకదినమునకు సరిపడినభోజనసామగ్రిని గొందురు.

ఆఫ్రికాఖండములోనే యింకొకచోట నివసించువారొకేతీరున నేక గలగుడ్డతునుకలను ధనముగా వ్యవహరింతురు. అట్టిబట్టతునుకలతోఁ దా. బట్టలఁజేసికొందమనుతలఁపు లేనివారుగూడ వానినిచ్చి కావలసినసరకులఁ గ ననుతలంపుతోఁ దమవద్దనున్న యమ్ముడుసరకులనిచ్చి యీబట్టతునుకల హింతురు.

కాని వెండినాణెములవలెను మఱియితరలోహపునాణెములవలెను ఈవస్తువు గా జనులకు నుపయోగకరమైనవి కావు. ఈలోహపునాణెములు సులభముగ లగునవిగాని యరుగుదలవలన శీఘ్రముగ నశించునవిగాని గావు. ఇంతియకాక ను రూపాయలవెలగలసరకుల నుంచుకొనుటకుఁ బట్టుస్థలములో నూఱవవంతైనను ను రూపాయిలనగదు నుంచుటకు నావశ్యక ముండదు. ఈకడపటియంశ మన్నిటిలో ముఖ్య ముగ బంగారు వెండిలోహములపట్ల వర్తించును. రాగినాణెములు చిల్లరకర్చులకు వీలైనంత పెద్దపెద్ద మొత్తపుకర్చులకుఁ గానేరవు. గేదెయొక్కగాని యావుయొక్క గాని వెలక్రింద రాగిడబ్బులనిచ్చిన నాడబ్బులమూట యమితమగుబరువు గల దగును. ఇరువదియావులవెలనైనను వెండినాణెములఁ జెల్లించిన నమ్మినవాఁడు రాగిడబ్బులమూ టంతమూటను మోవ నావశ్యకముండదు. బంగారునాణెములఁ జెల్లించిన మూట యక్కఱయే యుండదు.

ఈవిషయమున కరెన్సీనోట్లు (Currency notes) అనియు రూనోట్లనియు నము వాడు బ్యాంకిచీటి యింతకంటె నెక్కువ వీలైనది. ఆచీటిని దలఁచుగా రూపకమగు ధనమని మన మనుకొనినను నిజముగా నది రొక్కమగుసొమ్ము మాత్ర యాకాగితముఁ జూపువారి కంపైని ముద్రితమైనమొత్తము సొమ్ము నిచ్చెద నంబడికఁ దెల్పుపత్రమైయున్నది. అట్టిచీటికిబదులుగ బంగారమునుగాని వెండిని దైన నెవరైన నిచ్చెదరన్నమాటను మనము నమ్మనియెడల దానిని మన మెవ పుచ్చుకొనము. జనుల కీనమ్మక మున్నంతకాలము సొమ్మునకు బదులుగ బుచ్చుకొందురు. ఏలయనఁ దాముకోరినపుడెల్ల దానికి రొక్కపు ట్టినమ్మకము వారికిఁ గలదు.

౫ వ పాఠము.

మొదటి భాగము.

విలువనుగుఱించి (Of Value)

ులువనుజూచి యింతస్సల మాత్రమింపఁగలవని మన మెన్నఁదగినదానికంటెఁ
క్కువసలములో నిముడుటచే వెండి బంగారులు ద్రవ్యముగ వాడుటకు మిగుల
ోహము లయియున్నవి. ఇనుమంత యుపయోగకరములు గాని యీ వెండి
లవెల హెచ్చగుటకుఁ గారణమేమైయుండునని యాలోచించినయెడల యంత
పయోగకరములు కాకుండుటయేయిందుకుఁ గారణముగ నగుపడఁగలదు. కత్తులు,
ర్రలు, పారలు, గొడ్డళ్లు, గునపములు, మొదలగునినుపపనిముట్లు లేనియెడల మనము
గుల కష్టపడుదుము. ఇవి యేయితరలోహములతోను నినుముతోవలె నంత బాగుగఁ
యఁబడ నేరవు. వెండి బంగారులతోఁ జేయఁబడిన యుపకరణములు నిశ్చయముగ
నుపయోగకరములు కావు. మిగుల నుపయోగకర మైనప్రతివస్తువు విలువగలదిగానుండ
నావశ్యకము లేదన్న సంగతి మనస్సునకుఁ బట్టించుకొని జ్ఞాపక ముంచుకొనవలెను. ఎటు
లన:—గాలి, నీరు, లేకున్న మనము జీవింప నేరముగాన వానికన్న నుపయోగకరము
లైనవస్తువు లితరములు లేవని యొప్పుకొనవలసియున్నది. అయినను బ్రపంచములో
మొత్తముమీఁద నెచ్చటను వానిని వెలకుఁగొన మనము వినియు చూచియునుండలేదు.
ఇందుకుఁగారణ మవి యొకరిసొత్తుగాక యెచటఁబట్టిన నచ్చట వెలనియ్యకయే దొర
కును. కొన్నిచోట్ల నీరు దొరకుటయే యరుదు. అట్టితావుల జనులు వెల నిచ్చి కొనుదు
రన్న విషయము సామాన్యముగ మనకందఱకుఁ దెలిసినదే. అయినను భగవదనుగ్రహమ
వలన నది విస్తారము. నీరు దొరకెడు ప్రదేశములలో నెంతయుపయోగకర మైనదో
నిచ్చి కొనవలసివచ్చెడు తావులలోఁగూడ నంతేయుపయోగకర మైనదిగాని
కంటె నెక్కువదికాదు. దొరకినచోట దానికంతవెల దెచ్చుటకుఁ గారణము
కమియే. అటులే యినుమెచట నరుదుగ దొరకునో యచ్చట దానికి వెల
నుండును. కొన్ని దేశములలో నినుము దొరక నే దొరకదు. ఆదేశపువారు
సిన మేకులను దమ కతిప్రియములగు పశువులనైన నిచ్చి పుచ్చుకొననిచ్చ

లోహములన్నిటిలో మిగులఁ బ్రయోజనకారియుయిన యీ
గ్రహమువలనఁ బెక్కు దేశములందు బాహుళ్యముగ దొరకును.
నుండిత్రవ్వితీసి, పిదపఁ గొలుముులలోఁబెట్టి యటుపైని పని
పయోగింపఁగలముగాని యంతకుముం దేమియుఁ

సీ. శుభమస్తు వైభవప్రభుగుణసంభవశ్లాఘాపరాభూతశ
క్రభద్రమస్తు సముద్రముద్రితక్ష్మాభరాభరణకద్రూసుతప్రౌఢ
విజయోస్తు నిష్ఠురనిజభుజాసముదగ్రవిక్రమక్రమకళావిజయ
కళ్యాణమస్తు సత్కవిరాజసంకల్పకల్పనాకల్పనాకల్ప నీకు
నాయురస్తు తుషారనీహారహార। ధాళధళ్యప్రభామలధవళకీర్తి
సాంద్రచంద్రాతపక్లాంతశత్రురాజ। విరహిణీలోకహృదయారవింద నీకు. ౧౨౦.

శా. రామప్రాభవ సైంధవాధిపకుమారా సింధుభూపాల న
న్నేమోకా మదిలోఁ దలంపకు వచోహేవాకకాకోదర
స్వామి న్నాకుఁ ద్రికాలవేదియని భాషాదేవి వే రిచ్చె నా
రామారత్నము చేతిరాచిలుక నేర్పన్ నేర్చితిన్ సర్వమున్. ౧౨౧.

శా. వాదింతున్ బహువేదశాస్త్రకలనావైయాత్యసంసిద్ధి న
వ్వేదవ్యాసులతోడనైన మది సంవీక్షించి యెచ్చోట నేఁ
గాదన్నన్ మఱినిర్వహింపఁగ నశక్యం బేరి కస్మద్వచ
శ్శ్రీదాంపత్యము నాకనాకయనుకోసి గ్గయ్యెడున్ భూవరా. ౧౨౨.

మ. ప్రకటశ్రీకరరాజశేఖరమహీపాలుండు ఘోరాసుర
ప్రకటధ్వంసన మాచరింపఁగ నటన్ బ్రత్యక్షమై చంద్రమ
శ్శకలోత్తంసవధూటి నన్నొసఁగె నాశౌర్యక్రియాశాలిక
న్శుకమాత్రంబని నన్నుఁ జూడకు బుధస్తోమైకచింతామణీ. ౧౨౩.

అది యట్లుండఁగనిమ్ము హేతిహతమత్తారాతి సత్కీర్తిపా
రదశోభాకరదోఃప్రతాపశిఖిరారజ్యద్విచిత్రక్రమా
స్పదుఁ డావంచకనాథనందనుఁడు రక్షశ్శైలదంభోళి యా
దిరాత్మీమకరాంకమూర్తి గడుసన్మానించు నన్నున్ నృపా. ౧౨౪.

వక్షోణి విశంకటాసురవరగ్రామీణుదర్పంబు వా
నీయం బగునాత్మదేశమున కక్షీణత్వరం బోవఁ ద్రో
శాంతిఁ దదీయరథ్యములు నిల్పన్ నేటికి న్నిల్చినాఁ
శివకాంతసీమ నన రా జాశ్చర్యనిర్మగ్నుఁడై. ౧౨౫.

మొగంబు చూచి యిదె కాంతా కంటివే వింత తే
వచ్చు నిచ్చిలుక యాహా ఫుట్టని ట్టాడు నే
పయోనిధి స్మనిఁగె నీమాహాత్మ్య మేరీతిఁ గ
ఖతపంబు చేసెనొకొ యీకీరంబు పెం పెట్టిదో. ౧౨౬.

రుఁడు సామాన్యుండుగాఁ డెప్పు డేఁ
డ తేవలయు నీసౌజన్యధన్యాత్ము నీ
రణ్యుఁ గాంతిమతి కిమ్మా వేడ్క సంధిల్ల నం
నృపాలుండు మృదంగభేరిపటహస్తోమాతిసన్నాహుఁడై. ౧౨౮.

గీ. చని కనుంగొని యత్యంతవినయసంభ్ర । మంబు లుప్పొంగ నాలింగనం బొనర్చి
హేమధన్వమహీపాలుఁడేని యింత । వేఱుసేయఁడుగా మమ్ము వీరవర్య. ౧౨౯.

గీ. ఇట్లు చేరువ కేతెంచి యిష్టబంధుఁ। డయిననుఁ జూచి పోవునంతయును లేదె.
యనుచు విహితానులాపంబు లాడుసింధు।కువలయాధీశుప్రియము చేకొని యతండు.

శా. ఆరూఢిం బురరాజవీధి విభవాహంకారజంభారియై
రా రా నంతకుమున్న కాంతిమతి యారాచిల్కయుం దాను గే
లీరాజన్మణిసౌధ మెక్కఁ దమి నాలీలావతీమన్మథా
కారశ్రీనిధి రాజశేఖరమహీకాంతు న్నిరీక్షింపఁగన్. ౧౩౦.

చ. చిలుక పురోహితుం డగుచుఁ జెంగట నుండఁగ సిగ్గు పెందెరల్
దొలఁగఁగఁ ద్రోచి బంధుగతిఁ దోరపుఁగోర్కులు సందడింపఁగాఁ
దలఁపు లతాంగికన్న మును తాన కనుంగవ దోయిలించి చూ
పులఁ దలఁబ్రాలుపోసె నృపపుత్రునిపై విరహాగ్నిసాక్షిగన్. ౧౩౧

ప. అప్పు డారాజకీరంబు రాజముఖి కిట్లనియె. ౧౩౨

ఉ. చేడియ యీనృపాలకులశేఖరు సంతతదానశీలుఁ గొం
డాడఁగ వేయినోళ్ళు వలె నంచు వచించితి నప్పు డిచ్చకం
బాడితినో నిజంబ కొనియాడితినో యిటుఁ గన్నులారఁగాఁ
జూడుము హేమధన్వనృపసూతిమనోహరరూపసంపదల్.

సీ. తలిరాకుఁబోఁడి నీతపములు ఫలియించెఁ గడలేనిమమతలఁ గలయవమ్మ
చంపకగంధి నీసంకల్ప మీడేఱె నానందవార్ధి నోలాడవమ్మ
పల్లవపాణి నీభాగ్యంబు చేకూఱె మనసులోఁ దహతహ ల్మానవమ్మ
పూర్ణేందువదన నీపుణ్యంబు సమకూఱెఁ జిరవైభవోన్నతిఁ జెలఁగవమ్మ
మాట లింకేల సౌఖ్యసామ్రాజ్యమునకుఁ। గంబుకంధర పట్టంబు గట్టఁ
బెనిమిటియు నీవు మచ్చిక ననఁగి పెనఁగి। మగువ నామీఁదిపక్షు

ఉ. ఎక్కడి రాజరాజసుతుఁ డెక్కడి నిర్జరరాజనందనుం
డెక్కడి యిందిరాతనయుఁ డేలను తెంతురొ కాని లోకు లీ

తృతీయాశ్వాసము.

చక్కనిమానవేశ్వరునిచందము చూడరు సువ్వె యొక్కనాఁ
డక్కఱతోడ వానిఁ గలయంగనునంగనభాగ్య మెట్టిదో. ౧౨.

కం. అని యపుడు రాజకీరము । వనితామణి నధికమధురవాగమృతాబ్ధిన్
మునిఁగించె నచట మైంధవ । జనపాలకనందనుండు సంభ్రమపరుఁడై. ౧౩

సీ. కనకపంజరశారికాకీరకిన్నరద్వంద్వకోలాహలోత్తాలరవము
ముహురనిలోద్ధూతతుహినోదభస్త్రికాపతదంబుకణగణప్లావితంబు
మర్గళౌఘుధిమధిమధ్వానగతినటత్కుంజధృన్మండలీరంజితంబు
జాలకాంతరలసచ్చందనాగరుధూపసౌరభసంభారసంభృతంబు
లలితతోరణమాలికాలంకృతంబు । బహువితానవితానవిభాసితంబు
నైననవరత్నకీలితహర్మ్య మొకటి । విడిది గావించి యవ్విభు విడియఁజేసి. ౧

కం. తననగరి కరిగె నపుడ । జ్జనపతినందనుఁడు కేళిసౌధస్థలిపై
వనితామణిఁ దలపోయుచు । ననువేలదృఢానురాగుఁడై యుండుతఱిన్. ౧౫

చ. పనివడి పద్మినిం బగలుఁ బైకొనియుండుట గాననీక వం
చన నటియించి పశ్చిమదిశారమణిం గలయంగఁ బోవుచో
వనజహితుండు మై తుడిచి వైవఁగ రాలుపరాగపుంజమో
యనఁ గనుపట్టె నస్తశిఖరాంతరసీమల సాంధ్యరాగముల్. ౧౬.

గీ. అపుడు చీఁకటి యల్లల నాక్రమించి । పార్థివాగ్రణి యనురామభద్రుమీఁదఁ
బొంచి యమ్ములవాన నిండించె నపుడు । చిత్తసంభవుఁ డలయింద్రజిత్తనంగ.

జలజాతాహితమాంత్రికాగ్రణి కళాజాలాఢ్యుఁడై దీపికా
కలికాభీలపిషానలావిలతమఃకాలాహి మార్కొ వియ
లనాదేహము తారకానికరలాలాబిందువై యుండ వె
న్నెలమందుల్ పయిఁ బూసి తేర్చెననఁ గాన్పించెం బ్రసన్నద్యుతిన్. ౧౭.

యీ నంతకంతకుఁ జెన్నుమిగుల వెన్నెలమున్నీరు బెట్టు నిట్టవోడిచినం దొట్టి
గలింటిచందంబున నందంబై కనుపట్టె నప్పు డుప్పతిల్లు విరహపరితాపంబులఁ
లగుచుం దెగి ఘనశోకంబు లగుచక్రవాకంబులును నరవిరిసి నెఱసి చెంగ
గల్వవిరులకచ్చుల మెచ్చులక్రొత్త నెత్తావిమొత్తంబుల నెత్తుకొని హత్తు
మెత్తనం దిరుగుజిలిబిలివలికరువలిబలంబులును నిండునెలమగండు గండు
ఁ దేఁటిచూచినతోఁగమగువ విరులనిగనిగనిగుడం జాపుఁజాలనంజాలి
ందలిమధురమధురసకణవిసరంబు లెసక మెసఁగం గ్రోలి మైమఱచి
తుమ్మెదకొదమపదుపులును బుటపుటనికటికివెన్నెలతుటుములఁ

తమతమ ములఁజంచూపుటంబులంగమిచి సముచితోపలాలనంబునం దెచ్చి యిచ్చి హస్తతలంబునం బొదమిన చిటపాటలు గరితలు గరితాల్ప నెఱతనంబున నటియించి హస్తతటంబునం బొదమిన చిటపాటలు గరంగితరంగితంబగుచుం బొంగి వో ఘటియించుచంచచ్చకోరవిటపటలంబులును నిజకాముకుల కురంగాంకోపలసలిలంబులం బొఱ నేఱులఘుమఘుమధ్వానంబులును చనుచక్కని చందనగంధులయందియలసందడి నక్కటికింబిక్కటిలునక్కఱజిక్కి దండియలు మీటుచుం బాడు యును గుసుమకోదండచండశరకోదండదండితలగుచు దండియలు మీటుచుం బాడు చేడియలకలకలంబులును దండోపతండంబు లగురుచిరకాండంబుల మెండుకొను వెండిపళ్ళెరంబు లొండొండ నిండఁ బుండ్రేక్షుఖండశర్కరాఖండక్షీరపూరంబులు నించియించువిలుకానిమామకుఁ బ్రేమ నర్పించు కన్నియలతిప్ప నియెలుంగులయలబలంబులును నై విజృంభించి పంచశరశరసంచయవంచితధైర్యుండగుచు నమ్మహీవల్లభుం డా యల్లకభరంబున నుల్లంబు తల్లగిలం దురపిల్లుచుండె నంతఁ గాంతిమతియును నత్యంతసంతాపితాంతరంగ యగుచు వగలనొగులం దగుసఖుల కొప్పగించి యచ్చిలుక ౧౪౨.

తోడు నరపతిచందం బరయ రయంబున నేతెంచిన.

రాచకొమారుఁడు ముద్దుల। రాచిలుకం జూచి పలికె రసవద్వాకస ౧౪౩
ద్వాచాలమధురమధురిమ। మోచాఫలసార నాకు ముచ్చటదీఱన్.

క్షితిపాలకుఁ డేమనియెం। జతురిక యేమనియె నితరసఖు లేమని రా ౧౪౪
సతిమణి దా నేమనియెను। మతిశాలీ వేగఁ జెప్పుమా యన నదియున్.

మనుజేంద్ర యలకేలివనములో మీ రంపఁ బనివిని శుద్ధాంతమునకుఁ బోయి
తిమి యటమున్న కాంతిమతీకుమారికావిరహాపలాపముల్ విని నృపాలుఁ
డును దేవియును వచ్చి తనయచక్కటినుండఁ జతురిక వన్నించె నతనియెదు
నేను దేవర రాక యెఱిఁగింప హర్షించి యచటికి వేవేగ నరుగుదెంచె
నిటఁ గుమారిక నన్ను నెంతేని గార। వించి భవదీయగుణము లాలించి ప
శరశరాహతిఁ గుందె దుర్భరవియోగ। భరము భరియింపఁజాలక తెరలిపడు

సీ. తుదగోళ్ళఁ బలుమాఱుఁ ద్రుంచి ప్రోవులుగాఁగ వేసినచివురులవిధము
బెట్టుగాఁ దెట్టువల్ గట్టి పైపై సెకల్ చల్లునిట్టూర్పులజాడ చూచి
మిక్కుటంబుగ మీనియుక్కచేఁ గమలినవిరిపూవుసజ్జలకగణి చూచి
కడలేని కాటుకకన్నీటికాలువ మడువులు కట్టినవడువు చూచి
కనలి యూరక పనిలేనిపనికినైన। నింత మెలకమోటతేక యయ్యింతి
ప్రాణసఖిఁ బల్కుపల్కులపగిది చూచి। నాకు వెఱఁగయ్యె న

తృతీయాశ్వాసము.

ఉ. సందియ మింతలేదు పెలుచన్ సుమమొగ్గలమిట్టకోలలన్
గందనకాయచేసె సుమకార్ముకుఁ డేమని చెప్పవాఁడ నే
నందుకుఁ దోడు వీఁడె హరిణాంకుఁ డహంకృతిఁ జాపఁజొచ్చె నిం
కం దరళాక్షిచంద మెటుగాఁగలదో యనుచుం దలంకుచున్.

వ. అప్పు డప్పుడమితేఁడు విరహాభరంబు భరియింపలేక రాకానిశాకరు నుద్దేశిం

సీ. కలుచుకొంచును ద్రావఁగాఁ గాచియున్నారు సురలు నీయెమ్మెలు స్రుక్కు నేల
క్షయము వావాఁటు వగ్గలముగా నీకనో త్రివచ్చు నీజాడలు వదల వేల
పెనుపాపపగవాఁడు పెడతలగండఁడై యుండ నీమదవృత్తి యుడుగ వేల
యదియునుగాక మే నంతయుఁ గాళిపట్టుక రాఁదొడంగె నీవికృతి యేల
యదిరిపాటుగ నుదధిలో నార్ల్వవహ్ని । నెపుడుపడియెదవో కాని యెఱుఁగరాదు
చెప్పినట్టులు వచ్చునే సితమయూఖ। యేల త్రుళ్ళెద వివియేమి మేలు నీకు. ౧౪౯.

ఉ. రాహువుగాను నిన్నఱగరాచినశూరుఁడఁగాను నీతను
ద్రోహముచేసినట్టియలరోహిణితండ్రిని గాను దజ్జగ
న్మోహిని నీలనీలకచ ముద్దులచక్కెరబొమ్మఁ గూర్పక
స్వ్యా హరిణాంక తావకమయూఖముఖంబుల నేచ నేటికిన్. ౧౫౦.

ఋత్తెఱంగునఁ జిత్తంబున నెత్తినతత్తఱంబునం దరంబుగానివిరహాభరంబు భరి
ఁజాలక పొరలునంత. ౧౫౧.

వర్షనాశనక్రమము దెలుప। మొనసి దీపించునలయింద్రధను వనంగఁ
బమిసినతాంబూలరస మనంగ। నుదయరాగంబు మెల్లన నుప్పతిల్లె. ౧౫౨.

ని పెండ్లి కెంతయును వేడ్క । నతిశాంగిగాఁ గ... రమణుచు శోభ

రాజశేఖర చరిత్రము.

యఁ జూచిన లోచనోత్సవకరప్రత్యగ్రమౌక్తికరంగవల్లు
కిఁ జూచిన సిద్ధపుణ్యాంగనాకల్పితకళ్యాణగానఫణితు
యటఁ జూచిన నవరత్ననిచయరచిత। వివిధతోరణమాలికావిలసనంబు
ందుఁ జూచిన జగదభినందితాచ్ఛ। బహువితానంబు లప్పురిఁ బరిఢవిల్లె. ౧౫౫.
చను దెంచు పౌరయాత్రిక। జనులకుఁ బర్ణానిలంబుచలువల కనఁగా
మునువాకిళ్ళను బెట్టిరి। కనకమయోదగ్రకదళికాస్తంభములన్. ౧౫౬.
అపుడు శుద్ధాంతమునకేగియవనివిభుఁడు। శుభముహూర్తంబు నేఁడు మెచ్చులవరుఁడు
లిగ మనకాంతిమతిభాగ్యగౌరవమున। నేలయాలస్య మింకఁ బూర్ణేందువదన.
సైరంధ్రులఁ బిలిపించి కు। మారికఁ గైసేయఁబంపుమా యన నద్దే
వేరియు భూపతియనుమతి। వారి నియోగింప నధికవైభవ మొదవన్. ౧౫౭
సీ. అంగనామణికిని సంపంగినూనియ శిరసంటె నొక్క రాజీవగంధి
పువ్వుఁబోఁడికి గోళ్ళ దువ్వి గంధామలకము వెట్టె నొక్క సైకతనితంబ
కలకంఠకంఠికిఁ గమ్మపన్నీట మజ్జన మార్చె నొక్క విశాలనేత్ర
యలినీలవేణికి వెలిపట్టుపావడఁ దడియొత్తె నొక్క వేదండగమన
మానవతి కోర్తు చెంగావిమడుగు గట్టె। గురుపయోధర కోర్తు క్రొవ్విరులుదుఱిమె
గీరభాషిణి కోర్తు కస్తూరియలఁదెఁ। జంద్రముఖి కోర్తు రత్నభూషణము లిడెను
క. ఆనలిననేత్ర యప్పుడు। నానావిధరత్నభూషణచ్ఛవిలోనన్
గానంగఁబడియెఁ గింశుక। సూనాంతరభాసమానశుకియో యనఁగన్.
శా. ఆరీతిన్ సఖు లొయ్యఁ దేర వసుధాధ్యక్షుండు తానక్కుమా
రీరత్నం బతిమానమానసదృఢప్రీతిన్ విలోకించి పై
... సాపింపఁ బెల్లుబ్బె జం
...

గీ. నగరి మొగసాల కేఁగ నానరవరుండు। తాను బంధులు సంభృతోత్సాహుఁ డగుచు
నెదురుగా వచ్చి తోడ్కొని యేగు దేరఁ। జూపఱకుఁ జూడ్కి కలింపులఁ జూఱలాడె

ఉ. ఈజగ మెల్ల నేలు మని యేర్పడఁ జూపెడుభంగిఁ బంకజ
శ్రీజనయిత్రు లైనతమచేతులఁ గీల్కొనఁ జేసి రత్నవి
భ్రాజహిరణ్యపాత్రికలు పల్మఱుఁ ద్రిప్పుచు నొయ్య నొయ్య నీ
రాజనముల్ ఘటించి రుడురాజనిభాస్యలు హైమధన్వికిన్. ౧౬౪.

చవులుగొలిపెడు ముత్యాలచవికెలోనఁ। బసనివెలిపట్టు నిండారఁ బఱచినట్టి
కనకపీఠికఁ జూపి యజ్జనవిభుండు। చేరి వినయంబు సేయ నాసీనుఁ డయ్యె. ౧౬౫.

డాకేల న్నిజకన్యకామణులకంఠశ్రేణి గీలించి పీ
ఠాకంజాతము లాత్మపాదనఖరేఖం దార్చి సంగీతవి
ద్యాకౌశల్యము గానరా మదికి నాహ్లాదంబు సంధిల్ల గౌ
రీకల్యాణము పాడి రప్పుడు పురంధ్రీరత్నముల్ వేడుకన్. ౧౬.

రారమ్మంచుఁ గడంగి వృద్ధవనితల్ ప్రార్థింప లజ్జానతా
కారం బంగజసజ్యకార్ముకగతిం గల్పింప నేతెంచి త
ద్రేజాక్షి కెలంకులం బసిఁడిగిండిం దోయము ల్వోయ న
గారాపల్లుని పాదము ల్గడిగె నత్యుత్ప్రమోదాత్ముఁడై. ౧

ఉ. కల్పితశోభనోచితసుకర్ములు గౌతమగార్గ్యగాలవా
నల్పమహానుభావమతు లాత్మపురోహితు లాగమోక్తసం
ప్పము చెప్ప భూధవశిఖామణి కన్యక ధారవోసె నా
ల్పవిశాలకీర్తికి జగజ్జనసంస్తవనీయమూర్తికిన్. ౧౬౮

గరనిశ్చలశౌర్యాంబుధి। తెరయెత్తినరీతి నడుమఁ దెరయెత్తిరి య
రపతియు ముద్దుపట్టిం। దెరమఱుఁగున కపుడు తోడితే నియమింపన్.
ణసఖీరత్న మరగౌను గొంగేలఁ దొడికి యొయ్యయ్యన నడువ మనఁగ
గంపుఁ దొయ్యలి యొర్తు పావడఁ దెచ్చి చిఱుతనెమ్మొము లేఁజెమట తుడువ
డి జడియుచు నిందుబింబాస్యలు కైదండ లిచ్చుచుఁ గ్రందుకొనఁగ
మానంబున మసలుటఁ బదనఖలాక్షారసాంక ముల్లక్ష్యము గనఁ
నాటెడుచూపులు క్రింద నిండఁ। గ్రమ్మి నీలాలనెలకట్టుకరణి మెఱయ
భయంబులు గడలుకొనఁగఁ। జంద్రముఖి వచ్చెఁ బెండిలిచవికకడకు.
త్రముఁ గట్టెఁ గు। రంగవిలోచనకు నపుడు రాజోత్తంసుం
యోగసౌఖ్యత। రంగితపులకాంకురాళి గ్రందుకొనంగన్. ౧౬౯

ఉ. చెలు లెల్లం గరపాణిపద్మమున నాచిన్నారిపొన్నారిము
ద్దులరాచూలివిలగ్నముం దొడికి తోడ్తో నెత్తఁగా ముత్యపుం
దలఁబ్రాలొప్పెసె వసుంధరాధిపకులోత్తంసంబుపై నమ్మహీ
తలనాథుండు నొనర్చె నట్టిపగిదిం దత్తత్క్రియాకేళికల్. ౧౨౩.

గీ. అట్లువైవాహికార్హకృత్యములు నెఱపి। నాలుగవనాఁడు సకలబాంధవులుఁ జెలఁగ
నరవరాగ్రణి లోచనానంద మొదవ। నాగవల్లి యొనర్పుటక్కై గుఱింప. ౧౨౪.

సీ. అణిముత్తియము లొక్కచెంతగా నొండొండ మేలేర్చి నిండారఁ గీలుకొలిపి
వెలలేని బ్రాఁతిపచ్చలు దెచ్చి దోయిళ్ళ నించి దట్టంబుగా నెఱపి నెఱపి
నెఱరంగుగలజాతినీలాలు గుదిగ్రుచ్చి యేనుఁగుల్ చక్కఁగా నేర్పఱించి
యెదిరి కన్గొనరానిముదురుఁగెంపులు వోసి తెఱపిఁ గానికలు క్రిక్కిఱియఁ బఱ
లయఁ జొక్కంపుగోమేధికములు నిలిపి। పంచవన్నెలముగ్గులు పరిఢవిల్లఁ
బ్రోలు దీర్చిరి చూడ్కి కింపులు ఘటింపఁ। బడఁతు లత్తఱిఁ బసిఁడికీల్ప్రతిమలనఁగ
కన్నెచనుదోయిచుట్టముల్ గానఁ బ్రీతి। వానికళ్యాణవేళకై వచ్చినట్టి
తమ్మిపూమొగ్గలో యనఁ దార్చి రచటఁ। బూజకుండలు తారకారాజముఖులు.
ంధుభూపాలుసత్కీర్తి చెలఁగిపద్మ। జాండ మవ్వల నీరీతి నావరించుఁ
ాడుఁ డనుమాడ్కిఁ దెల్లనిసున్న మలఁది। మానవతు లందు నిలిపి రైరేని
లనియెడు కాసారము। లో నీలం జెలఁగు చెంగలువమొగ్గ లనఁగ
ాల బహుదీపకళికలు। చాలఁగ ముట్టించి రంతఁ జంద్రనిభాస్యల్. ౧౨౫

మఱియుఁ దత్తదుచితకృత్యంబులు మునలక ముసలిముత్తైదువ లొనరింప నిల్చి
నిభుండగునమ్మహీకాంతుండు కాంతిమతీకన్యకాసమేతంబుగా హోమక్రియా
పంబులు బహువిధసల్లాపంబులు గురుజనవందనంబులుఁ గులదేవతాసందర్శనం
నాదియగుమంగళకరణీయంబులు గావించి.

చ. మగువయు నాథుఁడుం బసిఁడిమంచముపై వసియించి యొండొరుల్
మొగములు వంచి యోరసిలి ముంచినసిగ్గులఁ గన్నుఁగోనలన్
నగవు దొలంక విప్రమిథునంబుల కిచ్చిరి దివ్యవాసనల్
బుగులుకొనంగఁ జేసినయపూర్వమనోహరవీటికావళుల్.

ఉ. అంతటఁ బౌరయాత్రికధరావరముఖ్యులు వారివారి క
త్యంతదృఢానురక్తి వివిధాభరణంబులు చిత్రవర్ణసం
క్రాంతవినూతనాంబరనికాయములుం జదివించి రాత్మ నిం
తంతనరానివైభవమహావిభవంబులు సందడింపఁగన్.